# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 129 | గురువారం 08-05 -2025 | పేజీలు : 12 | వెల - 3




నాతవరం మండలం
భమిడికలొద్దిలో ఖనిజం తవ్వకాలు
గిరిజనుడి పేరుతో లీజు, మైనింగ్ మాఫియా వ్యాపారం
అధికారంలో ఉన్న నేతలకు కాసులు కురిపిస్తున్న లేటరైట్
నాడు వైసీపీ ముఖ్యనేత కుమారుడి దందా
లక్షల టన్నుల ఖనిజం అక్రమంగా తరలింపు
కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత మారిన పెత్తనం
ముఖ్య నేత తనయుడి హవా..
పట్టించుకోని నియంత్రణ శాఖల అధికారులు

# మళ్ళీ లేట'రైట్'





# యుద్ధం పై అప్రమత్తం

విశాఖ, ఒంగోలు, బాపట్లలో మాక్ డ్రిల్

## ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొందాం




ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచన

# ఇండియన్ ఆర్మీకి సెల్యూట్



జాతి గర్వించాల్సిన సమయం: గవర్నర్
ఆపరేషన్ సిందూర్‌పై స్పందించిన గవర్నర్, సీఎం

## కొలువులో చేరేదెప్పుడు?

నీటిపారుదల శాఖలో ఉద్యోగాలు పొందిన వందలాది మంది అభ్యర్థుల్లో నిరాశ
నియామక పత్రాలు అందజేత మళ్లీ వాయిదా
ఏప్రిల్ 28 నుంచి ఇలా ఐదోసారి..



చివరి ఉగ్రవాదిని అంతం చేసేవరకూ

# సిందూర్ ఆగకూడదు






# అనుమతులు నిల్ వ్యాపారాలు ఫుల్..!

యధేచ్ఛగా వ్యాపారం చేస్తున్న మలబార్ గోల్డ్ దుకాణం..!
ఫైర్ సేఫ్టీ లేకపోయినా వ్యాపార నిర్వహణ..!
మున్సిపల్ అనుమతులు లేకుండా వ్యాపారం..??
పట్టించుకోని అధికారులు..

2లో

నంద్యాల బ్యూరో . మే07 . (పల్లె వెలుగు):

అమ్మకానికి, నమ్మకానికి మేము గొప్ప అంటే మేము గొప్ప అంటూ లక్షలాది రూపాయలతో వ్యాపార ప్రకటనలు చేస్తూ కార్పొరేట్ పద్ధతిలో దోపిడి ఇప్పుడు మన నంద్యాలలో చూస్తున్నాం. ప్రజలను దోపిడీ చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారా అనే విమర్శలు సర్వత్రా వెల్లువెత్తున్నాయి. మున్సిపల్ అనుమతులు అనగా ట్రేడ్ లైసెన్స్, ప్రాపర్టీ ట్యాక్స్, విద్యుత్ దీపాలంకరణ అనుమతులు, హోర్డింగులు, బిల్ బోర్డులు, ఫ్లెక్సీల ఏర్పాట్లు, పుష్కలంగా అన్ని వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తూ అనుమతులు పొందకుండానే యధేఛగా వ్యాపారం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఒక పక్క ఫైర్ సేఫ్టీ లేకపోయినా వ్యాపార కార్యకలాపాలు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నట్లు తెలుస్తుంది. ఇటీవల తెలంగాణలోని ఓ మలబార్ గోల్డ్ దుకాణంలో తూకాల్లో తేడాలు రావడంలో పలువురు బాధితులు తూనికలు, కొలతలకు సంబంధించిన ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదులు ఇచ్చిన విషయం విధితమే..!

# మళ్లీ లేట 'రైట్'

జిల్లాలోని నాతవరం మండలం భమిడికలొద్ది అటవీ ప్రాంతం నుంచి లేటరైట్ ఖనిజం అక్రమంగా తరలిపోతున్నది. మాఫియాకు కాసులు కురిపించే లేటరైట్ తవ్వకాల విషయంలో గత ప్రభుత్వ హయాంలో వైసీపీ నేతలు నడిచిన బాటలోనే ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఒక ప్రధాన పార్టీ నేతలు నడుస్తున్నారు. లేటరైట్ ఖనిజాన్ని యథేఛగా తవ్వకుంటూ, సిమెంట్ పరిశ్రమలకు రవాణా చేసి సొమ్ము చేసుకుంటున్నారు. వైసీపీ హయాంలో ఆ పార్టీకి చెందిన ఒక ముఖ్యనేత కుమారుడి కనుసన్నల్లో లేటరైట్ తవ్వకాలు జరగ్గా.. ఇప్పుడు కూటమిలోని ఒక పార్టీకి చెందిన ఒక ముఖ్య నాయకుడి కుమారుడు తెర వెనుక ఉండి వ్యవహారం నడిపిస్తున్నారు. దీంతో నియంత్రణ శాఖల అధికారులు అటువైపు కన్నెత్తి అయినా చూడడంలేదు. నాతవరం మండలం సుందరకోట పంచాయతీ భమిడికలొద్ది అటవీ ప్రాంతంలో పెద్ద మొత్తంలో లేటరైట్ నిక్షేపాలు వున్నాయి. ఈ ఖనిజాన్ని సిమెంట్ ఉత్పత్తిలో ముడి సరకుగా వినియోగిస్తారు. అయితే భమిడికలొద్ది ప్రాంతంలో ఐదో షెడ్యూల్‌లో వుండడంతో ఇక్కడ 1/70 చట్టం అమల్లో వుంది. అంటే ఈ ప్రాంతంలో గిరిజనులు మినహా మరెవరూ మైనింగ్ చేయడానికి వీల్లేదు. దీంతో గత ప్రభుత్వం జర్తా లక్ష్మణరావు అనే గిరిజనుడిని తెరపైకి తీసుకువచ్చింది. ఇతని పేరుతో దరఖాస్తు చేయించి, 296.34 ఎకరాల్లో లేటరైట్ తవ్వుకొనేందుకు 2041వ సంవత్సరం వరకు అనుమతి ఇచ్చింది. లక్ష్మణరావు పేరు మీద లీజు అనుమతులు వున్నప్పటికీ, ఖనిజం తవ్వకాలు, రవాణా, విక్రయం అంతా నాడు అధికారంలో వున్న వైసీపీ పెద్దలే నడిపారు. నాడు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ఒక వైసీపీ ఎమ్మెల్యే సహాయంతో ఆ పార్టీకి చెందిన ముఖ్యనేత కుమారుడు లేటరైట్ ఖనిజాన్ని అడ్డగోలుగా తవ్వి, సిమెంట్ తయారీ కంపెనీలకు తరలించారు. రిజర్వు అటవీ ప్రాంతంలో ఖనిజం తవ్వడమే కాకుండా, దీనిని రవాణా చేయడానికి అడవిలో నుంచి రోడ్డు వేశారు. దీంతో ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు ఆందోళనలు నిర్వహించి, జర్తా లక్ష్మణరావు లీజును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ హరిత ట్రైబ్యునల్‌కు ఫిర్యాదులు కూడా చేశారు. దీంతో లేటరైట్ తవ్వకాలకు తాత్కాలికంగా బ్రేకులు పడ్డాయి.

**ప్రభుత్వం మారినా ఆగని తవ్వకాలు** గత ఎన్నికల్లో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో లేటరైట్ మాఫియా ఆగడాలకు చెక్ పడుతుందని గిరిజనులు, ప్రజా సంఘాల నాయకులు భావించారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితుల్లో ఎటువంటి మార్పులేదు. గతంలో వైసీపీ నాయకులు లేటరైట్ తవ్వకాలు చేపడుతున్నారంటూ అప్పట్లో ప్రతిపక్షంలో వున్న కొంతమంది కూటమి నాయకులు ఆందోళనలు చేశారు. కానీ అధికారంలోకి వచ్చిన తరువాత అదే నాయకులు లేటరైట్ అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్నారు. జిల్లాకు చెందిన ఒక ముఖ్యనేత కుమారుడు రంగంలోకి దిగి మళ్లీ జర్తా లక్ష్మణరావుకు చెందిన లీజు ఆధారంగా భమిడికలొద్దిలో లేటరైట్ తవ్వకాలు సాగిస్తున్నారు. గత రెండు వారాలుగా రేయింబవళ్లు ఎక్స్‌కవేటర్లతో ఖనిజాన్ని తవ్వి, టిప్పర్లతో తరలిస్తున్నారు. రోజూ 80 నుంచి 100 వరకు టిప్పర్లు, లారీల్లో లేటరైట్‌ను పక్కనే వున్న కాకినాడ జిల్లా రౌతులపూడి మండలంలో ఏర్పాటు చేసిన యార్డుకు తరలిస్తున్నారు. ఇక్కడి నుంచి రావికంపాడు రైల్వే స్టేషన్‌కు తరలించి, అక్కడి నుంచి సిమెంట్ కంపెనీలకు పంపుతున్నారు. ఇటీవల సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు నేతృత్వంలో సీపీఎం, స్థానిక గిరిజన సంఘాల నేతలు భమిడికలొద్ది లేటరైట్ మైనింగ్ ప్రాంతాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. గిరిజనుడైన జర్తా లక్ష్మణరావు పేరుతో లీజు పొందిన మైనింగ్ మాఫియా, గిరిజన చట్టాలను ఉల్లంఘిస్తూ అక్రమంగా మైనింగ్ జరుపుతున్నట్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

# యుద్ధం పై అప్రమత్తం

పాకిస్థాన్‌తో ప్రస్తుత యుద్ధ వాతావరణం సమయంలో ఊహించని విధంగా దాడు లు జరిగితే ఎలా తప్పించుకోవాలి..? ప్రాణాలు కాపాడుకోవడానికి ఏం చేయాలి..? అధికార యంత్రాంగం ఎలా స్పందిస్తుంది..? అన్నదానిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు బుధవారం విశాఖపట్నం, ఒంగోలు, బాపట్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు మాక్ డ్రిల్ నిర్వహించాయి. విశాఖపట్నంలో ఐదు వేర్వేరు ప్రాంతాల్లో మాక్ డ్రిల్ చేపట్టారు. జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి పర్యవేక్షణలో వన్‌టౌన్ ఏరియాలోని రెండుచోట్ల మాక్ డ్రిల్ నిర్వహించారు. రాణీబొమ్మ సెంటర్‌లో జేఎం బక్షి సంస్థకు చెందిన భవనాలపై ఉగ్రవాదులు పొగబాంబులతో దాడులు చేసిన సన్నివేశాన్ని సృష్టించారు. అగ్నిమాపక దళం మంటలను అదుపు చేయగా, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది మాస్కులు ధరించి నిచ్చెన సాయంతో భవనంలోకి వెళ్లి అక్కడున్న ఉద్యోగులను కిందికి తీసుకువచ్చారు. అక్కడికి సమీపంలోని క్వీన్ మేరీ పాఠశాలలోనూ మాక్ డ్రిల్ నిర్వహించారు. ఉగ్రవాదులు పాఠశాలలోకి వస్తే ఏమి చేయాలనే దానిపై ఉపాధ్యాయులకు, విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఉదయం ఆంధ్ర విశ్వవిద్యాలయం మైదానంలో ఎన్‌సీసీ బృందాలు, ఎన్‌డీఆర్ఎఫ్ కలిసి మాక్ డ్రిల్ నిర్వహించాయి. వాల్తేరు రైల్వే డీఆర్ఎం కార్యాలయం, విశాఖపట్నం పోర్టులతో కేంద్ర ప్రభుత్వ బలగాలు మాక్ డ్రిల్ చేపట్టాయి. ఒంగోలులో రైల్వేస్టేషన్, బస్టాండ్‌తో పాటు ముఖ్యమైన ప్రాంతాలలో మాక్‌డ్రిల్ నిర్వహించారు. బాపట్ల రైల్వే స్టేషన్‌లో పోలీసులు మాక్‌డ్రిల్ చేపట్టారు.

## చివరి ఉగ్రవాదిని అంతం చేసేవరకూ సిందూర్ ఆగకూడదు

'చివరి ఉగ్రవాదిని అంతం చేసే వరకు ఆపరేషన్ సిందూర్ ఆగకూడదు' అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హైదరాబాద్‌లో అన్నారు. 'ఉగ్రవాదంపై పోరాటంలో ప్రధాని నరేంద్ర మోదీ తీసుకునే నిర?యానికి భారతీయులసంపూర? మద్దతు ఉంటుంది. ఈ కీలక సమయంలో దేశ ప్రజలంతా ఏకతాటిపై నిలిచి, ఐక్యతను ప్రదర్శించాలి. దేశంపై జరిగిన దాడిని ప్రతి ఒక్కరు తీవ్రంగా పరిగణించాలి. భారత సైన్యం చర్యలకు వ్యతిరేకంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేసే వారిపై కేంద్రం కఠిన చర్యలు తీసుకుంటుంది. సోషల్ మీడియాలో ఇష్టారాజ్యంగా కుక్కల్లా మొరగవద్దు. దేశాన్ని సెలబ్రిటీలు నడిపించడం లేదు. వారు కూడా బాధ్యతగా, దేశ సమగ్రతను కాపాడేలా మాట్లాడాలి' అని పవన్ అన్నారు.

# ఇండియన్ ఆర్మీకి సెల్యూట్

ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా పూర్తి చేసినందుకు ఇండియన్ ఆర్మీకి ఏపీ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ సెల్యూట్ చేశారు. ఎక్స్ వేదికగా భారత్ బలగాలకు అభినందనలు తెలిపారు. కాగా, బుధవారం తెల్లవారుజామున 3 గంటలకే సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పందించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ప్రపంచానికి మన బలాన్ని.. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవాలన్న కృతనిశ్చయాన్ని చాటి చెప్పామని పేర్కొన్నారు. మంత్రి లోకేశ్ కూడా ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా ఎక్స్‌లో ట్వీట్ చేశారు. 'మన నేలపై మొలిచిన మొక్క కూడా పీకలేరు. వంద పాకిస్థాన్లకు సమాధానం చెప్పే మిస్సైల్ పేరు మోదీ' అని పేర్కొన్నారు. పహల్గాం దాడికి భారత సైన్యం సరైన రీతిలో సమాధానం చెప్పిందని అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. 'పాకిస్థాన్‌తో ఏ క్షణంలోనైనా యుద్ధం రావచ్చు. భారతదేశం వైపు కన్నెత్తి చూస్తే పాతేస్తామన్న సంకేతం ఇవ్వాల్సిన అవసరం ఉంది' అని అయ్యన్న అన్నారు. భారత ప్రభుత్వం 9 ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడంపై టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. వందేమాతరం, భారత్ మాతాకి జై అన్న నినాదాలతో కార్యాలయ ప్రాంగణం హోరెత్తింది. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ఉగ్రవాదులపై జరిగిన దాడికి యావత్ దేశం గర్విస్తుందన్నారు. కార్యక్రమంలో పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, ఎమ్మెల్సీలు చిరంజీవిరావు, పేరాబత్తుల రాజశేఖర్, మాజీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు, భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష? తదితరులు పాల్గొన్నారు. మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ షిబ్లీ ఓ ప్రకటన చేస్తూ... 140 కోట్ల మంది భారతీయుల ప్రతీకారం తీర్చుకున్న ఇండియన్ ఆర్మీకి ధన్యవాదాలు, బిగ్ సెల్యూట్ అని అన్నారు. మన సైన్యం, పాకిస్థాన్‌కు దీటైన సమాధానం ఇచ్చిందని 20 సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ తెలిపారు.

# ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొందాం

జాతీయ భద్రత రీత్యా ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచించారు. ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత్ ఆర్మీ దాడి చేసి ముష్కరులను మట్టుబెట్టిన నేపథ్యంలో బుధవారం కలెక్టర్లు, కేంద్ర, రాష్ట్ర అధికారులతో వీడియో కానూరేన్స్ నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత పరిణామాల దృష్ట్యా ప్రజలు భయభ్రాంతులకు గురయ్యే అవకాశం ఉందన్నారు. వారికి పూర్తి అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులదేనని తెలిపారు. అన్ని శాఖలు, ముఖ్యంగా భద్రతా దళాలు పూర్తి సన్నద్ధతతో ఉండాలన్నారు. ఈ వీడియో కానూరేన్స్‌లో ఇన్‌చార్జి కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక, ఎస్పీ మాధవరెడ్డి పాల్గొన్నారు

# అత్యవసర సర్వీసుల సిబ్బంది సెలవులు రద్దు

**రాష్ట్రంలో పూర్తి అప్రమత్తత**

**ఐటీ, రక్షణ సంస్థల వద్ద భద్రత కట్టుదిట్టం**

**పాక్, బంగ్లా అక్రమ వలసదారుల్ని పట్టుకోండి**

**అత్యవసర మందులు అందుబాటులో ఉండాలి**

**నేడు కొవ్వొత్తుల ర్యాలీ: సీఎం రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్, మే 7** ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో అత్యవసర సర్వీసుల సిబ్బందికి సెలవులు రద్దు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. మంత్రులు, అధికారులు, ఉద్యోగులు అందరూ అందుబాటులో ఉండాలన్నారు. భారతీయులంతా ఆర్మీకి బాసటగా నిలవాలని కోరారు. ఇది రాజకీయాలకు అతీతంగా అందరూ ఒక్కటిగా ఉండాల్సిన సమయమని చెప్పారు. ముఖ్యమంత్రి బుధవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఉన్నతాధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. దేశ రక్షణలో హైదరాబాద్ వ్యూహాత్మక ప్రాంతం కావడంతో పాటు అనేక రక్షణ సంస్థలు ఉండడం, ఐటీకి కేంద్రమైన నేపథ్యంలో తాజా పరిస్థితులపై అన్ని విభాగాలు అప్రమత్తంగా ఉండేలా దిశా నిర్దేశం చేశారు. మంత్రులు, అధికారుల విదేశీ పర్యటనలు ముందే ఖరారైనవి ఉంటే తాత్కాలికంగా రద్దు చేసుకోవాలని సీఎం సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అక్రమ మార్గాల్లో వచ్చి ఇక్కడ నివసిస్తున్న వారెవరైనా ఉంటే తక్షణమే అదుపులోకి తీసుకోవాలని సీఎం ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసి, 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్ ఫ్రీ నెంబర్ ఇవ్వాలని సూచించారు. సైబర్ దాడులు జరిగే అవకాశాలున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయాలని, అన్ని జిల్లా కేంద్రాలు, సున్నిత ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలన్నారు. ఐటీ, డిఫెన్స్ సంస్థల సమీపంలో భద్రతను పెంచి నిరంతర తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. హైదరాబాద్‌లో పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలని రౌడీషీటర్లు, హిస్టరీ షీటర్లపై ఒక కన్ను వేసి ఉంచాలని, శాంతి సంఘాలతో సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. 'బ్లడ్ బ్యాంకుల్లో నిల్వలను సిద్ధం చేసుకోవాలి. అత్యవసర మందులు అందుబాటులో పెట్టుకోవాలి. ప్రైవేట్ ఆస్పత్రుల్లో అందుబాటులో ఎన్ని బెడ్స్ ఖాళీగా ఉన్నాయన్న సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించాలి. రెడ్‌క్రాస్‌తో సమన్వయం చేసుకుంటూ వెళ్లాల'ని సూచించారు. ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూసుకోవాలన్నారు. సమావేశంలో డీజీపీ జితేందర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, హోం శాఖ కార్యదర్శి రవిగుప్తా, ఆర్మీ, విపత్తు నిర్వహణ, సంబంధిత ఇతర విభాగాల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కాగా, భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు సచివాలయం నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు పాల్గొంటారని సీఎంవో వర్గాలు తెలిపాయి.



బుధవారం హైదరాబాద్‌లో జరిగిన మాక్ డ్రిల్‌ను సీఎం పర్యవేక్షించారు. అంతకుముందు ఢిల్లీ పర్యటనలో ఉన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఫోన్ చేసి వెంటనే హైదరాబాద్ వచ్చేయాలని సీఎం సూచించారు.

**సోషల్ మీడియాపై నిరంతర నిఘా** సోషల్ మీడియాలో తప్పుదోవ పట్టించే పోస్టుల విషయంలో సునిశిత దృష్టితో వ్యవహరించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరక్టర్ శిఖాగోయల్ నేతృత్వంలో ఆ విభాగం నిరంతరం నిఘా ఉంచాలన్నారు. రెచ్చగొట్టే పోస్టులు, మతాలకు సంబంధించి చేసే పోస్టింగులపై అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అధికారులు విభాగాల వారీగా ఎప్పటికప్పుడు సమాచారాన్ని సీఎంవోకు చేరవేయాలని ఆదేశించినట్లు సమాచారం. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే విషయంలో దేశం ఐక్యంగా దృఢ సంకల్పంతో నిలబడిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేషగౌడ్ పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో బుధవారం ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు.

# కొలువులో చేరేదెప్పుడు?

నీటిపారుదల శాఖ లో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు నియామకపత్రాల అందజేత కార్యక్రమం మరోసారి వాయిదాపడింది. బుధవారం సాయంత్రం 6 గంటలకు పత్రాలు అందజేయనున్నట్లు అభ్యర్థులకు సమాచారమిచ్చారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి అభ్యర్థులు జలసౌధకు తరలివచ్చారు. అయితే పాకిస్థాన్‌లో ఉగ్రవాద శిబిరాలపై మనదేశం ఎయిర్ స్ట్రయిక్స్ చేయడంతో ఈ కార్యక్రమం వాయిదా పడిందని తెలిసి అభ్యర్థులు నిరాశగా వెనుదిరిగారు. నీటిపారుదలశాఖలో 224 అసిస్టెంట్ ఇంజనీర్లు(ఏఈ)లు, 199 మంది జూనియర్ టెక్నికల్ అధికారులు(జేటీవో)లుగా ఎంపికైన విషయం విదితమే. వాస్తవానికి ఏప్రిల్ 28వ తేదీన రాజేంద్రనగర్‌లోని వాలంతరిలో సీఎం చేతుల మీదుగా ఉద్యోగార్థులకు నియామక పత్రాలు అందించాలనుకున్నారు. తీరా కార్యక్రమం వాయిదా పడింది. మళ్లీ రెండ్రోజులకు.. అంటే ఏప్రిల్ 30న కార్యక్రమం ఉంటుందని ఉద్యోగార్థులకు సమాచారం ఇవ్వగా... ఆ రోజు కూడా అభ్యర్థులు వచ్చి వెళ్లిపోయారు. తాజాగా ఈనెల 2న సీఎం చేతుల మీదుగా కార్యక్రమం ఉంటుందని సమాచారమిచ్చారు. అదీ వాయిదా పడింది. ఆ మర్నాడు.. అంటే 3న ఇవ్వాలని నిర?యించినా కార్యక్రమం జరగలేదు. ఇలా 10 రోజుల్లో ఐదుసార్లు కార్యక్రమం వాయిదా పడటం... అభ్యర్థులు వచ్చి వెళ్లిపోతుండటంతో శాఖలోని అధికారుల్లోనూ అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఇలా ఇంకెన్నిరోజులు ఇలా తిప్పుకుంటారని అభ్యర్థులు ప్రశ్నిస్తున్నారు.

# 86 దేశాల నుంచి అందాలభామల రాక

## తెలంగాణ సంప్రదాయ పద్ధతిలో స్వాగతం



మిస్ వరల్డ్ 2025 అందాల పోటీలు సమీపిస్తుండడంతో అందాల భామల రాక జోరందుకుంది. బుధవారం వరకు 86 దేశాలకు చెందిన అందాలభామలు హైదరాబాద్ చేరుకున్నారు. వీరికి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో పర్యాటక శాఖ అధికారులు తెలంగాణ సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. శ్రీలంక, కెన్యా, న్యూజిలాండ్, ఉక్రెయిన్, అర్జెంటీనా తదితర దేశాల నుంచి పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన సుందరాంగులకు మంగళవాయిద్యాలు, నృత్య కళాకారుల మధ్య బొట్టుపెట్టి ఆహ్వానించారు. కాగా, పోటీదారులు ఈ నెల 13న పాతబస్తీని సందర్శించి చార్మినార్ వద్ద హెరిటేజ్ వాక్ చేస్తారని పర్యాటకశాఖ సంచాలకులు జెడ్.హనుమంతు తెలిపారు. అలాగే లాడ్‌బజార్, చౌమహల్లను సందర్శిస్తారని చెప్పారు.

# ఆలయాలన్నీ ఆగమ శాస్త్ర పద్ధతులపై నిర్మించ బడతాయి.

**మంత్రాలయం మే07 (నందిదినపత్రిక ప్రతినిధి)** వైష?వ ఆలయాలన్నీ పాంచరాత్ర, వైఖానస ఆగమ శాస్త్ర ప్రాతిపదికపై, శైవ ఆలయాలన్నీ శైవాగమ పద్దతులపై, అమ్మవారి ఆలయాలు శక్తి సంప్రదాయం పై ఆధారపడి నిర్మిస్తారు. ఆలయాలు, శిల్పాలు ఎక్కువగా "కశ్యప శిల్ప శాస్త్రం" సూత్రాల పై ఆధారపడి ఉంటాయి. ఆలయాలన్నీ ఆగమవాస్తు రీతుల పై నిర్మించాలి. గృహ వాస్తుని ఆలయాలకు వర్తింప జేయకూడదు. అయితే ఇప్పటి వాస్తును ప్రఖ్యాతి పొందిన కొన్ని పురాతన ఆలయాల్లో మనం గమనించ వచ్చు. ఆలయ, శిఖర, ధ్వజ స్తంభ, గరాలేయ, అంతరాలయ, బలి పీఠాల విషయాల్లో పూర్తి ఆగమ వాస్తుని పాటిస్తూ, అనుబంధ నిర్మాణాల్లో నేటి వాస్తుని మన పూర్వీకులు ఆ రోజుల్లోనే కొన్ని ముఖ్యమైన ప్రసిద్ధ ఆలయాల్లో ఆచరించారు. "మయమతం, సమరాంగణ సూత్రధార, అపరాజిత పృఛా" మొదలైన వాస్తు గ్రంథాలు నేడు మనం ఆచరిస్తున్న వాస్తుకిఆధారాలు. ఈగ్రంధాల వాస్తు నియామాల ఆధారంగానే నేటి వాస్తు రూపుదిద్దుకుంది. అయితే కాలక్రమేణా ఈ నియమాల్లో ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ గ్రంథాల నియమాలలో కొన్నింటిని నేటి కాలంలో విస్మరించినప్పటికీ, మౌలికంగా ఈ గ్రంధాల పునాది పైనే నేటి వాస్తు కొన్నింటిని యధాతథంగా స్వీకరించి, మరికొన్నింటిని మార్పులు చేసుకొని, ఇంకొన్నింటిని విస్మరించి, కొంత రూపాంతరం చెంది కొనసాగుతుంది. ఈగ్రంథాలలో చెప్పబడ్డ వాస్తు సూత్రాలను ఆలయ అనుబంధ నిర్మాణాలలో పాటించ బడినవి అని చెప్పవచ్చు. ఆలయాల చుట్టూ నిర్మించే రహదారులు, పుష్కరిణిలు, కోశాగారాలు, రథశాలలు మొదలగు నిర్మాణాల విషయంలో పైన ఉదహరింప బడిన గ్రంథాలలో చెప్పబడ్డ వాస్తు సూత్రాలను అప్పటి కాలమాన పరిస్థితుల ప్రకారం పాటించబడినవి అని చెప్పవచ్చు. వీటిని మనం చూసినప్పుడు ఇప్పటి వాస్తు లాగే ఉందనిపిస్తుంది. ఈ అనుబంధ నిర్మాణాల్లోనే ఇప్పుడున్న వాస్తుతో సంబంధం ఉందనిపిస్తుంది. కానీ ఇప్పటి వాస్తు రీతులు మన ప్రాచీన భారత దేశంలో నిర్మించిన అనేక అదుతే ఆలయాల్లో గమనించవచ్చు. గరాలేయం, ధ్వజస్తంభం మొదలైన విషయాల్లో ప్రాచీన ఆగమ రీతుల పై ఆధారపడి నిర్మించినా, దేవాలయ అనుబంధ నిర్మాణాల్లో నేటి వాస్తును మనం గమనించవచ్చు. అంటే అనుబంధ నిర్మాణాల్లో ఉపయోగించిన వాస్తులోని చాలా అంశాలు నేటి వరకు అమలు చేయబడుతూ ఉన్నాయని చెప్పవచ్చు. ఏనిర్మాణానికైనా 4 వైపులా రహదారులు ఉండడం శ్రేష్టమని వాస్తు శాస్త్రం చెప్తుంది. 4 వైపులా రోడ్స్ ఉన్న గృహస్తులకు అధికారం వస్తుందని, సంఘంలో బరువు బాధ్యతలతో పాటు పేరు ప్రతిష్ట లు ఉంటాయని, నైసర్గిక వాస్తు దోషాలు గృహానికి తగలవని వాస్తు చెప్తుంది. ఇదే సూత్రాన్ని మన ఆలయాలకు మన ఎళీళీషులు ఆ కాలంలోనే వర్తింపజేశారు. చాలా ఆలయాలకు 4 ప్రక్కల రహదారులు తీసి నిర్మించారు. తరువాతి కాలంలో క్రమంగా రాజ ప్రసాదాలకు వర్తింపజేసి అనేక రాజసౌధాలు నిర్మించారు. ఇప్పుడు కూడా సంపన్నుల గృహాలకు ఈవిధంగా 4 ప్రక్కల రహదారులు ఇవ్వడం మనం గమనించవచ్చు. ఈ విధంగా 4 ప్రక్కల రోడ్లు తీసే పద్ధతి ఆలయనిర్మాణాలతో ప్రారంభం అయినదని చెప్పవచ్చు. ఇప్పటికి ఇదే పద్ధతిని చాలామంది పాటిస్తూ ఉన్నారు. ఈ విషయంలో ప్రాచీన ఆలయవాస్తుకి నేటి వాస్తుకి దగ్గర సంబంధం ఉందని చెప్పవచ్చు. తిరుమల శ్రీవారి ఆలయానికి 4 ప్రక్కలా వీధులు ఉన్నాయి. వీటినే మనం మాడవీధులు అని వ్యవహరిస్తున్నాం. శ్రీవారి ఆలయం జగద్విఖ్యాతి పొందడానికి ఈ మాడ వీధుల నిర్మాణం ఒక కారణం. దేవాలయ వాస్తులో ద్వారాలన్నీ ఆలయానికి మధ్యలో అమర్చుతారు. ఇదే పద్ధతిని ఈ మధ్య వరకు పాటించారు. గృహానికి సింహ ద్వారం మధ్యలోపెట్టేవారు. ఇప్పుడు కొద్దిమంది ఈపద్ధతి పాటిస్తున్నారు. నవీన వాస్తులో వచ్చిన ఆధునిక పరిశోధన పై ఆధారపడి ఉచ్చస్థానాలలో ద్వారాలు అమర్చుతున్నారు. ఇది స్వామి వారి ఆలయ వైభవాన్ని మరింత పెంచిందని విజ్ఞుల అభిప్రాయం. అదుతేమైన, ప్రసిద్ధిపొందిన కొన్ని పూర్వ ఆలయాలకు పడమర, పడమర వాయవ్యంలలో పుష్కరిణి స్థానాలున్నాయి. 50, 60 సంవత్సరాల క్రింద నిర్మించిన గృహాల్లో పడమర వాయవ్యంలో బావులు ఉండేవి. ఇప్పుడు అందరూ ఈశాన్యం లోనే బావులు, బోరులు వేయిస్తున్నారు. ప్రాచీన ఆలయ వాస్తుకి నేటి వాస్తుకి ఈవిషయంలో కొంత సంబంధం ఉందనిచెప్పవచ్చు.

# పంచమహాపాతకాలను పోగొట్టే పారిజాత పుష్పం



**మంత్రాలయం మే07 పల్లె వెలుగు (ప్రతినిధి)** ఈపారిజాత పూలను దేవుళ్ళకు అర్పిస్తే మానవుల పంచమహాపాతకాలు తృటిలో నశించిపోతాయని పురాణ, ఇతిహాసాలు. పేర్కొంటూ ఉన్నాయి. పారిజాత పుష్పాలు 9 రకాలు. అవి 1)ఎర్ర(ముద్ద)పారిజాతం, 2)రేకుపారిజాతం, 3)తెల్లగా ఎర్రకాడతో ఉండే పారిజాతం. 4)పసుపుపారిజాతం, 5)నీలం పారిజాతం. 6) గన్నేరురంగు పారిజాతం. 7)గులాబీరంగు పారిజాతం, 8)తెల్లని పాలరంగు పారిజాతం. 9)ఎర్రరంగు పారిజాతం. ఇందులోని ఎర్రరంగు పారిజాతం పూవులతో శ్రీమహావిఘ?వును ఆరాధించరాదు. ఎరుపు తమోగుణం అయితే విఘ?వు సత్వగుణం. పూజలకు పారిజాతం పువ్వులను మొక్కనుంచి కోసి ఉపయోగించకూడదు. పారిజాత మొక్క భగవంతుని తపస్సుచేత మెప్పించి తనపూలను తాను ఇస్తేనే తప్ప తననుండి ఎవ్వరూ లాగుకోకూడదని వరం పొందిందట. పారిజాతం పూవులు వివిధ రంగుల్లో ఉంటాయి. పారిజాత మొక్కనుండి జారిపడిన పువ్వులన్నీ పూజకు పనికిరావు. కేవలం తెల్లని రంగులో ఉంటూ ఎర్రని కాడ ఉన్న పువ్వులు మాత్రమే పూజకు వాడాలని అప్పుడే ఆపూజకు ఫలితం ఉంటుందని శాస్త్రాలు పేర్కొంటున్నాయి. ఇక రంగు వైశాల్యం, గుణం, దేవతా స్వరూపాన్నిబట్టి దేవతలను ఆయా రంగు పారిజాత పువ్వులను పూజలకు వినియోగించినపుడే ఆపూజలకు సార్థకత ఉంటుందని పురాణాలు చేబుతున్నాయి. భూస్పర్శ, మృత్తికాస్పర్శ, జలస్పర్శ, హస్తస్పర్శ, ఆ తర్వాత స్వామి స్పర్శ, ఈ 5 స్పర్శలతో ఉన్న పూలతో పూజలు పంచమహా పాతకాలను పోగొడతాయని వేదవేత్తలు విశదీకరిస్తున్నారు.

# డాక్టర్ రవి కృష్ణకు దివ్యాంగుల ఆత్మీయ సత్కారం

**-దివ్యాంగుల సంక్షేమానికి కృషిని కొనసాగిస్తాం: డాక్టర్ రవి కృష్ణ**

**-దివ్యాంగులకు డాక్టర్ రవి కృష్ణ సేవలు ప్రశంసనీయం: జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం**



నంద్యాల (ప్రతినిధి. మే 07. పల్లె వెలుగు): నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడిగా ఎన్నుకోబడినందుకు, గత నెల 16వ తేదీన కందుకూరి వీరేశలింగం జయంతి,తెలుగు నాటక రంగ దినోత్సవం కార్యక్రమంలో విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్రస్థాయి కందుకూరి ప్రతిష్టాత్మక రంగ స్థల పురస్కారం అందుకున్న డాక్టర్ రవి కృష?ను నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు శాలువాలు, పూలమాలలతో, జ్ఞాపిక తో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష? మాట్లాడుతూ గత పాతిక సంవత్సరాలుగా దివ్యాంగుల సంక్షేమ సంఘం ద్వారా దివ్యాంగుల సంక్షేమానికి నిరంతర కృషి చేస్తున్నామని, దివ్యాంగులకు సేవలను జీవితాంతం కొనసాగిస్తామని అన్నారు. అధ్యక్షుడు రమణయ్య,ప్రధాన కార్యదర్శి రామలింగం మాట్లాడుతూ డాక్టర్ రవి కృష? సుదీర్ఘకాలంగా దివ్యాంగుల సంక్షేమానికి చేస్తున్న కృషి ప్రశంసనీయమని,వారి సమస్యల పరిష్కారానికి నిత్యం అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నారని,రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ రవి కృష?కు కళా రంగ సేవలకు రాష్ట్రస్థాయి కందుకూరి పురస్కారం,గతంలో కళా రత్న హంస పురస్కారం,సామాజిక సేవలకు ఐఎంఏ జాతీయ సేవా పురస్కారం అందుకోవడం దివ్యాంగులకు సంతోషకరమైన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎం.పీ.వి.రమణయ్య, ప్రధాన కార్యదర్శి రామలింగం, ప్రోగ్రాం కోఆర్డినేటర్ హనీఫ్ ఖాన్, ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి,వెంకటరావు, రంగస్వామి, అవుకు రంగడు,సంయుక్త కార్యదర్శులు మధు కుమార్, ఇంతియాజ్, వీరభరతుడు, దివ్యాంగుల ఉద్యోగ విభాగం కన్వీనర్ రామ కిషోర్, మహిళా విభాగం కన్వీనర్లు కళ్యాణి, రమజాబి , కార్యాలయ కార్యదర్శి అలా మధు, కార్యవర్గ సభ్యులు చలపతి, శ్రీనివాసులు, దుర్గారావు, కిరణ్ కుమార్, నబి రసూల్ దివ్యాంగుల సంక్షేమ సంఘం శ్రేయోభిలాషులు పోసిన సుబ్బారావు,తోట శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి చింతమాని లాలిస్వామి, కళారాధన కార్యనిర్వాహక కార్యదర్శి ప్రసాద్, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సోమేశుల నాగరాజు, వాసు పాల్గొన్నారు.

# శ్రీశైల ద్వార క్షేత్రాలలో ప్రత్యేక పూజలు







శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం 7పల్లె వెలుగు లోక కల్యాణం కోసం దేవస్థానం తేది: 08.05.2025 నుండి 11,05,2025 వరకు అనగా 4 రోజులపాటు శ్రీశైల ద్వారాక్షేత్రాలలో అక్కడి అధిదేవతలకు ప్రత్యేక పూజలను నిర్వహించనున్నది. “చతుర్ద్వార అర్చన’గా పిలువబడే ఈ కార్యక్రమంలో ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ ఏకాదశి నుండి ఆయా ద్వారక్షేత్రాలలో ప్రత్యేక పూజలను జరిపించిన తరువాత చివరి రోజున అనగా 12.05.2025 శ్రీశైలంలో శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలను జరిపించడంసంప్రదాయంగా వస్తోంది. ఈ కార్యక్రమాన్ని గిరిప్రదక్షిణ అనే పేరుతో కూడా పిలుస్తారు. ఈ అర్చనలలో ప్రతి ఆలయంలోను శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వకరుద్రాభిషేకం, శ్రీ అమ్మవారికి సహస్రనామార్చన జరిపించబడుతాయి. ఈ విశేష కైంకర్యంలో శ్రీశైల దేవస్థానం తరుపున ప్రతీ ఆలయంలోను అక్కడ అధిదేవతలకు వస్త్రాలు సమర్పించబడుతాయి. అదే విధంగా ప్రతీ ఆలయంలోను అర్చక సత్కారం చేయబడుతుంది. ఈ సత్కార కార్యక్రమంలో ఆయా ఆలయాలలోని ప్రధాన అర్చకులకు, ఉపప్రధానార్చకులకు దేవస్థానం తరుపున వస్త్రాలు, శ్రీ స్వామిఅమ్మవార్ల ప్రసాదాలు మరియు సంభావన అందజేయబడుతాయి. ఈ కార్యక్రమంలో భాగంగా 08.05.2025 శ్రీశైలక్షేత్ర తూర్పుద్వారమైన ప్రకాశం జిల్లాలోని త్రిపురాంతకంలోనూ, 09.05.2025 దక్షిణ ద్వారమైన కడప జిల్లాలోని సిద్ధవటంలోనూ, 10.052025న పశ్చిమద్వారమైన తెలంగాణా రాష్ట్ర జోగుళాంబ గద్వాల జిల్లాలోని అలంపురంలోనూ, 11,05,2025న నాగర్కర్నూలు జిల్లాలోని ఉత్తరద్వారమైన ఉమామహేశ్వరంలో పూజలను నిర్వహించడం జరుగుతుంది. చివరగా 12.05.2025న ఈ దేవస్థానములో శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా విశేషపూజలు జరుగుతాయి. శ్రీశైలానికి నేరుగా రోడ్డుమార్గం లేని పూర్వపు రోజులలో ఈ నాలుగు క్షేత్రాల మీదుగా భక్తులు శ్రీశైలాన్ని చేరుకోవడంతో ఈ నాలుగు క్షేత్రాలు శ్రీశైల ద్వార క్షేత్రాలుగా ప్రసిద్ధికెక్కాయి.

# అల్లూరి సీతారామరాజు ఒక పోరాట స్ఫూర్తి.





**సమాజం కోసం ప్రాణాలు అర్పించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు.**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా.**

కర్నూలు పల్లె వెలుగు......అల్లూరి సీతారామరాజు ఒక పోరాట సూర్తీ అని, వారి ధైర్య సాహసాలు యువతకు ఆదర్శనీయం అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా కొనియాడారు.బుధవారం అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్ మిని కానారేన్స్ హాల్లో జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందరగే జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు ఒక మహెూజ్వల శక్తి అని.. ఆయన జరిపిన పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమన్నారు.సమాజం కోసం ప్రాణాలు అర్పించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు.స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని చాటుకున్న విప్లవ వీరుడన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు సూర్తితో ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత కలిగి ఉండాలన్నారు.. అల్లూరి సీతారామరాజు ను ఆదర్శంగా తీసుకొని దేశ, సమాజ సేవలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలన్నారు. అల్లూరి సీతారామరాజు చరిత్రను విద్యార్థులు అంతా తప్పకుండా తెలుసుకోవాలని , అల్లూరి సూర్తి ని ఆదర్శంగా తీసుకుని నిస్సహాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకోవాలని కోరారు..

అల్లూరి సీతారామరాజు 1897 సంవత్సరం లో జన్మించి కేవలం 27 ఏళ్లు మాత్రమే జీవించి సమాజం కోసం ప్రాణాలు అర్పించారని తెలిపారు.దేశం కోసం, అడవి బిడ్డల సంక్షేమం కోసం పోరాడిన వ్యక్తి అల్లూరి సీతారామరాజు అన్నారు. అప్పట్లో బ్రిటిష్ వారు మన్యంలో ఉన్న గిరిజనులను ఎన్నో ఇబ్బందులకు గురిచేసేవారని, అడవి లో ఉండే ఉత్పత్తులు సేకరించి అమ్ముకునే వారిపై దమనకాండ చేస్తుండగా బ్రిటిష్ వారిపై వివిధ రకాలుగా పోరాడి వారికి విముక్తి కల్పించిన వ్యక్తి అల్లూరి అన్నారు. ఆయన పోరాటాన్ని సూర్తిగా తీసుకొని దేశ యువత ముందుకు సాగాలని కలెక్టర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ,సిపిఓ హిమప్రభాకర్ రాజు, కలెక్టరేట్ ఏఓ విజయశ్రీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, జిల్లా టూరిజం అధికారి విజయ,జిల్లా కో-ఆపరేటివ్ అధికారి రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## పూజారి ఇంట్లో అగ్నిప్రమాదం పై స్పందించి ఆర్యవైశ్యులు 125000 ఆర్థిక సహాయం



రుద్రవరం ప్రతినిధి మే 07పల్లె వెలుగు: రుద్రవరం గ్రామానికి చెందిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థాన పూజారి విజయ భాస్కర శర్మ గారి ఇంట్లో శుక్రవారం రాత్రి ఆకస్మికంగా అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇంటికి తీవ్ర నష్టం వాటిల్లింది, అయితే బుధవారం నాడు ఆర్యవైశ్య సంఘం వారు మరియు గ్రామ ఆర్యవైశ్యులు సంఘీభావంగా స్పందిస్తూ, ఆయనకు రూ.1,25,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. విజయ భాస్కర శర్మ గారి కుటుంబం గత కొన్నేళ్లుగా దేవస్థానంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్నారు. ఈ ప్రమాద విషయం తెలిసిన వెంటనే, ఆర్యవైశ్యులు ఐకమత్యంగా ముందుకొచ్చి తమ కర్తవ్యాన్ని నిర్వర్తించారు. బుధవారం అమ్మవారి జయంతిని పురస్కరించుకొని సహాయం అందజేసారు. సంఘ పెద్దలు మాట్లాడుతూ “ఆపదలో మానవత్వం ముందుండాలని మన పూజారి గారి సేవలకు ఇది చిన్న కృతజ్ఞత. ఎప్పటికీ ఆయన వెన్నంటి నిలుస్తాం,” అని తెలిపారు. ఈ సందర్భంగా స్థాన, ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో హాజరై మానవత్వాన్ని చాటిచెప్పారు. పూజారి కుటుంబం ఆర్యవైశ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలి

**ఆర్వో, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**

కర్నూలు పల్లె వెలుగు.. కర్నూలు నియోజకవర్గానికి సంబంధించి ఓటరు జాబితా రూపకల్పన, నవీకరణకు రాజకీయ పార్టీలు సహకరించాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు కోరారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ.. కొత్త ఓటరు నమోదు, మార్పుచేర్పులు, తొలగింపునకు కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం ఇచ్చిందని, దీనిని సక్రమంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ఎవరైనా చిరునామా, పోలింగ్ బూత్ మార్పు, చనిపోయిన వ్యక్తుల ఓటరు తొలగింపునకు స్థానిక బియల్వోను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష?, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.



## పంచమహాపాతకాలను పోగొట్టే పారిజాత పుష్పం

మంత్రాలయం మే07పల్లె వెలుగు (ప్రతినిధి) ఈపారిజాత పూలను దేవుళ్ళకు అర్పిస్తే మానవుల పంచమహాపాతకాలు తృటిలో నశించిపోతాయని పురాణ, ఇతిహాసాలు.పేర్కొంటూ ఉన్నాయి. పారిజాత పుష్పాలు 9 రకాలు. అవి 1)ఎర్ర(ముద్ద)పారిజాతం, 2)రేకుపారిజాతం, 3)తెల్లగా ఎర్రకాడతో ఉండే పారిజాతం. 4)పసుపుపారిజాతం, 5)నీలం పారిజాతం. 6) గన్నేరురంగు పారిజాతం. 7)గులాబీరంగు పారిజాతం, 8)తెల్లని పాలరంగు పారిజాతం. 9)ఎర్రరంగు పారిజాతం. ఇందులోని ఎర్రరంగు పారిజాతం పూవులతో శ్రీమహావిఘ?వును ఆరాధించరాదు. ఎరుపు తమోగుణం అయితే విఘ?వు సత్వగుణం. పూజలకు పారిజాతం పువ్వులను మొక్కనుంచి కోసి ఉపయోగించకూడదు. పారిజాత మొక్క భగవంతుని తపస్సుచేత మెప్పించి తనపూలను తాను ఇస్తేనే తప్ప తననుండి ఎవ్వరూ లాగుకోకూడదని వరం పొందిందట. పారిజాతం పూవులు వివిధ రంగుల్లో ఉంటాయి. పారిజాత మొక్కనుండి జారిపడిన పువ్వులన్నీ పూజకు పనికిరావు. కేవలం తెల్లని రంగులో ఉంటూ ఎర్రని కాడ ఉన్న పువ్వులు మాత్రమే పూజకు వాడాలని అప్పుడే ఆపూజకు ఫలితం ఉంటుందని శాస్త్రాలు పేర్కొంటున్నాయి. ఇక రంగు వైశాల్యం, గుణం, దేవతా స్వరూపాన్నిబట్టి దేవతలను ఆయా రంగు పారిజాత పువ్వులను పూజలకు వినియోగించినపుడే ఆపూజలకు సార్థకత ఉంటుందని పురాణాలు చెబుతున్నాయి. భూస్పర్శ, మృత్తికాస్పర్శ, జలస్పర్శ, హస్తస్పర్శ, ఆ తర్వాత స్వామి స్పర్శ, ఈ 5 స్పర్శలతో ఉన్న పూలతో పూజలు పంచమహా పాతకాలను పోగొడతాయని వేదవేత్తలు విశదీకరిస్తున్నారు.

## కర్షక కార్మిక ఐక్యత వర్ధిల్లాలి.



బేతంచెర్ల మే7 ( పల్లె వెలుగు ). బేతంచెర్ల మండలం అంబాపురం గ్రామంలో, మేడే వారోత్సవాలలో భాగంగా,ఎపి రైతు సంఘం ( ఎఐకెఎస్ ) జెండాను,మండల కార్యదర్శి పి.రామ మోహన్ ఆధ్వర్యంలో,అంబాపురం గ్రామ రైతు సంఘం అధ్యక్షులు శీలన్న జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు వి సుబ్బ రాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా సుబ్బరాయుడు, రామ మోహన్ లు మాట్లాడుతూ 8 గంటలు పని విధానంను అమలు చేయాలని కోరుతూ 1886 వ సంవత్సరంన,అమెరికా దేశం లోని చికాగో నగరంలోని కార్మికులు పోరాటానికి సిద్ధమయ్యారు.పోరుకు సిద్ధమైన .కార్మికులను అణిచి వేయుటకై, యాజమాన్యం వైపు ప్రభుత్వం నిలిచి,పోలీసులను పుసిగొలిపి, కార్మికులపై విచక్షనా రహితంగా కాల్పులు జరిపారు.ఈ కాల్పులలో వేల మంది కార్మికులు చనిపోయారు.అనేక మంది క్షత గాత్రులయ్యారు. కాల్పులలో ఆశువులు బాసిన కార్మికుల ఎర్రటి రక్తంతోతడిసిన గుడ్డయే మన ఎర్ర జెండా.పోరాట జెండా.కార్మిక కర్శక, పేదలకు అండగానిలిచిందన్నారు. పోరాటం ఒక్క చికాగో కే కాక, ప్రపంచ మంతటా విస్తరించిందన్నారు. పోరాటల ఫలితంగా మన దేశంలో కార్మికులకు, ఉద్యోగులకు 8 గంటల పనివిధానం అమలయ్యిందన్నారు.పోరాటాల ఫలితంగా హక్కులు సాధించుకున్న ఆరోజునే,మనము ప్రపంచ కార్మిక దినోత్సవము (మేడే) గా జరుపు కుంటున్నామని అన్నారు.మన పాలక ప్రభుత్వాలు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేయుట,మార్పులు చేయుట చేయుటకు పూనుకుంటుందన్నారు.వీటిని తిప్పికొట్టుటకు కార్మికులు కర్శకులు పేద ప్రజలు ఐక్యమై పోరాటాలకు సిద్ధమై మన హక్కులను సాధించు కోవాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు ఆలకుంట్ల మధు,గ్రామ రైతు సంఘం కార్యదర్శి అనీల్, గ్రామ రైతులు ఎల్ల కేశవులు, శివకృష?, సురేష్, గణేష్, భానుప్రకాశ్ తాతయ్య పాల్గొన్నారు.

## రాజీలేని స్వాతంత్ర్య సమర యోధుడు అల్లూరి సీతారామరాజు.



కర్నూలు పల్లె వెలుగు రాజీలేని స్వాతంత్ర్య సమర యోధుడు అల్లూరి సీతారామరాజు.... శతవర్ధంతి వార్షిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా అల్లూరి శత వర్ధంతి నిర్వాహణ కమిటీ మరియు ఏఐడీఎస్ఓ, ఏఐడివైఓ, ఏఐఎంఎస్ఎస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక కర్నూలు నగరంలోని పాత కంట్రోల్ రూమ్ సర్కిల్ నందు అల్లూరికీ విప్లవ నివాళి అర్పించారు... ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు డి. రామశేషయ్య , ఉపాధ్యక్షులు కె. ఓంకార్ , సిండికేట్ బ్యాంక్ సియిఓ ప్రభాకర్ , రిట్కెర్డ్ అధ్యాపకులు జెవివి క్రిష?య్య ఏఐడీఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు హరీష్ కుమార్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు...లిఅల్లూరి సీతారామరాజు జీవితాన్ని,త్యాగాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని. దేశభక్తి అంటే దేశాన్ని దేశ ప్రజలను కుల మతాలకు అతీతంగా ప్రేమించటం, పాలకుల తప్పుడు విధానాలను ప్రశ్నించటం, భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ విలువలను గౌరవించటమే అని అల్లూరిసీతారామరాజు శత వర్ధంతినిర్వహనా కమిటి జిల్లా అధ్యక్షులు డి. రామశేషయ్య అన్నారు..

## ఘనంగా అల్లూరి సీతారామరాజు వర్ధంతి

**ఘన నివాళి అర్పించిన ...**

**కర్నూల్ ఎ ఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ .**



కర్నూలు పల్లె వెలుగు .... స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోఅల్లూరి సీతారామ రాజు చిత్రపటానికి కర్నూల్ ఎ ఆర్ అడి షనల్ ఎస్పీ కృష? మోహన్ పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పిం చారు. భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి సీతారామరాజు పాత్ర కీలకమైందని, పరిమిత వనరులతో బ్రిటిష్ వారిని గడగడలాడించిన పోరాటయోధుడని ఏఆర్ అడిషనల్ ఎస్పీ కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లు జావేద్, నారాయణ, ఆర్ ఎస్సై లు, సిబ్బంది పాల్గొన్నారు.

## దామోదరం సంజీవయ్య 53వ వర్ధంతికి ఘన నివాళి..



మద్దిపాడు మే 07 పల్లె వెలుగు: వేసవి విజ్ఞాన తరగతుల 10వ రోజు మద్దిపాడు గ్రంధాలయం లో స్వాతంత్ర సమరయోధుడు దేశంలో తొలి దళిత ముఖ్యమంత్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు దామోదరం సంజీవయ్య 53వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించడమైనది అనంతరం హాజరైన విద్యార్థులచే మహనీయుల జీవిత చరిత్రలకు సంబంధించిన పుస్తకాలను చదివించడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జి గ్రంథం వారు మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుండే మహనీయుల జీవిత చరిత్రలు తెలుసుకుని అభివృద్ధి చెందాలని సూచించారు తదుపరి ఆంగ్లంలో రైడిల్స్ లాజికల్ రీజనింగ్ స్పోకెన్ ఇంగ్లీష్ పై అవగాహన కల్పించడం అయింది. అనంతరం లెమన్ అండ్ స్పూన్ స్కిప్పింగ్ వ్యాయామ ఎక్సర్సైజులు నిర్వహించడమైనది.

# పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ రెండు రాష్ట్రస్థాయి రెడ్ క్రాస్ అవార్డులకు ఎంపిక...

**విజయవాడ రాజ్ భవన్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి ఆహ్వానం**
**మే 8న రాష్ట్ర గవర్నర్ చేతులు మీదుగా అవార్డులను అందుకోనున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**

భీమవరం: చీఫ్ బ్యూరో మే 7పల్లె వెలుగు: పశ్చిమగోదావరి జిల్లాలో జిల్లా కలెక్టర్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ అధ్యక్షులు చదలవాడ నాగరాణి అందించిన అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా 2023-24, 2024-25 సంవత్సరాల్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ రెడ్ క్రాస్ అవార్డులతో సత్కరించడానికి ఎంపిక చేయడం జరిగింది. దీనిని పురస్కరించుకొని మే 8వ తేదీ ఉదయం 11:00 గంటలకు విజయవాడ రాజ్ భవన్‌లో నిర్వహించే ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం మరియు ప్రపంచ తలసేమియా దినోత్సవ వేడుకలలో భాగంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు శ్రీ ఎస్.అబ్దుల్ నజీర్ నుండి అవార్డునుఅందుకోవాలని కోరుతూ రాజ్ భవన్ నుండి ఆహ్వానాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అందుకోవడం జరిగింది.జిల్లా కలెక్టర్ రాష్ట్రస్థాయిలో రెండు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అవార్డులను పొందడం ఎంతో సంతోషకరమైన విషయమని జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ కు అభినందనలు తెలిపారు.



# పకడ్బందీగా ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు..



**ఈనెల 12 నుండి 20వ తేదీ వరకు పరీక్షలు నిర్వహణ..**
**సప్లమెంటరీ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు ప్రత్యేక తరగతులు సద్వినియోగం చేసుకోవాలి..**
**08812230197 ఫోన్ నెంబరుతో కంట్రోల్ రూమ్.. లి**
**జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..**



ఏలూరుచీఫ్ బ్యూరో, మే, 7: పల్లె వెలుగు: జిల్లాలో ఈనెల 12వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియేట్ సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇంటర్మీడియేట్ మొదటి ఏడాది సప్లమెంటరీ పరీక్షలకు జనరల్, ఒకేషనల్ కు 10,068 మంది విద్యార్థులు, రెండవ సంవత్సరం జనరల్ ఒకేషనల్ కోర్సులకు 3,035 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాసేందుకు 34 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఎఎన్ఎంలను అందుబాటులో ఉంచాలన్నారు. నిరంతరం విద్యుత్ సరఫరాకు ముందస్తు ఏర్పాట్లు చూడాలన్నారు. త్రాగునీరు అందుబాటులో ఉంటాలన్నారు. సెల్ ఫోన్లు అనుమతించబడవన్నారు. పిల్లల భవిష్యత్ కోసం సప్లమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అన్ని కళాశాలల్లో రెమిడియల్ తరగతులు నిర్వహించడం జరుగుతుందని, పిల్లలందరూ ఆ శిక్షణా తరగతులకు హాజరై ఉత్తీరు?లు కావాలని కలెక్టర్ సూచించారు. ఈ తరగతుల నిర్వహణ తీరును తాను ఆకస్మిక తనిఖీచేసి పరిశీలిస్తానన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులందరూ ఉత్తీరు?లయ్యేలా విద్యాశాఖ అధికారులు కృషిచేయాలన్నారు. ఆర్ టి సి అధికారులు పరీక్షల సమయాలకు అనుగుణంగా విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రాల పరిధిలో సెక్షన్-163బి సెక్షన్ అమలు చేయాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలు సిసి కెమేరాల నిఘాలో ఉంటాయన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి జిల్లా కేంద్రంలో 08812230197 ఫోన్ నెంబరుతో కంట్రోల్ రూమ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ లు, సిట్టింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద మహిళా పోలీసులను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, ఆర్ఐఒ కె. యోహాన్, డిఇఇవో టి. శేఖర్ బాబు, డిపివో కె. అనురాధ, ఆర్టిసి డిఎం బి. వాణి, కొయ్యలగూడెం, కుక్కునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఎల్ శ్యామ్ కుమార్, కె. శ్రీనివాసరావు, విద్యుత్, పోస్టల్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలకు ముందస్తుగా అవగాహన కల్పించండి.








**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**
**సివిల్ మాక్ డ్రిల్ లో భాగంగా జూమ్ కానారేన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

కడప, చీఫ్ బ్యూరో మే 7 పల్లె వెలుగు: దేశంలో పౌర రక్షణ చర్యలను బలోపేతం చేసే దిశగా.. జిల్లాలో ముందస్తుగా భద్రతపై మరింత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పోలీసు, రెవెన్యూ, భద్రతా, అత్యవసర సేవా, అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం సివిల్ మాక్ డ్రిల్ అంశంపై జూమ్ వీడియో కానారేన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబందిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు జారీ చేశారు. కేంద్ర హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్దేశించిన సివిల్ డిఫెన్స్ రూల్స్ ప్రకారం జిల్లాలో పౌర రక్షణకై ప్రజలకు అవగాహన కల్పిస్తూ మాక్ డ్రిల్ నిర్వహించాలని ఆదేశించారు. ఆ మేరకు జిల్లాలోని రెవెన్యూ, పోలీసు, ఫైర్, మెడికల్, మొదలైన ఎమర్జెన్సీ సర్వీసులు, ఇతర అధికారులు భాగస్వామ్యం కావాలన్నారు. ప్రత్యేకించి జిల్లాలోని జీజీహెచ్, ఏరియా, జిల్లా ఆసుపత్రుల సూపరింటెండెంట్ లతో సమన్వయం చేసుకుని అన్ని రకాల అత్యవసర చికిత్సలు, మందులను, అంబులెన్స్ లను సిద్ధంగా ఉంచుకోవాలని డిఎంహెచ్ఓను ఆదేశించారు. ప్రధానంగా జిల్లాలో ఉన్న విద్యుత్, ఇంధన, అణు ఉత్పాదక సంస్థలు, కర్మాగారాలైన ఆర్టిపిపి, పవర్ గ్రిడ్, ఐఒసీఎల్, హెచ్పిసీఎల్, యూసీఐఎల్ తదితర సంస్థల్లో ఖచ్చితంగా పౌర భద్రతా ముందస్తు చర్యలపై మాక్ డ్రిల్ నిర్వహించాలని జిలా కలెక్టర్ ఆదేశించారు. మాక్ డ్రిల్ నిర్వహించిన అనంతరం సంబందిత రిపోర్టులను కలెక్టరేట్ కు అందజేయలన్నారు. అలాగే అన్ని రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు వారి పరిధిలోని మండలాల్లో ని సంబంధిత అధికారులతో కలసి పౌర రక్షణ ముందస్తు చర్యలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలన్నారు. అందులో భాగంగా చేపట్టే రిహార్సల్స్, మాక్ డ్రిల్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ జూమ్ వీడియో కానారేన్స్ కు జిల్లా పోలీసు శాఖ కార్యాలయం నుండి ఎస్పీ అశోక్ కుమార్, కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జేసీ అదితిసింగ్, జిల్లా ఫైర్ అధికారి ధర్మారావు, పరిశ్రమల శాఖ జీఎం చాంద్ బాషా, ఇతర జిల్లా అధికారులు తదితరులుహాజరయ్యారు.

# రాయలసీమ యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి.

**వర్సిటీ లో నూతన కోర్సులు ప్రవేశపెట్టాలి.**
**ఇంఛార్జ్ ల పాలనతో పరిపాలన కుదేలు.**
**వర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలకు ప్రిన్సిపాల్ ను నియమించాలి.**
**ఖాళీగా ఉన్న టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి.**
**స్కిల్ హబ్ ను ఏర్పాటు చేయాలి.**
**సమస్యల పరిష్కారంలో వర్సిటీ అధికారుల నిర్లక్ష్యం తగదు.**
**వర్సిటీ వసతి గృహాల సమస్యలు అధికారులకు పట్టదా..**
**సమస్యలు పరిష్కరించకపోతే పరిపాలన విభాగాన్ని ముట్టడిస్తాం.**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్**

కర్నూలు పల్లె వెలుగు: ......రాయలసీమ యూనివర్సిటీ లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్ డిమాండ్ చేస్తారు.బుధవారం యూనివర్సిటీ పరిపాలన విభాగం ముందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందరరేగా శరత్ కుమార్ మాట్లాడుతూ రాయలసీమ యూనివర్సిటీ లో అనేక సమస్యలు తాండవం చేస్తున్నాయని అన్నారు.వర్సిటీ లో టీచింగ్ సిబ్బంది లేక నాణ్యమైన విద్యా అందక, విద్యా ప్రమాణాలు అడుగున పడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.యూనివర్సిటీ లోని ఇంజనీరింగ్ కళాశాలకు ప్రిన్సిపాల్ గా విధులు ప్రిన్సిపాల్ రాజీనామా చేయడంతో, దాదాపు నెలలు గడుస్తున్నా, ప్రిన్సిపాల్ ను భర్తీ చేయడం లేదని, వెనక ఉన్న అంతర్యమేమిటని ప్రశ్నించారు.ఇంఛార్జ్ ల పాలనతో పరిపాలన కుదేలు అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థుల సంఖ్య లేక విలవిలాడుతోందని, నూతన కోర్సులైన యం.ఈ.డి,జర్నలిజం,ఫిజికల్ ఎడ్యుకేషన్, వంటి కోర్సులతో పాటు స్కిల్ డెవలప్ మెంట్ తరగతులను ప్రవేశపెడితే విద్యార్థులు అధిక సంఖ్యలో ప్రవేశాలు వస్తాయని, దీంతో విద్యార్థులతో యూనివర్సిటీ కళకళలాడడానికి అవకాశం ఉంటుందని అన్నారు.యూనివర్సిటీ లో ఉన్న వసతి గృహాలలో అనేకంగా సమస్యలు నెలకొన్నాయని, వాటిని పరిష్కరించడంలో అధికారులు ఘోరంగా విఫలమయ్యారని ఆరోపించారు.మెనూ ప్రకారం భోజనం అందడం లేదని, ఒకసారి చేసిన వంటకాలే, తర్వాత రోజు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అదే విధంగా వసతి గృహాల్లో మరమ్మతులు చేపట్టి, నెలలు కావస్తున్నా,నేటికి పూర్తి కాకుండా నత్త నడకన పనులు సాగుతున్నాయని అన్నారు. వర్సిటీ లో క్యాంపస్ నెట్ వర్క్ సెంటర్ నిరుపయోగంగా ఉందని, దానిని ఉపయోగం లోకి తెచ్చి, విద్యార్థులకు వై ఫై సౌకర్యం కల్పించాలని,అదే విధంగా విద్యార్థులకు ఐడీ,పాస్వర్డ్ లు నేటికి కూడా ఇవ్వడం లేదన్నారు. పాత గ్రంధాలయాన్ని నిరుపయోగంగా ఉంచారని,దానిని స్కిల్ హబ్ గా మార్చాలని అన్నారు.వర్సిటీలో ఉన్న ఇంజనీరింగ్ కళాశాలలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు పరిచయం చేసేందుకు నూతనంగా ల్యాబ్ లను ఏర్పాటు చేయాలని అన్నారు.యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో యూనివర్సిటీ పరిపాలన విభాగాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అలీ,భరత్, ఈశ్వర్,మహేష్ విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

**స్పందించిన రిజిస్ట్రార్ గారు...** ఏఐఎస్ఎఫ్ చేసిన ధర్నా కు రిజిస్ట్రార్ బోయ విజయ కుమార్ నాయుడు స్పందించారు. యూనివర్సిటీ లో అనేక సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరిస్తున్నామని, నూతన విద్యా సంవత్సరం లోపు మిగిలిన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.




# ప్రతి చేనేత కార్మికుడు ఒక పారిశ్రామిక వేత్త కావాలి

**చేనేత కార్మికులు సొసైటీ లుగా ఏర్పాటై ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి**
**చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి**



కర్నూలు పల్లె వెలుగు:....ప్రతి చేనేత కార్మికుడు ఒక పారిశ్రామిక వేత్త కావాలని చేనేత %ꠗ% జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ కానారేన్స్ హాల్ లో చేనేత కార్మికుల ఐడి కార్డులు, సొసైటీ ఏర్పాటు తదితర అంశాల పై సంబంధిత అధికారులతో చేనేత %ꠗ% జౌళి శాఖ కమిషనర్ సమీక్ష నిర్వహించారు..ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ చేనేత కార్మికులు సొసైటీ లుగా ఏర్పాటై ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు.. సొసైటీ లుగా ఏర్పడినప్పుడే ముద్ర రుణాలు, హెల్త్ ఇన్సూరెన్స్, యార్న్ సబ్సిడీ వంటి ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకునే అవకాశం ఉంటుందని ఆమె పేర్కొన్నారు.. 2 వేల 849 మంది చేనేత కార్మికులకు పెన్షన్ లు ఇస్తున్నారని, అయితే కేవలం 3 సొసైటీ లు మాత్రమే యాక్టివ్ గా ఉన్నాయన్నారు..అర్హులైన చేనేత కార్మికులు అందరూ సొసైటీ లుగా ఏర్పాటు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ డీఆర్డీఏ, మెప్మా, చేనేత శాఖ అధికారులను ఆదేశించారు..స్వయం సహాయక సంఘాలలో ఉండే చేనేత మహిళలను క్లస్టర్లుగా ఏర్పాటు చేసి ప్రతిపాదనలు పంపినట్లయితే చేనేత ప్రక్రియలకు ఎన్ఆర్ఎల్ఎం (నేషనల్ రూరల్ లైవ్లీ హుడ్ మిషన్) కింద నిధులు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.. స్కిల్ అప్గ్రేడేషన్ కింద లక్ష 50 వేల రూపాయలు, టెక్నికల్ టెక్నాలజీ అప్గ్రేడేషన్, డిజైన్ డెవలప్మెంట్ తదితర అంశాలకు దాదాపు రూ. 10 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు.. ఉత్పత్తులను తయారు చేసి అమ్మితే వారికి దాదాపు 5 లక్షల 82 వేల రూపాయలు లాభం వచ్చే అవకాశం ఉంటుందన్నారు.. మరల రెండవ దఫా కింద కూడా 5 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తద్వారా చేనేత లు పారిశ్రామిక వేత్తలుగా మారుతారన్నారు..కాంచీపురం లో చేనేత సొసైటీలు విజయవంతంగా నడుస్తున్నాయని, చేనేత కార్మికులకు స్టడీ టూర్లు ఏర్పాటు చేసి, అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు సూచించారు..కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆన్లైన్ ద్వారా ఎన్రోల్మెంట్ చేసుకున్న వారికి చేనేత ఐడి కార్డులు మంజూరు చేస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ సూచించారు జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలలో ఉండే చేనేత మహిళలను 30 మందిని కలిపి ఒక క్లస్టర్ గా ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్డిఏ, మెప్మా పీడీలను ఆదేశించారు.. ఇందుకు సంబంధించి గ్రూపు సభ్యులతో సమావేశాన్ని నిర్వహించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. అలాగే సొసైటీ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చేనేత జౌళి శాఖ ఏడి ని ఆదేశించారు. ఎన్ ఎల్ ఆర్ ఎమ్ పథకం ప్రయోజనాలను గురించి తెలుగు లో కరపత్రాలను ముద్రించి స్వయం సహాయక సంఘాలలో ఉండే చేనేత మహిళలకు పంపిణీ చేసి అవగాహన కల్పించాలని కలెక్టర్ మెప్మా పిడి, డిఆర్డిఏ ఏపీడి లను ఆదేశించారు...ఎమ్మిగనూరు ఎంఎల్ఏ జయనాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రతి చేనేతకు 365 రోజులు పని కల్పించాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమని , ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు...ఎమ్మిగనూరు లో 3 వేల నుండి 4 వేల వరకు చేనేత కార్మికులు ఉన్నారని, వారికి ఐడి కార్డులు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు.. ఎమ్మిగనూరు ఎం ఎస్ ఎమ్ ఈ పార్కు లో ముందుగా 25 ఎకరాల్లో మౌలిక వసతులు, ఎకో సిస్టమ్, ఎఫ్లుయెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు..ఎమ్మిగనూరు చీరలకు విశిష్టత ఉందని, ఎమ్మిగనూరు బ్రాండ్ కు ప్రత్యేకత తీసుకువచ్చి చేనేత కార్మికులను ఆదుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కమిషనర్ ను కోరారు.. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, హ్యాండ్లూమ్ ఏడి నాగరాజారావు, ఎమ్మిగనూరుచేనేత కార్మికులు, మెప్మా పీడీ నాగ శివ లీల, డిఆర్డియే ఎపిడి, ఎల్డీఎం తదితరులు పాల్గొన్నారు....

# భక్తి శ్రద్దలతో ప్రారంభమైన విగ్రహాలు ప్రతిష్ట మహెూత్సవాలు



కొత్తపల్లి పల్లె వెలుగు: మండలంలోని శింగరాజుపల్లె గ్రామంలో బుధవారం శ్రీ సీతారామచంద్ర స్వామి, కామాక్షి సమేత శ్రీ కాశీ విశ్వనాథ స్వామి, పరివార దేవతల నాభిశిల విగ్రహ ప్రతిష‘ మహెూత్సవ పూజలు భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. బుధవారము (మొదటి రోజు) ఉదయం 09:00 గం.లకు గణపతి పూజ, పుణ్యాహ వాచనము, యాగశాల ప్రవేశం, పంచగవ్య ప్రాశన, ఎఠీఠీత్విక్ కరణం, కంకణధారణ, అఖండ ప్రజ్వలన, ప్రధాన కలశ స్థాపన, సర్వదేవతా ఆవాహనం, యంత్ర పూజ, నైవేద్యం, మంత్ర పుష్పం, నీరాజనం.సాయంత్రం 06:30 ని.లకు అంకురారోపన, అగ్ని ప్రతిష్టాపనం, శాంతి హెూమం, జరాధివాసం, ప్రదోష పూజ, మృత్యగ్రహనం, నైవేద్యం, మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం, ఆశీర్వచన పూజలు శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో వేద పండితులు పర్యవేక్షణ లో జరిగాయి.

# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కొరకు కర్నూలు నగరం లో ఆకస్మిక తనిఖీలు




కర్నూలు పల్లె వెలుగు: కర్నూలు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మరియు న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు జి. కబర్థి,కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాధ్, అసిస్టెంట్ కమీషనర్ అఫ్ లేబర్ ఆఫీసర్ సాంబశివరావు, ఐ సి డి ఎస్, ప్రాజెక్ట్ డైరెక్టర్ నిర్మల ,కర్నూలు చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద , డిస్టిక్ ఎడ్యుకేషన్ ఆఫీస్ డిసిబి సెక్రటరీ నాగరాజు గారు, చైల్డ్ వెలోరే కమిటీ చైర్మన్ జుబేదాబేగం , బాల కార్మికులను గుర్తిం చడానికి ప్రత్యక్షంగా కదం కదిపారు. సంబంధిత శాఖ అధికారులు, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రాజెక్ట్ మేనేజర్, జాతీయ బాల శ్రమ ప్రాజెక్ట్, కర్నూలు, జిల్లా ప్రొబేషనరీ అధికారి, కౌన్సెలర్, సివిల్ సొసైటీ వారు, పోలీసు, జువెనైల్ సంక్షేమం మొదలైన అధికారుల సహకారంతో కర్నూలు పట్టణంలో బృందంగా వెళ్ళి పాత బస్టాండ్, రాజ్ విహార్, పెద్ద మార్కెట్, ఆనంద్ థియేటర్,భూపాల్ కాంప్లెక్స్ మొదలగు ఏరియా లలో, షాప్స్ లలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో ఐదు మంది బాల కార్మికులను గుర్తిం చి వారికి వల్లి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారి తల్లిదండ్రులకు అప్పగించారు.జిల్లాను బాల ల స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దాడానికి సిబ్బంది అందరూ సమిష్టిగా పనిచేయాలని చెప్పారు. ఎవ్వరికైనా, ఎప్పుడైనా, ఎక్కడైనా షాప్స్ నందు బాల కార్మికులు కనిపిస్తే లీగల్ సర్వీసెస్ టోల్ ఫ్రీ నెంబర్ 15100 లేదా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కు తెలుపవలసినదిగా కోరుచున్నామని తెలియజేయడమైనది . ఈ కార్యక్రమంలో సంబందిత శాఖల వారందరూ పాల్గొనారు.



## జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను

# పకడ్బందీగా నిర్వహించాలి



**76 సెంటర్లలో ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య.**

కర్నూలు పల్లె వెలుగు:. మే12 వ తేది నుండి 20వ తేది వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను76 సెంటర్లలో పకడ్బందీగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల ముందస్తు ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మే12 వ తేది నుండి 20 వ తేది వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను76 సెంటర్లలో పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులు ఆదేశించారు.మొదటి సంవత్సరం నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు 15501 మంది జనరల్ విద్యార్థులు, 791 మంది ఒకేషనల్ కోర్సు కు సంబంధించిన విద్యార్థులు మొత్తం 16292 మంది విద్యార్థులు 52 సెంటర్లలో పరీక్షలు వ్రాస్తున్నారని,2 వ సంవత్సరానికి సంబంధించి 4437 మంది జనరల్ విద్యార్థులు, 595 మంది ఒకేషనల్ కోర్సు కు సంబంధించిన విద్యార్థులు మొత్తం రెండో సంవత్సరానికి 5032 అంది విద్యార్థులు 24 సెంటర్లలో పరీక్షలు వ్రాస్తున్నారన్నారు, ఈ పరీక్షల నిర్వహణకు ఆయా శాఖల అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.. ప్రశ్న పత్రాలను ఆయా పరిధిలోని పోలీస్ స్టేషన్లో భద్రపరచడం జరిగిందని, ప్రశ్నపత్రాలను పరీక్ష కేంద్రాల వద్దకు ఎస్కార్ట్ తో తీసుకొని వెళ్ళాలని, ఉదయం పరీక్షల నిర్వహణ అనంతరం ఎస్కార్ట్ తో పోస్ట్ ఆఫీస్ వద్దకు తీసుకొని వెళ్లి పోస్టల్ ద్వారా పంపించవలసి ఉంటుందన్నారు, సాయంకాలం నిర్వహించిన పరీక్ష పత్రాలను పోలీస్ స్టేషన్ల నందు భద్రపరిచి మరుసటి దినము ఆ పరీక్ష పత్రాలను పోస్ట్ ఆఫీస్ కు ఎస్కార్ట్ తో తీసుకువెళ్లాలని, పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ను ఆదేశించారు. మున్సిపాలిటీ వారు పరిశ కేంద్రాల వద్ద త్రాగునీటి సదుపాయం కల్పించాలని, పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండేలా చూడాలని జాయింట్ కలెక్టర్ మున్సిపాలిటీ వారిని ఆదేశించారు. జిల్లా పంచాయతీ వారు. రూరల్ ప్రాంతంలో పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు త్రాగునీటి సదుపాయం కల్పించాలని, పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలను శుభ్రం ఉండేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ డిపిఒ కార్యాలయం సిబ్బందిని ఆదేశించారు. విద్యాశాఖ వారు పరీక్షల సమయంలో ఆర్ఐఓ సమన్వయంతో ఇన్విజిలేటర్స్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రెవిన్యూ డిపార్ట్మెంట్ వారు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలయ్యేలా చూడాలని, పరీక్ష కేంద్రాల నిర్వహణలో ఫ్లయింగ్ స్క్వాడ్ నందు ఇద్దరు రెవిన్యూ అధికారులు ఉండేలా చూడాలని అన్నారు. లేబర్ డిపార్ట్మెంట్ వారు పరీక్ష కేంద్రాలు పరిసర ప్రాంతాలలో జిరాక్స్ సెంటర్ లను క్లోజ్ చేయించాలన్నారు. ఏపీఎస్ఆర్టీసీ వారు విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా తగినన్ని బస్సులు ఆ రూట్లో తిరిగేలా చూడాలన్నారు.వైద్య ఆరోగ్యశాఖ వారు పరీక్ష కేంద్రాల వద్ద ఓఆర్ ఎస్ ఎస్ ప్యాకెట్లు,ఫస్ట్ ఎయిడ్ కిట్లను అందుబాటులో ఉంచుకొని ఆశా వర్కర్లను కూడా అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.పోస్టల్ డిపార్ట్మెంట్ పరీక్ష కేంద్రాల నుండి వచ్చినటువంటి పత్రాలను జాగ్రత్తగా పోస్ట్ చేసేలా చూడాలన్నారు. ఏపీ ఎస్పీడీసీఎల్ వారు పరీక్ష కేంద్రాల లో విద్యుత్ అంతరాయం కలవకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. డివిఈఓ వారు ఆర్ఐఓ వారి సమన్వయంతో పరీక్షలు విజయవంతంగా నిర్వహించుకునేలా చూడాలన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో విధులు నిర్వహించి పరీక్షలను పకడ్బందీగా విజయవంతంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఓ గురువయ్య శెట్టి, డివిఈఓ సురేష్ బాబు, ఒన్టీ సీఈవో నాసార రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి శాంతి కల, ఏపీ ఎస్పీడీసీఎల్, లేబర్ డిపార్ట్మెంట్, ఏపీఎస్ఆర్టీసీ, జిల్లా విద్యాశాఖ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధన మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య



ప్రొద్దుటూరు పల్లె వెలుగు:, మే 7 నియోజకవర్గ పరిధిలోని ఆచార్ల కాలనీ నందు గల శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవస్థానం నందు 332వ ఆరాధన మహోత్సవాల కార్యక్రమాలలోపాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్సీ,తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బచ్చల పుల్లయ్య కార్యక్రమంలో స్థానిక నాయకులు జిసి పుల్లయ్య,మల్లి పాల్గొన్నారు

## డిఎ డబ్ల్యు జూనియర్. డిగ్రీ మహిళా కళాశాల నూతన భవనం ప్రారంభోత్సవం

ప్రొద్దుటూరు పల్లె వెలుగు: మే 7 డి ఎ డబ్ల్యు జూనియర్%ం%డిగ్రీ మహిళా కళాశాల నూతన భవనం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య గారు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి గారలు స్థానిక కొర్రపాడురోడ్డులోని డి ఎ డబ్ల్యు జూనియర్%ం%డిగ్రీ మహిళా కళాశాల యొక్క నూతన భవన ప్రారంభోత్సవంలో పాల్గొని కళాశాల నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్సీ,తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య.మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి

## రైస్ కార్డు - సంభందిత సేవలపై సర్క్యులర్ విడుదల.




బేతంచెర్ల మే7 (పల్లె వెలుగు: ). బుధవారం 7 వ తేది నుండి గ్రామ,/ వార్డు సచివాలయాలలో రైస్ కార్డు పై 7 రకాల సంభంధిత సర్వీసు సేవలను ప్రభుత్వం అధికారికంగా విడుదల చేసిందని బేతంచెర్ల ఎంపీడీఓ ఫజుల్ రహిమాన్ తెలిపారు. రైస్ కార్డ్ పై 7 సర్వీసులు ఏవనగా 1). కొత్త బియ్యం కార్డుకు ధర ఖాస్తు. 2) బియ్యం కార్డులో సభ్యుని చేరిక.3) బియ్యం కార్డు విభజన. 4) బియ్యం కార్డు సభ్యుల తొలగింపు.5) బియ్యం కార్డు సరెండర్. 6) బియ్యం కార్డులో చిరునామా మార్పు. 7). రైస్ కార్డు ఫీడింగ్ తప్పుగా ఉంటే సరిచేయుట. ఈ 7 సర్వీసులపై మరింత సమాచారం కొరకు సచివాలయం నకు వెళ్లి, పూర్తి సమాచారం తెలుసుకో గలరని ఎంపీడీఓ ఫజుల్ రహిమాన్ తెలిపారు.

## దేశం సుభిక్షంగా ఉండాలని మహా కుంభాభిషేకం..సహస్ర ఘట్టాభిషేకం.



**-వైభవంగా శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి జయంతి వేడుకలు**

నంద్యాల (ప్రతినిధి. మే 07 . పల్లె వెలుగు: ):దేశం సుభిక్షంగా ఉండాలని నూనె పల్లె శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో మహా కుంభాభిషేకం,సహస్ర ఘట్టాభిషేకం నిర్వహించినట్లు కాల్వ విజయశేఖర్ పేర్కొన్నారు.ఆర్యవైశ్యుల కులదైవం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి జయంతి వైభవంగా నిర్వహించారు.నూనె పల్లె లో గత మూడు రోజులుగా సోమవారం నుంచి బుధ వారం వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తితో పూజలు నిర్వహించారు.సోమవారం ఉదయం మహిళలు శివాలయం నుంచి కుంభాలతో నీళ్లు తీసుకొని అమ్మవారి దేవస్థానానికి తీసుకొని వచ్చారు.అనంతరం గణపతి పూజతో ప్రారంభించి పుణ్యాహవాచనం,పంచగవ్య మేళన, ప్రోక్షణ,రక్షా బంధనం,ఖత్విక్ వరు ణం,కలశ స్థాపన,మహా మంగళహారతి ఇచ్చారు.సాయంత్రం ప్రదోషపూజ, అంకురా రోపణం ,అగ్ని ప్రతిష్టాపన,దీక్షా హోమం,గణపతి హోమం,లక్ష్మి గణపతి హోమం, అష్ట గణపతి హోమం,చతుర్వేద స్వస్తి,మహా మంగళహారతులు ఇచ్చారు.మంగళ వారం లఘురుద్ర పారాయణం,దీక్షా హోమం,చండీ హోమం,బిల్వార్చన చేశారు.సాయంత్రం ప్రదోష పూజ,రుద్ర హోమం,సుదర్శన హోమం,లక్ష్మి నారాయణ హోమం,దీక్షా హోమం,చతుర్వేద స్వస్తి,మహా మంగళ హారతులు ఇచ్చారు.బుధవారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి జయంతి పురస్కరించుకొని 1500 కళశాలతో మహా కుంభాభిషేకం, సహస్ర ఘట్టాభిషేకం నిర్వహించారు.అమ్మవారికి 108 కళశాలతో మహా కుంభాభిషేకం,అలయ శిఖరానికి సహస్ర ఘట్టాభిషేకం కు పెద్ద ఎత్తున భక్తులు సంప్రదాయ దుస్తులతో వచ్చి కనులారా వీక్షించారు.అనంతరం మూల మంత్ర హోమం,మండపం హోమాలు,జయాదులు,బలిహారణ,మహా పూర్ణా?హుతి ,మహిళలతో కుంకుమార్చన,మహా మంగళ హారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.సాయంత్రం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి గ్రామోత్సవం,దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య యువజన సంఘం,కమిటీ మెంబర్లు గత నెలరోజులుగా కార్యక్రమం విజయవంతానికి కృషి చేశారు.కొత్త సుబ్రమణ్యం,మారం నాగరాజు,మారం శ్రీనివాసులు,మాలేపాటి రఘువీర కుమార్,గుబ్బా రజనీ కాంత్, శ్రీ కాకుల రంజిత్ కుమార్,కేతపల్లె కిషోర్ బాబు, గూటూరు సుమంత్, పోలేపల్లె వెంకట సుబ్బయ్య,అలవాల రఘురామయ్య లు పాల్గొన్నారు.



## వైభవంగా వెంకటేశ్వర స్వామి పద్మావతి దేవి స్వామి వారి కల్యాణం



నంద్యాల (ప్రతినిధి. మే 07 . పల్లె వెలుగు: ). నంద్యాల కశెట్టిసుబ్బమ్మ బాలాజీమర్చంట్స్ కల్యాణ మండపం లో కొలువైవున్న శ్రీ వెంకటేశ్వర స్వామి పద్మావతి దేవి ని పరిణ యమాడిన వైశాక సుద్ధ దశమి రోజు వైభవంగా స్వామి వారి కల్యాణం జరిగింది.ఈ కళ్యాణ కార్యక్రమం ఆర్చీటి శ్రీనివాస మని చైతన్య ధర్మపత్ని వైష?వి మరియు దుద్దేల సురేష్ బాబు ధర్మపత్ని జయలక్ష్మి దంపతులచే వైభవంగా నిర్వహించడం జరిగినది .ఈ కళ్యాణ మహోత్సవంలో 250 మంది పాల్గొని వెంకటేశ్వర స్వామి అనుగ్రహాన్ని పొంది ఉన్నారు.కళ్యాణ అనంతరము అందరికీ కూడా భోజన వసతి ఏర్పాటు చేయడమైనది .ఈ కార్యక్రమంలో కళ్యాణమంటప ఉపాధ్యక్షుడు కసెటి కృష్ణమూర్తి కార్యదర్శి నారాయణ శ్రీనివాస్ దుద్దేల సురేష్ బాబు కసెట్టి చంద్రశేఖర్ దేసు గురుచరణ్ దాస్ గుప్తా అనుమల శెట్టి ఆదినా రాయణ నిత్య సుబ్బరామయ్య కూరాకు కృష?మూర్తి లగిసెట్టి నవీన్ కొప్పెర్ల పుల్లయ్య పాల్గొన్నారు.



## అడుగడుగున గుంతలు ఇబ్బందుల్లో ప్రయాణికులు



శిరివెళ్ల :(పల్లె వెలుగు: నిత్యం రద్దీగా సంచరించే రహదారి నేడు గుంతల మయంగా మారింది ఆ దారిలో ప్రయాణం నిత్యం నరకంగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు తరచూ ప్రమాదాలు ఎదురవుతున్నాయని సిరివెళ్ల మండలం వీరారెడ్డిపల్లి కోటపాడు తదితర గ్రామాల ప్రజలు ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సిరివెళ్ల మండలం 40వ జాతీయ రహదారి నుండి వీరారెడ్డిపల్లె కోటపాడు మీదుగా యాలూరుకు వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయంగా మారిందని సుమారు 20 సంవత్సరాల క్రితం వేసిన రహదారి తరచూ ప్యాచ్ వర్క్ లకు పరిమితం అయ్యి నేడు అడుగడుగునా గుంతలు ఏర్పడ్డాయి. ఈ రహదారిపై అధికారులు ప్రజాప్రతినిధులు ప్రముఖులు నిత్యం ప్రయాణిస్తున్న రహదారిని బాగు చేసే చర్యలు మాత్రం తీసుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు సిరివెళ్ల నుండి గోస్పాడు కోవెలకుంట బనగానపల్లె తదితర ప్రముఖ మండల కేంద్రాలకు వెళ్లాలన్న ఈ రహదారి పైనే ప్రయాణించాల్సి రహదారి మరమ్మతుల కోసం గానీ నూతన రహదారి నిర్మాణానికి గాని అధికారులు ప్రజాప్రతినిధులు నిధుల విడుదలకు ఆసక్తి చూపకపోవడం ప్రయాణికులకు శాపంగా మారిందని పలువురు పేర్కొంటున్నారు. శిరివెళ్ల మెట్ట నుండి యాళ్ళూరు వెళ్లే దారి పూర్తి అధ్వానంగా తయారై వ్యవసాయ రైతులకు కూలీలకు బాటసారులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని ఆయా గ్రామస్తులు తెలిపారు. నిత్యం బిజీ బిజీగా సంచరించే రహదారి ప్రభుత్వాలు మారుతున్న, పాలకులు మారుతున్న, శిరివెళ్ల మెట్ట నుండి యాలూరుకు వెళ్లే రహదారి పరిస్థితి మాత్రం మారడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారికి ఇరువైపులా పచ్చని చెట్లు పంట పొలాలు ఆహ్లాదకరంగా ఉండే రహదారిపై గతంలో ప్రయాణం ఆహ్లాదకరంగా ఉండేదని నేడు నరకయాతనగా మారుతున్నదని యాలూరు కోటపాడు వీరారెడ్డిపల్లి సిరివెళ్ల తదితర గ్రామాల ప్రజలు ప్రయాణికులు పేర్కొంటున్నారు అధికారులు ప్రజాప్రతినిధులు ఈ రహదారి వైపు దృష్టి పెట్టి డబుల్ బీటీ రోడ్డుకు నిర్మాణానికి కృషి చేయాలని పేర్కొంటున్నారు

## మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళి

**-జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్**



నంద్యాల ప్రతినిధి. మే 07 .పల్లె వెలుగు: ).స్వాతంత్ర సముపార్జన కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని జిల్లా రెవెన్యూ అధికారి డి. రామునాయక్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సందర్భంగా డిఆర్ఓ వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రవికుమార్, జిల్లా పర్యాటక అధికారి సత్యనారాయణమూర్తి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాట సమయంలో స్వాతంత్ర సముపార్జన కోసం అలుపెరగని పోరాటం చేసిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. బ్రిటీషర్ల పాలనలో ప్రజలు అనుభవిస్తున్న దురాగతాలను తెలుసుకొని వాటిని అరికట్టడానికి అందరినీ ఏకీకృతం చేసి బ్రిటీషర్ల పైకి విప్లవాన్ని ప్రారంభించారన్నారు. ఈ విప్లవ పోరాటంలో ఎందరో విప్లవ యోధులు వారికి చేయూతగా నిలవడంతో బ్రిటీషర్లపై పలు దఫాలుగా దాడి చేశారని తెలిపారు. ఇదే సమయంలో సీతారామరాజు ఆచూకీ కోసం బ్రిటిష్ ప్రభుత్వం మన్యంలోని గిరిజనులను లెక్కలేని ఇబ్బందులకు గురిచేయడంతో తన వల్ల సామాన్య ప్రజలు ఇబ్బంది పడకూడదని 1924వ సంవత్సరం మే నెల 7వ తేదీన మంప ప్రాంతంలో అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ సైనికుల బంధించారన్నారు అనంతరం కొయ్యూరు సైనిక శిబిరంలో మేజర్ గుడాల్ వారిని కాల్చి చంపడం జరిగిందన్నారు. 1922 నుండి 1924 వరకు రెండు సంవత్సరాల పాటు మన్యం ప్రాంతంలో అసమానమైన వీరునిగా దేశ స్వాతంత్ర కోసం తృణ ప్రాయంగా ప్రాణాలను విడిచిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. అల్లూరి సీతారామరాజు అలుపెరగని పోరాట స్ఫూర్తిని జీవితంలో అవలంబించుకొని ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని డిఆర్ఓ సూచించారు.



## జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని ఐసెట్ పరీక్ష కేంద్రం వద్ద ధర్నా... ఏబీవీపీ




ప్రొద్దుటూరు పల్లె వెలుగు: ప్రతినిధి మే 7 అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో నేడు ప్రొద్దుటూరులోని యస్ ఆర్ ఐ టీ ఐసెట్ పరీక్ష కేంద్రం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోదురు మల్లికార్జున మాట్లాడుతూ గత ప్రభుత్వం 2020 లో తీసుకువచ్చినటువంటి జీవో నెంబర్ .77 ప్రైవేట్ కళాశాలలో పీజీ విద్యను అభ్యసించాలి అనుకునే పేద విద్యార్థుల పాలిట శాపం గా తయారయ్యింది ఆనాడు జీవో నెంబర్ 77 ఆమోదం లోకి వచ్చిన రోజు నుండి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏబీవీపీ ఎన్నో ఉద్యమాలను చేసి గత ప్రభుత్వ నాయకులకు నిద్ర లేకుండా చేసింది.అది అలా ఉంచితే ఎలక్షన్ కి ముందు నేటి విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ తాము ప్రభుత్వంలోకి వచ్చిన వెంటనే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని తాను చేసిన యువగళం పాదయాత్రలో చాలాసార్లు ప్రస్తావించారు. కాగా వారి ప్రభుత్వం వచ్చి 327 రోజులు గడిచినా ఇంకా జీవో నెంబర్ 77 గురించి పట్టించుకోకుండా ఐసెట్ పరీక్ష నిర్వహించడం వారికి విద్యార్థుల మీద ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుంది. ఈ ఒక్క జీవో నెంబర్ 77 రద్దు చేయకుండా ఐ సి ఈ టి పరీక్షలు నిర్వహిస్తే ప్రైవేట్ కళాశాలలో ఎంబీఏ , ఎంసీఏ చదవాలనుకునే పేద విద్యార్థుల అయోమాయంలో ఉన్నారని ఏబీవీపీ తెలియజేస్తుంది. ఐసెట్ ఫలితాలలోపు జీవో నెంబర్ 77 ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఉన్నారు. పీజీ సెట్ ను నిర్వహించకుండా అడ్డుకునేందుకు ఏబీవీపీ వెనకడుగు వెయ్యదని హెచ్చరిస్తున్నాము. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జీవో నెంబర్ 77 రద్దు చెయ్యాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శరత్ కుమార్, నగర కార్యదర్శి శివ నారాయణ, శ్రవణ్,తరుణ్, సునీల్, సుదర్శన్, వెంకటేష్, సూర్య, సోహైల్, సంతోష్, ఉమేష్, జయంత్ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి వేతనదారులకు... బీమా



## పీఎం సురక్ష రాష్ట్రీయ స్వస్థ యోజనకు శ్రీకారం
## తక్కువ ప్రీమియంతో అధిక లబ్ధికి కృషి

**జూపాడుబంగ్లా మే 7 పల్లె వెలుగు:** ఉపాధి హామీ పథకం వేదందారులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. వేతనదారులు ప్రమాదాలకు గురైన, పనిచేసే చోట ప్రాణాలు కోల్పోయిన పెద్దగా ఆర్థిక సాయం అందేది లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి వేతన దారులకి బీమా సదుపాయం కల్పించాలని నిర?యించింది. తక్కువ ప్రీమియంతో వారికి ఎక్కువ ప్రయోజనం చేకూరేలా చర్యలు చేపడుతుంది. సురక్ష రాష్ట్రీయ స్వస్థ యోజనను గుర్తింపజేసేందుకు శ్రీకారం చుట్టింది. క్షేత్రస్థాయిలో బీమా పై సరైన అవగాహన లేకపోవడంతో కూలీలో ప్రమాదవశాత్తు మరణిస్తే బీమా అందుకోలేక పోతున్నారు. మండల వ్యాప్తంగా 7649 జాబు కార్డులు ఉన్నాయి. వీటిలో6074 మంది కూలీలు పనులకు వెళుతున్నారు. కేంద్ర ప్రభుత్వం కూలీల భద్రత కోసం రెండు రకాల బీమా సౌకర్యాన్ని కల్పించేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో ప్రధానమంత్రి సురక్షిత భీమా యోజన కింద 18 -70 సంవత్సరాల లోపు వారు అర్హులు. మీరు ఏటా రూ 20 చెల్లిస్తే ఈ పథకంలో ప్రయోజనం పొందవచ్చు. ప్రమాదవశాత్తు మరణిస్తే రూ రెండు లక్షలు కుటుంబానికి అందుతుంది. జాబ్ కార్డు లో ఎంతమంది ఉంటే అంతమందికి ఈ ప్రమాద బీమా వర్తిస్తుంది. ఇంకొకటి ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన ఇందులో సంవత్సరానికి రూ 436 రూపాయలు చెల్లిస్తే 18 నుంచి 50 సంవత్సరాల వయసుగల వారు అర్హులు. ఇందులో కేవలం ఇంటి పెద్ద మాత్రమే బీమా పొందే అవకాశం ఉంటుంది. సహజ మరణమైన ప్రమాదవశాత్తు మరణించిన బీమా మొత్తం రూ రెండు లక్షలు మరణించిన వ్యక్తి నామినికి అందజేస్తారు. :- వందశాతం అమలుకు చర్యలు.... గతంలో ఇలాంటి బీమా పథకాలు ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో అమలు నోచుకోలేదు. ఈ ఏడాది 100% నమోదు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. కూలీల దరఖాస్తులను ఆయా గ్రామాల పరిధిలోని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కు అందజేయాలి. వారు వాటిని బ్యాంకులో సమర్పించి ఆన్లైన్ చేస్తారు. మే నెలలో బీమా వర్తింపజేసేలా చర్యలు తీసుకుంటున్నారు. :-బీమాపై పూర్తిగా అవగాహన కల్పించాలి.. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తున్న కూలీలకు సరైన అవగాహన లేక బీమా సౌకర్యాన్ని పొందలేకపోతున్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది కూలీల అవగాహన కల్పించి బీమా చేసేలా చర్యలు తీసుకోవాలి.

**మద్దూర్ రాజశేఖర్ ఉపాధి కూలీ భాస్కరపురం గ్రామం**

**:- ఎంతో మేలు....** ప్రభుత్వం తీసుకువచ్చిన బీమతో




మాలాంటి పేదలకు ఎంతో మేలు జరుగుతుంది. ఇంతవరకు బీమా లేదు. ఏడాది బీమా సదుపాయం కోసం దరఖాస్తు చేసుకున్నాను.

**ప్రసాదు. తాటిపాడు గ్రామం**

**:- దరఖాస్తులు తీసుకుంటున్నాము...** ఇంతవరకు బీమా లేని వారిని గుర్తించి వారి నుంచి దరఖాస్తులను తీసుకుంటున్నాము. రూ 20, రూ 450 రెండు రకాల ప్రీమియంలు ఉన్నాయి. శ్రామికులు ఏది కావాలో నిర?యం తీసుకోవాలి. దరఖాస్తులు బ్యాంకు అందజేస్తే వేతనాల సమయంలో ఆటోమేటిక్ గా వారి ఖాతా నుంచి ప్రీమియం డబ్బులు కట్ అవుతాయి. దీనిని అందరూ వినియోగించుకోవాలి. మండలంలో పనిచేస్తున్న కూలీలు బీమా సౌకర్యాన్ని స్వదివినియోగం చేసుకోవాలి. బీమాపై కూలీలకు వివరించాము. బీమా చేయడం వల్ల వారి కుటుంబానికి ఎంతో భరోసా ఉంటుంది. ప్రతి శ్రామికుడు బీమా చేసుకోవాలి.

## వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



**సి.బెళగల్ (పల్లె వెలుగు: మే, 7** సి బెళగల్ మండలం చింతమాను పల్లెల్లో జరిగినటువంటి వివాహావేడుకకి హాజరై నూతన వధూవరును ఆశీర్వదించిన ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఈ కార్యక్ర మంలో మాజీ జెడ్పిటిసి చంద్రశేఖర్ పోలుకల్ అమర్నాథ్ మరియు నాయకులు కార్యకర్తలు

## స్వాతంత్ర పోరాటంలో అల్లూరి చరిత్ర ఒక ప్రత్యేక అధ్యాయం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం చీప్ బ్యూరో : మే 7, పల్లె వెలుగు:** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట పటిమ సూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కొనియాడారు. బుధవారం అల్లూరి వర్ధంతి సందరరేగా భీమవరం జువ్వలపాలెంరోడ్డు లోని అల్లూరి సీతారామరాజు స్మృతి వనం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో కాంస్య విగ్రహం వద్ద పూలమాలలు ఉంచి నివాళులర్పించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ జాతికి అల్లూరి చేసిన సేవలను కొనియాడారు. అల్లూరి చేసిన స్వాతంత్ర్య పోరాటం ఎందరో వీరులకు సూర్తినిచ్చిందని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి చరిత్ర ఒక ప్రత్యేక అధ్యాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, సంఘసంస్కర్త కంతేటి వెంకటరాజు, లైన్ ఇంటర్నేషనల్ సిహెచ్ కృష?ంరాజు, ఉద్దరాజు గాదిరాజు సుబ్బరాజు, తదితరులు పాల్గొన్నారు

# ఆకస్మిక విపత్తులపై మాక్ డ్రిల్ నిర్వహించండి







## -మాక్ డ్రిల్ పై సమీక్షా సమావేశం నిర్వహించిన జాయింట్ కలెక్టర్ సి. విషు?చరణ్, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా /రామ్ నాథ్ థియేటర్ సర్కిల్ లో మాక్ డ్రిల్స్ నిర్వహణ

**నంద్యాల ప్రతినిధి. మే 07 . పల్లె వెలుగు:** ):భారతదేశం–పాకిస్తాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆకస్మిక విపత్తులపై నంద్యాల పట్టణంలో మాక్ డ్రిల్ నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ సి. విషు?చరణ్, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాలు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కానారేన్స్ హాలలో మాక్ డ్రిల్ నిర్వహణపై సంబంధించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందరరేగా జాయింట్ కలెక్టర్, ఎస్పిలు మాట్లాడుతూ మాక్ డ్రిల్ అనేది ఉగ్రవాద దాడులు, ప్రకృతి వైపరీత్యాలు లేదా సామూహిక ప్రమాదాల వంటి సంక్షోభాలను ఎదుర్కోవడంతోపాటు పరిసర ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేసి అవగాహన కల్పించేందుకు ఉపయోగపడుతుందన్నారు. భారతదేశం–పాకిస్తాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆకస్మిక విపత్తులపై నంద్యాల పట్టణంలో మాక్ డ్రిల్ నిర్వహించేందుకు సంబంధిత అధికారులు సమాయత్తం కావాలని సూచించారు. మాక్ డ్రిల్స్ నిర్వహణకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని డిఆర్ఓ రామునాయక్ ను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా వైద్య శాఖ వారిని 108 వాహనాలు, స్ట్రెచర్స్ అత్యవసర మెడికల్ అధికారులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. మాక్ డ్రిల్స్ విపత్తు నిర్వహణ ప్రమాదం సంభవించినప్పుడు ఏ రీతిలో అనుసరిస్తామో అదే రీతిలో నిర్వహించాలని అగ్నిమాపక సిబ్బంది ఆదేశించారు. విపత్తు ఎదుర్కొనే సమయంలో ప్రజలంతా ఒకే చోట గుమ్మికూడకుండా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్, జిల్లా ఎస్పీ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలు పాఠశాలలు, కార్యాలయాలు, ఆసుపత్రులు, ప్రజా స్థలాల్లో నిర్వహించడం తద్వారా అందరూ విపత్తు సమయంలో సరైన చర్యలు తీసుకోగలరన్నారు.రామ్ నాథ్ థియేటర్ సర్కిల్ లో మాక్ డ్రిల్స్ నిర్వహణబుధవారం నంద్యాల పట్టణంలోని రామ్ నాథ్ సెంటర్ లో అనుకోని విపత్తులు సంభవించినప్పుడు ఎదుర్కొనేందుకు మరియు ప్రజల్లో అవగాహన తీసుకొచ్చేందుకు సంబంధిత శాఖలు మాక్ డ్రిల్స్ నిర్వహణ కార్యక్రమం సంబంధిత అధికారులు కన్నులకు కట్టినట్లుగా చూపించారు. మాక్ డ్రిల్ ద్వారా అత్యవసర పరిస్థితులను అనుకరించే సాంకేతిక శిక్షణా కార్యక్రమని ఈ తరహా మాక్ డ్రిల్స్ విపత్తులు లేదా అత్యవసర సంఘటనల సమయంలో సన్నద్ధతను పెంచడానికి ఉపకరిస్తుందన్నారు. భూకంపాలు, అగ్ని ప్రమాదాలు, వరదలు, ఉగ్రవాద దాడులు వంటి సంఘటనలను అనుకరిస్తూ, ప్రజలు, సంస్థలు, అధికారులు ఎలా స్పందించాలో అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యమన్నారు. మాక్ డ్రిల్ నిర్వహణ వల్ల ప్రజల భద్రత, సన్నద్ధతను గణనీయంగా మెరుగు పడుతుందన్నారు. విపత్తు సమయంలో తీసుకోవాల్సిన చర్యల గురించి అవగాహన కల్పించి తద్వారా ప్రజలు గందరగోళానికి గురి కాకుండా త్వరగా స్పందించగలరన్నారు. మాక్ డ్రిల్ సమయంలో సురక్షిత ప్రాంతాలకు చేరడం, తలను కాపాడుకోవడం వంటి టెక్నిక్‌లను నేర్చుకోవచన్నారు. ఈ డ్రిల్స్ ద్వారా అత్యవసర సేవలైన అగ్నిమాపక దళం, పోలీసులు, వైద్య బృందాల సమన్వయాన్ని మెరుగుపరుస్తాయి, ఇది వాస్తవ సంఘటనల్లో సమర్థవంతమైన రక్షణ చర్యలకు దోహదపడుతుందన్నారు. మాక్ డ్రిల్స్ ద్వారా భవిష్యత్తులో జరిగే నష్టాన్ని అరికట్టవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల ఏఎస్పీ మంద జవాలి అలోన్స్, డిఆర్ఓ రాము నాయక్, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్లు, పట్టణ తాసిల్దార్లు, సాయుధ బలగాలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ గారికి సమ్మె నోటీస్ ఇచ్చిన సిఐటియు మున్సిపల్ యూనియన్ నాయకులు.

**జమ్మలమడుగు పల్లె వెలుగు: ప్రతినిధి మే 7** కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే 4. లేబర్ కోడ్లు రద్దు చేయాలని. మే 20న.జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం అంతా పాల్గొని వారి హక్కులను సాధించుకోవాలనే పిలుపునిచ్చారు. మనదేశంలో స్వాతంత్రం రాక పూర్వమే బ్రిటిష్ కాలం నుండి ప్రాణ త్యాగాలు చేసి, పోరాడి సాధించుకున్న. ట్రేడ్ యూనియన్ చట్టం–1926. వర్క్ మెన్ కంపెన్సెషన్ యాక్ట్– 1923. వేతనాల



చెల్లింపు చట్టం - 1935 తో సహా కనీస వేతనాల చట్టం. 1948. బోనస్. గ్రాటిటీ. పిఎఫ్. ఈఎస్ఐ. వంటి 29 చట్టాలను కేంద్ర లోని బిజెపి ప్రభుత్వం 4 లేబర్ కోర్స్ గా మార్చేసింది. ఈ లేబర్ కోర్సు తేవడంతో , కార్మికుల హక్కులను హరిస్తున్నాయని తెలిపారు. సంఘం పెట్టుకునే హక్కును. సమ్మె హక్కును.ఈ చట్టాలు నిర్వీర్యం చేస్తున్నాయని తెలిపారు.ఉద్యోగ విధానంలో. ఫిక్స్ టర్మ ఎంప్లాయిమెంట్ విధానం ద్వారా ఉద్యోగ భద్రత లేకుండా కార్మికులను బానిసలుగా మార్చేస్తాయని అన్నారు. వేతనాల కోసం కార్మికులు బేరసారాలాడే హక్కులను కోల్పోతారని తెలిపారు. ఇంతటి ప్రమాదకరమైన లేబర్ కోడ్స్ ను రద్దు చేయించే విధంగా సార్వత్రిక సమ్మె ఉంటుందని తెలిపారు. లేబర్ కోడ్స్ రద్దు తో పాటు మన రాష్ట్రంలో ఆప్కాస్ ను రద్దుచేసి ప్రైవేట్ ఏజెన్సీలకు , మున్సిపల్ కార్మికుల భవిష్యత్తును అప్పగించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర?యాన్ని విరమించుకోవాలన్నారు. డిమాండ్స్ . లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి. ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలి. ప్రైవేటు రంగంలో కార్మికులకు రిజర్వేషన్లు కల్పించాలి. ఆప్కాస్ ద్వారా రిటైర్మెంట్ చేసిన కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలి. వయోపరిమితి 62 ఏళ్లకు పెంచి రిటైర్మెంట్ బెనిఫిట్స్ గ్రాటివిటీ చెల్లించాలి. గత 17 రోజులు సమ్మె కాలపు ఒప్పందాలకు జీవోలు జారీ చేయాలని తెలిపారు. 12వ పిఆర్సి కమిటీని వెంటనే నియమించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మైకేల్. బాలు, సీఐటియు కార్యదర్శి దాసరి విజయ్, ఎస్ శేఖర్,బి.నాగన్న , యూనియన్ నాయకులు, మరియు పుల్లయ్య. ప్రభావతమ్మ. కార్మికులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు కి ఘన నివాళులు..

**ఏలూరు, చీప్ బ్యూరోమే, 7: పల్లె వెలుగు:** దేశంకోసం తన జీవితాన్ని త్యాగం చేసిన అల్లూరి సీతారామరాజును నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా స్థానిక కలెక్టరేట్ లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ అల్లూరి చేసిన స్వాతంత్ర్య పోరాటం ఎందరో వీరులకు స్ఫూర్తినిచ్చిందన్నారు. జాతికి



అల్లూరి చేసిన సేవలను ఆమె కొనియాడారు. దేశంకోసం, ప్రజల కోసం ప్రతిఒక్కరూ పనిచేయాలని సూచించారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని ఉద్యోగులు ప్రజలకు సేవలను అందించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, సెట్ వెల్ సిఇఓ కె.ఎస్. ప్రభాకరరావు, కలెక్టరేట్ ఏవో నాంచారయ్య, సహాయ పర్యాటక శాఖ అధికారి పట్టాభి, కలెక్టరేట్ ఆవరణలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, కలెక్టరేట్ లోని పలు విభాగాల సూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు. .

## అసమాన పరాక్రమశాలి అల్లూరి ఆయన స్ఫూర్తి తో కడప ఉక్కు ను సాధిద్దాం డివైఎఫ్ఐ

**జమ్మలమడుగు పల్లె వెలుగు: ప్రతినిధి మే 7**
భరతమాత దాస్య శృంఖాలను ఛేదించడానికి జాతి యావత్తు అహింసే పరమధర్మమని ప్రగాఢంగా విశ్వసించిన తరుణంలో, దానికి భిన్నంగా సంపన్నులైన బ్రిటిష్ పాలకులపై విలక్షణమైన రీతిలో సాయుధ పోరాటం జరిపిన విప్లవ వీరుడు అల్లూరి విశాఖ గోదావరి ఏజెన్సీ ఏరియాలో నాగరికతకు దూరంగా బతుకుతున్న ఆదివాసీలను సంఘటిత పరిచి, వారిలో దేశభక్తిని రగిలించి సాయుదులుగా తీర్చిదిద్ది బ్రిటిష్ ప్రభుత్వం పై సమర శంఖాన్ని పూరించిన మన్నెం వీరుడు అల్లూరి సీతారామరాజు . ఆయన నేతృత్వంలో సాగిన మన్యం విప్లవం ప్రపంచంలోకెల్లా శక్తివంతమైన మహా సామ్రాజ్యాన్ని రెండున్నర ఏళ్ల పాటు బ్రిటిష్ వారిపై అవిశ్రాంత పోరాటం చేసి వారికి కంటిమీద కునుకు లేకుండా చేసిన అసాధారణ వ్యక్తి అల్లూరి.స్వాతంత్ర్య సమర యోధుడు రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యన్ని గడ గడ లాడించిన మన్యం వీరుడు యువతకు సూర్తే ప్రధాత అల్లూరి సీతారామరాజు అని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్ తెలిపారు. బుధవారం నాడు జమ్మలమడుగులో స్థానిక ఎన్జీవో కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన మహా వీరుడు అల్లూరి అన్నారు. అయన పోరాట సూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా కడప ఉక్కు కోసం పోరాటాలు సాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వాలు అటు కేంద్రంగా నీ,రాష్ట్రం గానీ,కడప ఉక్కు పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. వెనుకబడిన రాయలసీమ లాంటి ప్రాంతాలు కరువుతో అల్లాడుతున్న ప్రాంతాలలో కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చాలా అవసరమన్నారు. చట్టబద్ధంగా విభజన హామీలలో రాసుకున్న గాని కడప ఉక్కు పట్ల



పాలకులు దోబూచులాట లాడు తున్నరన్నారు. ఒక పరిశ్రమ వస్తే ప్రత్యక్షంగా పరోక్షంగా వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అయితే వలసల నివారణ,నిరుద్యో యువతకు ఉపాధి లభిస్తాయన్నారు. రాబోవు రోజులలో స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు సూర్తితో కడప ఉక్కున సాధించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కృషా? రెడ్డి అరుణ్,యాసిన్, తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సంస్థ ద్వారా మెరుగైన సేవలు అందించాలి..

## రెడ్ క్రాస్ సేవలు, సభ్యత్వాలు విస్తరించాలి..
## జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..

**ఏలూరు చీప్ బ్యూరో ,మే,7: పల్లె వెలుగు:** రెడ్ క్రాస్ సేవలను ఇంకా విస్తరింపచేసి రెడ్ క్రాస్ బ్రాండ్ ఇమేజ్ పెరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రెడ్ క్రాస్ నూతన కార్యవర్గానికి సూచించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏలూరు జిల్లా శాఖ నూతన చైర్మన్ డాక్టర్ ఎంబీఎస్వీ ప్రసాద్, నూతన కార్యవర్గ సభ్యులు బుధవారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ మరియు ఏలూరు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ కె.వెట్రిసెల్విని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. రాబోయే రోజుల్లో జిల్లాలోని రెడ్ క్రాస్ సంస్థను బలోపేతం చేసేలా, రెడ్ క్రాస్ సభ్యత్వాలు, రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు, తల సేమియా చిన్నారులకు రక్తమార్పిడి వంటి విషయాలను నూతన కమిటీ సభ్యులతో కలెక్టర్ ఈ సందర్భంగా చర్చించారు. రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాల్లో ఏలూరు జిల్లా రెడ్ క్రాస్ శాఖ ముందుండేలా నూతన కమిటీ పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సందరరేగా కలెక్టర్ నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు ఆలపాటి నాగేశ్వరరావు, మేతర అజయ్ బాబు, ఎంవివి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





# జిల్లాలో ఎక్కడా నీటి ఎద్దడి తలెత్తకూడదు.






## డ్వామా అనుబంధ శాఖల అధికారుల సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప, చీఫ్ బ్యూరో మే 7 :పల్లె వెలుగు** వేసవిలో జిల్లాలో ఎక్కడా నీటి ఎద్దడి పరిస్థితులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి డ్వామా, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్ అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో ఎంజీఎన్ఆర్ఈజిఎస్ ద్వారా జిల్లాలో చేపడుతున్న వివిధ కాల పనుల పురోగతిపై జేసీ అదితిసింగ్ తో కలిసి... జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి డ్వామా, అనుబంధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వేసవి సీజన్ లో జిల్లాలో ఎక్కడా నీటికొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పెంపుడు జీవాలకు ఎలాంటి తాగునీటికొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఫారం పాండ్లు, ఇంకుడు గుంతలు, స్టార్మ్, రైన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాల ద్వారా.. సమీప నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటూ.. వ్యవసాయ, ఉద్యాన పంటల సాగుతో మెట్ట భూములను సాగులోకి తీసుకురావాలన్నారు. వ్యవసాయంలో అంతరాగేమైన ఉద్యాన, ప్రకృతి సాగు, పాడి, మత్స్య సంపదను గ్రామాల్లో అభివృద్ధి చేసే లక్ష్యంగా.. ప్రణాళికలు రూపొందించాలన్నారు.

ప్రధానంగా ఎంపిడివోలు, ఏపీవోలు వారు పనిచేసే మండలాల్లోనే నివాసం ఉంటూ.. ఉద్యోగ విధులను పూర్తిస్థాయిలో నిర్వర్తించాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను ప్రాధాన్యత మేరకు... నిరీ?త గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఈ ఏడాది చివరి నాటికి 60 వేల ఎకరాల్లో ఉద్యాన మొక్కల పెంపకాన్ని లక్ష్యంగా పెట్టుకుని ఉద్యాన శాఖ అధికారులు, ఏపీఎంఐపి, పీఆర్ అధికారుల సమన్వయంతో ప్లాంటేషన్ చేపట్టాలన్నారు. అలాగే వచ్చే ఏడాదిలోపు లక్ష ఎకరాలను సాగుబడిలోకి తీసుకురావాలని ఆదేశించారు. జిల్లాలో లేబర్ కంపోనెంట్ ను పెంచాలన్నారు. అవసరం ఉన్న ప్రాధాన్య పనులకు ఉపాధి కూలీలను సద్వినియోగం చేయాలన్నారు. ఉద్యాన పంటల సాగుకు పెంపొందించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. అందుకోసం.. అనుబంధశాఖలన్నీ అభివృద్ధి కమిటీగా ఏర్పడి.. లక్ష్యాన్ని ఛేదించాలన్నారు. రానున్న మూడు నెలల్లో.. ఎంపిక చేసిన 100 గ్రామాల్లో మొత్తం పచ్చదనంతో నింపాలన్నారు. వ్యవసాయ సాగుతో పాటు... 60% పైగా ఉద్యనసాగును, మిగిలిన సూక్ష్మ శాతాన్ని పశు సంపదతో పునరుజ్జీవ కల్పన సాధించాలన్నారు. సంవర్ధక వైపు మళ్లించేందుకు.. సుస్థిరమయిన వనరులను సమకూర్చేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. అంతేకాకుండా.. వ్యవసాయశాఖ, ఉద్యానవన శాఖ, పశుసంవర్ధక శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, ఎస్సి కార్పొరేషన్ సంస్థ మొదలైన అన్ని అనుబంధ శాఖలు వారి పరిధిలో నిర్వహించాల్సిన బాధ్యతలను సకాలంలో నిర్వహిస్తూ.. జిల్లాకు కేటాయించిన లక్ష్యం సాధనకు కృషి చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాలు, రైతులను భాగస్వామ్యం చేసుకుంటూ.. గ్రామసభలు నిర్వహించాలన్నారు. అందులో రైతులు ఆసక్తి చూపే ఉద్యాన పంట రకాలు, ఎన్ని ఎకరాల్లో సాగు చేస్తున్నారు.. అన్న వివరాలను సేకరించి.. జిల్లాలో ఉద్యాన సాగుబడికి పెంచాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధి చేసే దిశగా.. ఆయా ప్రాంతాల్లో వనరుల ఆధారంగా ప్రకృతి వ్యవసాయం, అనుబంధ పంటల సాగుకు రైతులు మొగ్గు చూపేలా వారిలో అవగాహన పెంపొందించాలన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో సుస్థిర అభివృద్ధి సాధనకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి అదిశేషారెడ్డి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్.ఈ. ఏడుకొండలు, పీఆర్ ఎస్.ఈ. శ్రీనివాసులు రెడ్డి, ఉద్యాన శాఖ డిడి సుభాషిణి, జెడ్పి సీఈవో ఓబులమ్మ, పశుసంవర్ధక శాఖ జెడి డా. శారదమ్మ డ్వామా ఎపిడీలు, ఏపివోలు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు

# ఆపరేషన్ సిందూర్ మన సైన్యం పరాక్రమాన్ని ప్రపంచానికి చాటింది.

## మాజీ సైనికుడు బివిఎన్ రాజు..




**పల్లె వెలుగు గడివేముల..** గత నెల 22 వ తారీఖున జమ్మూ కాశ్మీర్ పహల్గమ్ లొ జరిగిన ఉగ్రదాడికి సమాధానంగా మన దేశ భద్రత బలగాలు మంగళవారం రోజున చేసిన ఆపరేషన్ సిందూర్ మన దేశ శక్తి సామర్థ్యాలను, మన సైన్యం పరాక్రమాన్ని ప్రపంచానికి చాటిందని మాజీ సైనికుడు బివిఎన్ రాజు( నంద్యాల జిల్లా తిరుపాడు గ్రామం) తెలిపారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడేందుకు భారత సైన్యానికి మద్దతుగా దేశం మొత్తం అండగా నిలుస్తునందుకు ఒక మాజీ సైనికుడిగా గర్విస్తున్నరు. దేశానికీ అవసరం అనుకుంటే రిటైర్మెంట్ అయినా కూడా దేశ సేవా చేయటానికి మేము ఎపుడు సద్దామని తెలిపారు. జైహింద్ జై భారత్ మాతకి జై...

# హజ్ కమిటీ ద్వారా విస్తృత సేవలు

## -రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల ప్రతినిధి. మే 07 . పల్లె వెలుగు ):** ఆంధ్రప్రదేశ్ హజ్ కమిటీ ద్వారా హజ్ యాత్రికులకు అవసరమైన వివిధ సేవలను విస్తృతంగా అందించాలని కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. బుధవారం వెలగపూడి సచివాలయంలోని మూడవ బ్లాక్ లో ఉన్న మైనార్టీ సంక్షేమ మంత్రిత్వ శాఖ పేషీ కార్యాలయంలో ఇటీవల రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన హాజీ షేక్ హసన్ భాష మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. గుంటూరు కు చెందిన షేక్ హసన్ భాషను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల హజ్ కమిటీ చైర్మన్ గా నియమించిన విషయం తెలిసిందే. హజ్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏపీ నుంచి హజ్ యాత్రకు వెళ్లిన, వెళ్తున్న యాత్రికులు అందరికీ రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, హజ్ కమిటీ ద్వారా యాత్ర పూర్తి అయ్యేంతవరకు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి పర్యవేక్షిస్తూ ఉండాలని హజ్ కమిటీ చైర్మన్ కు మంత్రి ఫరూక్ సూచించారు. మిగిలిన దశల్లో హజ్ కు వెళ్లే వారి పర్యటనలకు సంబంధించిన వివరాలను, ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై మైనారిటీ శాఖ అధికార యంత్రాంగం, హజ్ కమిటీకి సంబంధించిన బృందం సంయుక్తంగా కార్యాచరణ బద్ధంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా, మంత్రి ఫరూక్ సలహాలు సూచనలతో హజ్ కమిటీ ద్వారా విస్తృత కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు.

# కొండా రెడ్డి బురుజు దగ్గర మాక్ డ్రిల్ నిర్వహణ...





**కర్నూలు పల్లె వెలుగు.....**కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ నిర్వహణ కర్నూలు కొండారెడ్డి బురుజు దగ్గర చేపట్టారు. బుధవారం సాయంకాలం జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా సూచనల మేరకు 4 గంటలకు కర్నూలు కొండారెడ్డి బురుజు దగ్గర అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ ను అధికారులు నిర్వహించారు. మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ ద్వారా జారీ చేసిన ఎస్ ఓ పీ (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్) ప్రకారం మాక్ డ్రిల్ నిర్వహించారు. మాక్ డ్రిల్ చేసే ముందు ప్రజలు భయాందోళనలకు గురి కాకుండా ముందుగా వారికి సమాచారం అందించారు.ముందుగా కొండారెడ్డి బురుజు పరిసరాలు అనౌన్స్మెంట్ ద్వారా ప్రజలకు వివరించి సైరన్ మోగిన వెంటనే ప్రజలు సురక్షిత ప్రదేశంలోకి వెళ్లే విధంగా సూచనలు ఇచ్చి చైతన్య పరిచారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ ప్రక్క దేశంతో ఉన్న ఉద్రిక్తల నేపథ్యంలో అత్యవసర పరిస్థితి ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ ప్రాణాలను కాపాడుకునే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా , ప్రభుత్వం ఆదేశాలు పాటించవలసిందిగా సూచించారు.ఈ పరిస్థితులలో చేపట్టవలసిన చర్యలను డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ అనుపమ ,అర్బన్ తహసిల్దార్ వెంకటలక్ష్మి పాల్గొని పలు సూచనలు చేశారు.కర్నూలు పట్టణ 1%డ%2 సిఐ లు రామయ్య నాయుడు , రాజారావు , ట్రాఫిక్ సిఐ మన్సరుద్దీన్ లు ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించారు మరియు బందోబస్తు చర్యలు చేపట్టారు.ఈ మాక్ డ్రిల్ నందు కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు , ఇంచార్జ్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ బాలరాజు (నంద్యాల ), డి పి ఎం అనుపమ, ఏపీ ఎస్ డి ఆర్ ఫ్ డీఎస్పీ సుధాకర్ రెడ్డి వారి సిబ్బంది, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, కర్నూలు అర్బన్ తాసిల్దార్ వెంకటలక్ష్మి , కర్నూలు పట్టణ 1%డ%2 సిఐ లు రామానాయుడు , రాజారావు , ట్రాఫిక్ సిఐ మన్సరుద్దీన్, ఎన్సిసి క్యాడేట్లు, ఆరోగ్యశాఖ సిబ్బంది , సచివాలయల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎండలు సుర్రు మీటర్ గిర్రు



**మైలవరం పల్లె వెలుగు ప్రతినిధి మే 7** పత్రిక వైశాఖ మాసం కావడం మే నెలలో ఎండలు అధికంగా ఉండడంతో ప్రజలు బయటకు రావాలంటే తలలు సుర్రు మంటాయని ఇళ్లకే పరిమితమైనారు, ఎండ వేడిమి కి తట్టుకోలేక ఇళ్లలో ఉన్న ఫ్యాన్లు, ఏరుకులర్లు ,ఏ, సీలు వేసుకోవడంతో విద్యుత్ మీటర్లు తిరగడంతో వినియోగదారులు బిల్లును చూస్తే దిమ్మ తిరిగి పోతున్నాయంటూ వాపోతున్నారు. ,అనారోగ్యంగా ఉన్నవారు ఎండ తీవ్రతలకు తట్టుకోలేకపోతున్నారు. మందు బాబులు కూడా ఓల్డ్ అడ్మిరల్ (బొమ్మ ) తాగే మద్యం ప్రియులు ఎండ వేడిమి తట్టుకోలేక బిర్లపై మక్కువ చెబుతున్నారు. తద్వారా బీర్లకు డిమాండ్ పెరిగిపోయినది.

# ఆపరేషన్ సిందూర్ పై హర్షం వ్యక్తం చేసిన ఎం.పి బస్తిపాటి నాగరాజు

**కర్నూలు పల్లె వెలుగు .** జమ్మూకాశ్మీర్ లోని పహల్గామ్ ఉగ్రదాడికి భారత్ ఆపరేషన్





సింధూర్ పేరుతో కౌంటర్ దాడి చేయడం పై కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు... పాక్, పీవోకేలోని 9 ప్రాంతాల్లో భారత్ ఆర్మీ మెరుపు దాడులు చేయడం తో వంద మందికి పైగా ఉగ్రవాదులు మరణించారని, అందులో కీలక ఉగ్ర నేతలు హతమయారన్నారు.. పాక్ పై భారత్ జరిపిన దాడి ప్రతి భారతీయుడు హర్షించ దగ్గ విషయమని.. పహల్గామ్ ఉగ్రవాదుల దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుందన్నారు.. ఉగ్రవాదుల దాడిలో మరణించిన 26 మంది ఆత్మలు ఆపరేషన్ సింధూర్ తో శాంతించి ఉంటాయన్నారు..ఇక భారత్ పై ఎవరు దాడి చేయాలన్న భయపడేలా యుద్ధం చేస్తున్న ప్రధాని మోదీ కి ప్రతి భారతీయుడు అండగా నిలవాలన్నారు..

# ఆలయ పరిసరాల్లో ఎప్పటికప్పుడు చెత్త తొలగించి పరిశుభ్రంగా ఉంచండి.

## కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో మే 7 పల్లె వెలుగు** గంగమ్మ ఆలయ పరిసరాల్లో ఎప్పటికప్పుడు చెత్త తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. గంగ జాతర సందర్భంగా ఆలయంలో భక్తులకు కల్పించిన ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్ భక్తులతో మాట్లాడి వారికి కావాల్సిన సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జాతర కు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. ఆలయంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు చెత్త తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. క్యూ లైన్ల వద్ద భక్తుల మధ్య తోపులాట జరగకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్లు శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, ఆలయ ఈ.ఓ. జయకుమార్, ఏసీపీ బాలాజీ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.రాజు, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, పాల్గొన్నారు.





# అహోబిలంలో సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ డి.ఎస్.పి ప్రమోద్ ఆధ్వర్యంలో



**ఆళ్లగడ్డప్రతినిధి మే 7 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో బుధవారం సాయంత్రం పోలీసులు మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మరియు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సూచనల మేరకు ఆళ్లగడ్డ డి.ఎస్.పి కె. ప్రమోద్ ఆధ్వర్యంలో దేవస్థానం పరిసరాల్లో సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి ప్రమోద్ మీడియాతో మాట్లాడుతూ దేవస్థానం సిబ్బంది, పోలీసు శాఖ, అగ్నిమాపక శాఖ మరియు వైద్య విభాగం సమన్వయంతో ఈ డ్రిల్ నిర్వహించడం జరిగిందన్నారు. విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలను రక్షించేందుకు వివిధ విభాగాల సహకారంతో ఎలా స్పందించాలో ఈ డ్రిల్ ద్వారా ప్రదర్శించడం జరిగిందన్నారు. ఈ మాక్ డ్రిల్ లో భాగంగా ఉగ్రదాడులు, అగ్ని ప్రమాదాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితుల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై భక్తులకు మరియు స్థానిక ప్రజలకు అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. పోలీసు సిబ్బంది ప్రజలను రహదారులపై నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. గృహ నివాసితులు ఇళ్లలోనే ఉండాలి, గ్యాస్ స్టౌవ్, విద్యుత్ లైట్లు ఆఫ్ చేసి సురక్షితమైన ప్రదేశాల్లో తలదాచుకోవాలని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి, టౌన్ సీఐ యుగంధర్, పోలీస్ సిబ్బంది, ఫైర్ సిబ్బంది, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.



# కొలిమిగుండ్లలో విజయోత్సవాలు చేసుకున్న బిజెపి నాయకులు

**కొలిమిగుండ్ల పల్లె వెలుగు** కొలిమిగుండ్ల గ్రామంలోని బిజెపి పార్టీ నాయకులు



సంబరాలు చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే పహాల్గంలో జరిగిన ఉగ్రవాదుల దాడి కి,భారత జనతా పార్టీ నరేంద్ర మోడీ నాయకత్వంలో నరేంద్ర మోడీ పాకిస్తాన్ పై తీసుకున్న ఒక గొప్ప నిర?యాన్ని బిజెపి నాయకులు ఆనందంతో స్వీకరించారు, అంతేకాకుండా భారతదేశ ప్రజలు కూడా నరేంద్ర మోడీ పాకుపై తీసుకున్నటువంటి నిర?యం దేశ ప్రజలందరికీ సబబుగానున్నది, అంతేకాకుండా పాక్ లోని ఉగ్రవాదుల స్థావరాలను గుర్తించి ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేయడమే కాకుండా, ఉగ్రవాదులను కూడా హతమార్చడం జరిగినది కావున ఈ సందర్భంగా కొలిమిగుండ్ల గ్రామంలోని మండల బిజెపి అధ్యక్షుడు రామసుబ్బయ్య, రామకృష?, శివ, ప్రసాద్, ప్రకాష్, వంశీ, పకీరయ్య, బిజెపి నాయకులు కార్యకర్తలు భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.

# జిల్లా అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తాం ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్





**భీమవరం చీఫ్ బ్యూరో : మే 7, పల్లె వెలుగు** జిల్లా అభివృద్ధికి అన్ని విధాలుగా మేలైన చర్యలను చేపట్టినట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. బుధవారం భీమవరం కలెక్టరేట్ విశిష్ట సమావేశ మందిరం నందు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధ్యక్షతన జిల్లా సమీక్ష మండలి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. తొలుత సమీక్ష ప్రారంభానికి ముందు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, జిల్లా కలెక్టర్ అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించారు. తొలుత జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గత ఆరు నెలలుగా జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు, నూతనంగా చేపట్టిన ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమావేశంలో వివరించారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ తొలుత వ్యవసాయ శాఖ పై సమీక్షిస్తూ రబీ సీజన్ లో దిగుబడి ఎంత వచ్చింది, ఎంత కొనుగోలు చేశారు, ఇంకా ఎంత రావచ్చు అనే విషయాలను ప్రస్తావించారు. జిల్లాలో ఏఏ వెరైటీలను సాగు చేస్తున్నారు, వాటికి బహిరంగ మార్కెట్ ఉన్నదా అని అడిగి తెలుసుకున్నారు. రేషన్ పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం, వసతి గృహాలు, ప్రజలు అందరూ వినియోగించే రైతులకు లాభ సాటి అయిన వరి వంగడాలను సాగుకు సూచించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో రైతులను కూడా ఆరా తీసి మంచి వెరైటీని సూచించాలన్నారు. ఈ సందర్భంలో రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ వ్యవసాయ సాగులో డ్రోన్ టెక్నాలజీని బాగా ప్రోత్సహించాలని సూచించారు. రైతులకు 50 శాతం సబ్సిడీపై తార్పాలిన్లను అందించేందుకు ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ ఉద్యానవన పంటల సాగుకు ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీపై ప్రజల్లో హార్టికల్చర్ అధికారులు విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. జల వనరుల శాఖపై మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్షిస్తూ నియోజకవర్గాలలో క్షేత్రస్థాయిలో అవసరమైన పనులను గుర్తించి చేపట్టేందుకు స్థానిక శాసనసభ్యులతో మాట్లాడి పనులను చేపట్టాలని ఆదేశించారు. అత్యవసర పనులను ఓ అండ్ ఎం కింద చేపట్టడానికి ప్రతిపాదనలను రూపొందించామని, క్యాబినెట్లో ఆమోదించిన వెంటనే పనులను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలువలు, డ్రైన్లు పూడిక పనులు చేపట్టవలసిన అవసరం ఉందని సభలో వివరించారు. అలాగే ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ కాలువలు, డ్రెయిన్లు పూడుకుపోవడం వలన నరసాపురం ప్రాంతంలో సాగు విస్తీర?ం తగ్గిపోతుందని దీనిని దృష్టిలో ఉంచుకొని చర్యలు చేపట్టాలన్నారు. సముద్రపు నీరు ఎగదన్నుతుందని, ఈస్ట్ పొక్కులేరు, వెస్ట్ పొక్కులేర్ షట్టరల గురించి ప్రస్తావించారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆక్వా కల్చర్ గురించి సమీక్షిస్తూ ఆక్వా రైతులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ సబ్సిడీపై త్వరలోనే ఒక నిర?యాన్ని ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంలో ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు మాట్లాడుతూ ఉండిలో నిర్మించిన ఫిషరీస్ రీసెర్చ్ స్టేషన్ వినియోగంలోనికి రాలేదని, విలువైన యంత్ర సామాగ్రి నిరుపయోగంగా ఉందని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ వివరణ ఇస్తూ దీనిని వినియోగంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని వివరించారు. జిల్లా ఇన్చార్జి మంత్రి విద్యాశాఖ గురించి సమీక్షిస్తున్న సమయంలో మనబడి– మన భవిష్యత్తు పనులు ఏ విధంగా సాగుతున్నాయని ఆరా తీశారు. పాఠశాలల విలీనం కారణంగా స్కూల్స్ మూసివేయడం లక్ష్యం కాదని, విద్యార్థులకు మెరుగైన విద్యను అందించే లక్ష్యంతో ప్రత్యేక చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంలో రాష్ట్ర ఎస్.సి.పి.సి చైర్ పర్సన్ పీతల సుజాత స్కూల్స్ విలీనం కారణంగా సమస్యను సభ దృష్టికి తీసుకువచ్చారు. ఏదైనా సమస్య ఉంటే పరిశీలించాలని డీఈఓ ను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ ను సమీక్షిస్తున్న సందర్భంలో తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష? దివ్యాంగుల సర్టిఫికెట్లు వెరిఫికేషన్ తో దివ్యాంగుల ఇబ్బంది పడుతున్నారని, వైజాగ్, రాజమండ్రి వెళ్లాల్సి వస్తుందని ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఇన్చార్జి మంత్రి హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు ఎక్కువగా జరగాలని సూచించారు. గృహ నిర్మాణ శాఖ సమీక్షలో ఇంచార్జ్ మంత్రి మాట్లాడుతూ గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే టిడ్కో గృహాలకు చేయవలసిన చిన్న చిన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. డి డి ఆర్ సి సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా విద్యుత్ కమిటీ సమావేశాన్ని నిర్వహించి పీఎం సూర్యఘర్, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు అవసరమైన స్థలాల గుర్తింపు, ప్రభుత్వ భవనాలపై సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు, అవసరమైన ప్రాంతాల్లో సబ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు తదితర అంశాలపై సమీక్షించి, విద్యుత్ శాఖ అధికారులకు పలు ఆదేశాలను జారీ చేశారు. డి డి ఆర్ సి సమావేశంలో చర్చించిన అంశాలపై విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ అన్ని శాఖల్లో జరుగుతున్న కార్యక్రమాలపై సమీక్షించడం జరిగిందని, శాసనసభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చిన అంశాలపై తగు ఆదేశాలను జారీ చేయడం జరిగిందన్నారు. కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమ శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ ఆసుపత్రులలో మంచి పరికరాలు ఉన్న వినియోగించడానికి %ఎ%టెక్నీషియన్ల కొదత ఉందని తాడేపల్లిగూడెం, తణుకు ఎమ్మెల్యేలు సభ దృష్టికి తీసుకురావడం జరిగిందని, దీనిపై. ఆరోగ్యశాఖ మంత్రితో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే భీమవరం పరిధిలో మూడు బ్రిడ్జిలు నిర్మాణాలు అప్రోచ్ రోడ్లు లేక పట్టణంలో ట్రాఫిక్ సమస్య పెరిగి ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం భీమవరం శాసనసభ్యులు తన దృష్టికి తీసుకువచ్చారని ఆర్ అండ్ బి అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ రవి ధాన్యం కొనుగోలను రైతులకు ఇబ్బంది లేకుండా ఆఖరి గింజ వరకు కొనుగోలు చేస్తామన్నారు. అంచనాలకు మించి దిగుబడి రావడం జరిగిందని, 6 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యానికి అదనంగా మరొక లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలుకు ఆదేశాలను జారీ చేయడం జరిగిందని తెలిపారు. 1200 కోట్ల రూపాయలు విలువైన ధాన్యాన్ని 55 వేల మంది రైతులు వద్ద కొనుగోలు చేసి ఇప్పటికే 1125 కోట్లు రైతులు ఖాతాల్లో జమ చేయడం జరిగిందని, ఇటువంటి సంఘటన చరిత్రలోనే లేదన్నారు. రైతులకు 1.70 వేల గోనే సంచులను అందజేయడం జరిగిందని తెలిపారు. గృహ నిర్మాణాలు, ఓ %డ% ఎం పనులు, తదితర అంశాలపై ప్రస్తావించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఘంటా పద్మశ్రీ, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, భీమవరం శాసనస భ్యులు పి.ఏ. సి. చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, తణుకు శాసనసభ్య ఆరు మిల్లి రాధాకృష?, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస, నరసాపురం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఎస్సీపీసీ చైర్మన్ పీతల సుజాత, రాష్ట్ర ఏపీ ఐ ఐ సి చైర్మన్ మంతెన రామరాజు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కంబలూరులో హత్య కేసులో ముగ్గురు ముద్దాయిలు అరెస్టు :డీఎస్పీ కె ప్రమోద్



**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 7 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని రుద్రవరం మండలం చిన్నకంబలూరు గ్రామంలో ఈనెల 4 న జరిగిన చెన్నూరు రమేష్(25) హత్య కేసులో బుధవారం ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు ఆళ్లగడ్డ డి.ఎస్.పి కొలికేపూడి ప్రమోద్ తెలిపారు. డీఎస్పీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెన్నూరు గ్రామానికి చెందిన రమేష్ ను అదే గ్రామానికి చెందిన అశోక్ మరికొందరు కత్తితో గొంతు కోసి చంపడం జరిగిందన్నారు. ఈ కేసు కు సంబంధించి అశోక్ వెంకటపతి తలారి మద్దిలేటి అనే వ్యక్తులను ఈరోజు ఉదయం చిన్న కంబలూరు సమీపంలోని కాశిరెడ్డి నాయన ఆశ్రమం వద్ద అరెస్టు చేసి హత్యాయుధాలు, మోటార్ బైక్, ఆటో, మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరుపరచగా మెజిస్ట్రేట్ రిమాండ్ ఆదేశించినట్లు డీఎస్పీ ప్రమోద్ తెలిపారు. మీడియా సమావేశంలో సిరివెళ్ల సిఐ దస్తగిరి బాబు, రుద్రవరం ఎస్ఐ వరప్రసాద్ పాల్గొన్నారు.

## నిర్ణీత సమయంలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులు పూర్తి చేయండి.

### కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్.



**తిరుపతి చీఫ్ బ్యూరో , మే 7 పల్లె వెలుగు** స్మార్ట్ సిటీ లో భాగంగా నగరంలో ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులను నిరీ?త సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, స్మార్ట్ సిటీ చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు.

బుధవారం స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనుల పురోగతిపై జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి తో కలసి సమావేశం నిర్వహించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులను మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, చైర్మన్ మాట్లాడుతూ.. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటుకు అన్ని అనుమతులు మంజూరు చేశామని అన్నారు. అధికారులు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు సమన్వయం చేసుకుని గడువు లోపు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఏఈకాం ప్రతినిధులు బాలాజి, పాల్గొన్నరు

# కుట్టుమిషన్ శిక్షణ ముసుగులో బిసి మహిళల పేరుతో దోపిడీ

### తొలి విడతలో రూ.157 కోట్లు స్వాహాకు యత్నం

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 7** కూటమి టీడీపీ నేతలు మొత్తంగా రూ.254 కోట్ల దోపిడీకి కుట్ర - వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి ,నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు టి.మురళి నాయుడు ,జిల్లా చేనేత అధ్యక్షులు యం.కె శివ ప్రసాద్ మండిపడ్డారు. ఎమ్మిగనూరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ బుట్టా రేణుక అదేశాల మేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి ,నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు టి.మురళి నాయుడు ,జిల్లా చేనేత అధ్యక్షులు యం.కె శివ ప్రసాద్ గారు మహిళలకు వృత్తి నైపుణ్యాలను అందించే కార్యక్రమాలను కూడా అవినీతి కల్పతరువులుగా మార్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని మండిపడ్డారు. బీసీ. ఓబీసీ, కాపుమహిళలకు కుట్టుశిక్షణ, మిషన్ల పంపిణీ కార్యక్రమంలో ఏకంగా తొలి విడతలో రూ.157 కోట్లు దోచుకునేందుకు తెగబడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వరంగ శిక్షణ సంస్థలను కాదని, కూటమి నేతలు తమకు అనుకూలమైన వ్యక్తులకు నిబంధనలకు విరుద్ధంగా టెండర్లను కట్టబెట్టారని ఆరోపించారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు పట్టణంలోని కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దోచుకో... తినుకో.. పంచుకోఅనే లక్ష్యంతో పనిచేస్తోంది. రాష్ట్రంలో రెండున్నర కోట్ల మంది మహిళలు ఉన్నారు. వారికి ఎన్నికల హామీల్లో ఇచ్చిన వాటిని ఏ ఒక్కటీ నేటికీ అమలు చేయడం లేదు. ఈ రోజు తల్లికివందనం, మహాశక్తి, ఉచిత బస్సు, కళ్యాణ మస్తు, పండుగ కానుకలు వంటి స్కీంలు ఎక్కడా అమలు చేయడం లేదు. ఇప్పుడు మహిళలకు కుట్టు మిషన్లు, శిక్షణ కోసం నిర్దేశించిన స్కీంలోనూ అవినీతికి పాల్పడ్డారు. మొదటి విడతలో రూ.157 కోట్లు దోపిడీకి ప్లాన్ చేశారు. మొత్తంగా రూ.254 కోట్లను యాభై రోజుల్లో దోచుకునేందుకు సి ద్ధమయ్యారు. కుట్టుమిషన్ ట్రైనింగ్ అంటూ కుంభకోణంకు పాల్పడ్డారు. మహిళలకు ఇచ్చే కుట్టుమిషన్లు, దాని శిక్షణ కార్యక్రమాన్ని అడ్డం పెట్టుకుని పెద్ద ఎత్తున దోచుకునేందుకు సిద్ధప డ్డారు. ఒక మహిళ మంత్రిగా ప్రాతినిధ్యం వహి స్తున్న శాఖలో ఈ అవినీతి జరగడం దారుణం. మొదట్లో లక్ష మంది మహిళలకు శిక్షణ ఇస్తామ ని చెప్పారు. యాభై రోజుల్లో ఏకంగా రూ.157 కోట్ల స్కామ్కు తెర లేపారు. రెండు రోజులుగా రాష్ట్రం లోని మహిళలు గగ్గోలు పెడుతున్నారు. బీసీ, ఈబీసీ, కాపు మహిళలు లక్ష మందికికుట్టు శిక్షణ ఇవ్వాలని ప్రారంభించిన ఈ పథకాన్ని అవినీతికి అడ్డాగా మార్చేశారు. కుట్టుమిషన్, శిక్ష ణకు కలిపి సుమారుగా ఒక్కో మహిళకు వెచ్చించే వ్యయం సుమారు రూ.7,300 అవుతుంది. కానీ కూటమి ప్రభుత్వం ఒక్కొక్కరికీ రూ.23వేల అవుతుందని అంచనా వేసింది. దీనిలో ఒక్కొక్కరి పేరుమీద దాదాపు రూ.15,700 లు అవినీతికి పాల్పడుతున్నారు. టెండర్ నిబంధనల ప్రకారం శిక్షణ ప్రారంభమైన పదిహేను రోజులకు 33 శాతం. ముప్పై రోజుల తరువాత మరో 33 శాతం, యాభై రోజుల తరువాత మిగిలిన 34 శాతం విడుదల చేయాలి. కానీ ఈ కాంట్రాక్ట ర్కు మొబిలైజేషన్ అడ్వాన్సల్ల కిందనే ఏకంగా రూ.25 కోట్లు



విడుదల చేసేందుకు సిద్ధమయ్యా రు. ప్రభుత్వ సంస్థలు, సీడాప్, ఏపీఐటీసీఓ, డీడీయుజీకేవై వంటి సంస్థలు ఉన్నాయి. వాటిని వదిలేసి టెండర్లు పిలిచారు. ఎల్ 1కు ప్రాధా న్యత ఇవ్వకుండా ఎల్ 2, ఎల్ 3 లకు 93 శాతం పనులను కట్టబెట్టారు. వారు కూడా టీడీపీ ప్రజా ప్రతినిధులు, వారి బినామీలే. ఈ కుంభకోణంపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలి. ఎన్నికలకు ముందు బాబు ష్యూరిటీ.భవిష్యత్ గ్యారెటీ అన్నారు. ఈ రోజు బాబు ష్యూరిటీ.. అవినీతి గ్యారెంటీ అనే విధంగా పాలన సాగుతోంది. తెలుగుదేశం కాస్తా తెలుగు దోపిడీగా మారింది.బి

ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ డి.నజీర్ అహమ్మద్ , రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి మాచాని వెంకటేష్ ,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యు.కె రాజశేఖర్ ,నందవరం మండల అధ్యక్షులు శివారెడ్డి గౌడ్ ,పట్టణ కార్యదర్శి జెరుబండి రఘువీరా ,33 వ వార్డు నాయకులు వడ్డే వీరేష్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మజ్జిగ పంపిణీ చేసిన ఎన్ఎండి ఫయాజ్



**నంద్యాల ప్రతినిధి. మే 07 . పల్లె వెలుగు ):**నంద్యాల .... శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి శుభ సందర్భంగా నూనెపల్లె సెంటర్ లో తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం పార్లమెంటు నాయకులు బద్రిశెట్టి రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొని మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కౌలు రైతులను గుర్తించి కౌలు పత్రాలు మంజూరు చేయండి

### తహసిల్దారు ఉమారాణి.



**కొత్తపల్లి పల్లె వెలుగు** మండలంలోని అన్ని గ్రామాల నుంచి కౌలు రైతులను గుర్తించి కౌలు పత్రాలు మంజూరు చేయాలని తహసీల్దార్ ఉమారాణి సూచించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో కౌలు హక్కు పత్రాలపై గ్రామ రెవెన్యూ అధికారులకు, రైతు సేవ కేంద్ర సిబ్బందికి మండల వ్యవసాయ అధికారి కె.మహేష్ ఆధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ పొలం కౌలు చేసుకుంటున్న రైతులను గుర్తించి పంట సాగు హక్కు పత్రాలను మంజూరు చేయాలని తెలియజేశారు. కౌలు హక్కు పత్రం ద్వారా పంటల బీమా, రాయితీపై విత్తనాలు, పంట నష్టపరిహారం, అన్నదాత సుఖీభవ వంటి వివిధ వ్యవసాయ పథకాలకు అర్హులవుతారని రైతులకు తెలియజేయాలని చెప్పారు. కౌలు రైతుకి పంటపై మాత్రమే హక్కు కలదని భూమి యజమాని ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదన్నారు. కౌలు రైతులు గ్రామంలోని రెవెన్యూ అధికారులను గాని, రైతు సేవ కేంద్ర సిబ్బందిని గాని సంప్రదించి కాలు కార్డులు పొందాలని చెప్పారు. కార్యక్రమంలో మండల డిప్యూటీ తహసిల్దార్ పెద్దన్న. ఆరి అరుణ ,గ్రామ రెవెన్యూ అధికారులు. వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## బుగ్గనను విమర్శించే స్థాయి మర్రి రమణకు లేదు

### - వైఎస్ఆర్సిపి జిల్లాఅధికార ప్రతినిధి.




**బేతంచెర్ల మే7 పల్లె వెలుగు ).** బేతంచెర్ల పట్టణం లోగల వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో వైసిపి పట్టణ కార్యదర్శి పిట్టల జాకీర్ హుసేన్ అధ్యక్షతన విలేఖర్ల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీ కృష?, వైసిపి నాయకులు గూని నాగరాజు,యాకోబ్ లు మాట్లాడుతూ డోన్ నియోజక వర్గ అభివృద్దే ధ్యేయంగా, ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన, ప్రముఖ పారిశ్రామిక వేత్త, ఉన్నత విద్యావంతుడు, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పై బురద జల్లడం మానుకొని,మూత పడిన పాణ్యంసిమెంట్ ఫ్యా క్టరీనితెరిపించుట కొరకు మర్రి రమణ కృషి చేస్తే కృషి చేస్తే బాగుంటుందని,బుగ్గనపై బురద జల్లే మాటలు మానుకుంటే మంచిదన్నారు . కార్మికుల బాగు కోసం రాజకీయ విమర్శలు మాను కొని,సిమెంట్ ఫ్యాక్టరీని తెరిపించుట కొరకు పాటుపడితే మంచిదని మర్రి రమణకు హితవు పలికారు.ఈ కార్యక్రమంలో, వైసిపి మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర్ రెడ్డి, గొర్మానుకొండ గ్రామ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, చిన్న ఎద్దులన్న వైసిపి నాయకులు సిమెంట్ నగర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ సహకారంతో చలవ పందిళ్ల ఏర్పాటు



**కొత్తపల్లి పల్లె వెలుగు :** మండలంలోని సప్తనదీ సంగమ ప్రాంతంలో వెలసిన ప్రాచీన శ్రీ లలితా సమేత సంగమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సహకారంతో ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామ శర్మ ఆధ్వర్యంలో చలువ పందిళ్లను బుధవారం ఏర్పాటు చేశారు. మేనెలలో సుమారు 45 డిగ్రీల వరకు వేడిమి ఉంటుందనే ఉద్దేశ్యంతో స్వామి వారి దర్శనార్థం వచ్చిన భక్తులకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు చలువ పందిళ్ళు ఏర్పాటు చేశారు. దిగువ, ఎగువ ఆలయాల వద్ద సుమారు 17 వేల అడుగుల విస్తీర?ం వరకు చలువ పందిళ్లు వేయడం విశేషం



# పశువులను తరలింపు రూటు మార్చి లోడూ పెంచి.. రాత్రి సమయంలో గోదావరి దాటిస్తున్న వైనం..

**ములుగు జిల్లా బ్యూరో : మే 7 పల్లె వెలుగు** ఏటూరునాగారం మండలంలోని పశువులను అక్రమంగా కభేళాలకు తరలించి సోమ్ము చేసుకునే అక్రమార్కులు బరి తెగిస్తున్నారు. పోలిస్ అధికారులు పట్టుకుని వారిపై కేసులు నమోదు చేసిన కేసులు మాకు షరా మూమూలే అన్నట్లుగా అదే అక్రమ వ్యాపారాన్ని యదేచ్చంగా కొనసాగిస్తూ చీకటి వ్యాపారంతో లక్షల రూపాయాలు అర్జిస్తున్నారు. రూటు మార్చి, లోడూ పెంచి పశువులను అక్రమంగా కభేళాలకు తరలిస్తూ సంభందిత శాఖ అధికారులకు చిక్కకుండా మస్కా కొడుతున్నారు. ముందుగానే ఏంచుకున్న కొత్త మార్గాల గుండా పశువులను అక్రమంగా తరలిస్తూ పోలిసులకు పట్టుబడకుండా ప్రణాళికగా చీకటి వ్యాపారం కొనసాగిస్తున్నారు. పశువులను అక్రమంగా తరలించే వారి పై పోలిస్ అధికారులు ద ృష్టి సారించడంతో తనిఖీలు లేని కొత్త మార్గాల గుండా పశువులను అక్రమంగా తరలిస్తూ అక్రమ దందాను మూడు పువ్వులు ఆరు కాయాలుగా కొనసాగిస్తున్నారు. గ్రూపులు గా ఏర్పడి పెద్ద వాహనాలకు ఒక బ ృందం, చిన్న వాహనాలకు ఒక బ ృందం అధిపత్యం వహిస్తూ పశువులను అక్రమంగా జిల్లాల సరిహద్దులను దాటిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

**రాత్రికి రాత్రే గోదావరి దాటిస్తున్న వైనం..**

వేసవి కాలం అక్రమ పశు వ్యాపారులకు కలిసోస్తుంది. తీవ్ర ఏండల కారణంగా గోదావరిలో నీటి మట్టం తగ్గుముఖం పట్టడంతో తెలంగాణ, చత్తీస్‌ఘడ్,మహరాష్ట్ర సరిహద్దు గోదావరి తీర ప్రాంతాలను స్థావరాలుగా మార్చుకుని పశువులను కాలినడకన అక్కడకి తరలిస్తున్నారు.గోదావరి తీర ప్రాంతాల స్థావరాల వద్ద నుండి కంటైనర్,డీసీఎం,అశోక్ లీ ల్యాండ్ బోలేరో వంటి వాహనాలలో నిబంధనలను ఉల్లాఘంచి పశువులను వయా..వెంకటాపురం,వాజేడు మీదుగా ఏటూరునాగారం మండలంలోని ముళ్లకట్ట బ్రిడ్జి నుంచి రొయ్యూరు, కన్నాయిగూడెం,మండలం మీదుగా ప్రయాణిస్తూ లక్ష్మిపురం వద్ద దారి మళ్లించి భూపాలపల్లి జిల్లా మార్గం ద్వారా హైదరాబాద్ కభేళాలకు తరలిస్తున్నారు. మరోక మార్గం అయిన ఏటూరునాగారం వై జంక్షన్ నుండి రామన్నగూడెం మీదుగా మంగపేట, కోమటి పల్లి, కొత్తూరు మొట్లగూడెం, కాటాపూర్ నుండి తాడ్వాయి ఊరి చివరి గల రహదారి గుండా పశువుల వాహనాలను గమ్య స్థానాలకు చెరవేస్తున్నారు.





**గ్రూపులుగా ఏర్పడి దందా..దాటించడంలో అ గ్రూపు దిట్టా..** పశువులను అక్రమంగా రవాణా చేయడంలో కంటైనర్, బోలేరో,డీసీఏం వాహనాల యజమానులు మూడు గ్రూపులు ఏర్పడి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నట్లుగా తెలిసింది. ఇటీవల పోలీసులు వరుసగా కంటైనర్, డీసీఏం వాహనాలను పట్టుకుని సీజ్లు చేయడంతో భారీ వాహనాల వ్యాపారం కాస్త తగ్గినట్లుగా సమాచారం. బోలేరో వాహనా దారుల అక్రమ పశు రవాణా నిత్యక ృతం అయింది. రోజు రాత్రులు 10 గంటల తర్వాత మొదలయ్యే అక్రమ పశు రవాణా ఉదయం 7 గంటల వరకు యదేచ్చంగా వెంకటాపురం,వాజేడు, ఏటూరునాగారం, తాడ్వాయి,పస్రా, ములుగు మీదుగా తరలుతూనే ఉండడం గమనార్హం. ఇదీలా ఉండగా పశువులను తరలిస్తున్న వాహనాలను క్షేమంగా వాటి గమ్య స్థానాలకు చేర్చడం కోసం మండలంకు చెందిన ఒక గ్రూపు కీలకంగా వ్యవహరిస్తున్నట్లు తెలిసింది. ఈ గ్రూపు బోలేరోకు 3000రూ, డీసీఏం కు 5000రూ, కంటైనర్ కు 6500రూపాయాలు వసూలు చేస్తూ వాహనాలను క్షేమంగా చెక్‌పోస్టులు దాటిస్తున్నారు. ఏవరైన ఈ గ్రూపుకు వాహన దాటింపు రుసుము కట్టకపోతే ఈ గ్రూపు కు చెందిన వ్యక్తులే పోలీసులకు సమాచారం అందేలా చేసి పశువులను దాటిస్తున్న వాహనాలను పట్టుకునేలా చేయడంలో దిట్టగా వ్యవహరిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

**కేసులు పెట్టిన అగం..అలవాటు పడిన ప్రాణం..**

పశువులను అక్రమంగా రవాణా చేసే వ్యాపారులు కేసులు పెట్టిన అగం..అలవాటు పడిన ప్రాణం అన్నట్లుగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఇటీవల తాడ్వాయి పోలీసులు ఒకసారి 5 బోలేరోలు, మరో సారి 2 బోలేరోలు పట్టుకుని పశువులను తరలిస్తున్నవారిపై కేసులు నమోదు చేశారు. అలాగే గడిచిన నాలుగు రోజుల వ్యవదిలో నూగూరు వెంకటాపురం గ్రామ సమీపంలో డీసీఏం,బోలేరో వాహనంలో పశువులను తరలిస్తుండగా అ గ్రామానికి చెందిన యువకులు వాహనాలను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించిగా పశువులను తరలిస్తున్న వారిపై అక్కడ కేసులు నమోదు అయ్యాయి. ఇంతలా పోలిస్ అధికారులు అక్రమ పశు రవాణా వ్యాపారులను పట్టుకుని వారిపై కేసులు నమోదు చేస్తున్న వీరి అక్రమ వ్యాపారం మాత్రం అగడం లేదు.. అగని అక్రమ దందా.. యదేచ్చంగా కొనసాగుతున్న పశు రవాణా వ్యాపారం పై నిరంతరం అయా మండలాల పోలిస్ అధికారులు ద ృష్టి సారిస్తున్న అక్రమ రవాణా వ్యాపారం నిత్యక ృతంగా కొనసాగుతుంది. జిల్లా ఉన్నతాదికారులు ద ృష్టి సారించి కఠిన మైన చర్యలు చేపడితేనే అక్రమ రవాణా అరికట్ట వచ్చు అని ప్రజలు అశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**ఏటూరునాగారం ఏస్సై తాజుద్దీన్.. మాట్లాడుతూ**

పశువుల అక్రమ రవాణా అరికట్టేందుకు జిల్లా ఏస్పీ శభరీష్ అదేశాల మేరకు నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ పశు రవాణా పై చేసే వారి పై ప్రత్యేక ద ృష్టి సారించం. పశువులను అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన వారి పై ఇప్పడి వరకు కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరిగింది. ఏవరైన పదే పదే అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే ఇక పైన వారి పైన మరింత కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# ప్రస్తుత రబి సాగుకు సంబంధించి జిల్లాలో 263 రైతు సేవా కేంద్రాల ద్వారా 55,983 మంది రైతులు వద్ద నుండి 5.21 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యమును కొనుగోలు

## రూ.1,200 కోట్లకు గాను రూ.1,130 కోట్లు రైతులు ఖాతాలో డబ్బులు జమ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం చీఫ్ బ్యూరో మే 7 పల్లె వెలుగు** బుధవారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలోని రైస్ మిల్లర్స్ ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో ధాన్యం సేకరణ మరియు గన్ని బ్యాగులు సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 2024- 25 సంవత్సరం రబి సాగుకు సంబంధించి జిల్లాలో 263 రైతు సేవా కేంద్రాల ద్వారా 55,983 మంది రైతులు వద్ద నుండి 5.21 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యమును కొనుగోలు చేసి రూ.1,200 కోట్లకు గాను రూ.1,130 కోట్లు రైతులు ఖాతాలో డబ్బులు జమ చేయడం జరిగిందని అన్నారు. ఇప్పటివరకు రైతుల నుండి సేకరించిన ధాన్యమునకు సంబంధించి ఈరోజుకి రూ.70 కోట్లు మాత్రమే రైతులు ఖాతాల్లో జమ చేయవలసి ఉన్నదని అన్నారు. ప్రస్తుతం రబి సాగులో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ధాన్యం సేకరణకు అనుగుణంగా మిల్లర్లకు కేటాయించిన రైతు సేవా కేంద్రాలకు గన్ని బ్యాగులు వేగవంతముగా సరఫరా చేయాలని సూచించారు. మిల్లర్స్ తీసుకున్న దాన్యము త్వరితగతిన మర పట్టించి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారికి కేటాయించిన 50 వేల మెట్రిక్ టన్నులు బియ్యాన్ని వారం రోజులో డెలివరీ చేయాలని ఆదేశించారు. దీనికి తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సివిల్ సప్లయ్ డిస్టిక్ మేనేజర్ టి.శివరామ ప్రసాద్, డీఎస్ఓ ఎన్.సరోజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సామతం శ్రీరామరాజు, సెక్రటరీ కె.శ్రీనివాస్, తాలూకా అసోసియేషన్ సంఘం ప్రతినిధులు, పాల్గొన్నారు.

# శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైల దేవస్థానం శ్రీశైలం. 7 పల్లె వెలుగు** ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర?మిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారి సేవగా) నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామ ృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

# ఎక్సైజ్ లిక్కర్ గోడౌన్లను ఆకస్మిక తనిఖీ చేసిన: జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం చీఫ్ బ్యూరో మే 7, పల్లె వెలుగు** ఏపీ ఎస్.బి.సి.ఎల్ ఎక్సైజ్ లిక్కర్ గోడౌన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి. ఉండి మండలం, మహాదేవపట్నంలో ఉన్న ఏపీ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎక్సైజ్ లిక్కర్ గోడౌన్ ను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి బుధవారం తనిఖీ చేసి గోడౌన్ లో ఉన్న స్టాక్, స్టాక్ మేనేజ్మెంట్ను పరిశీలించారు. లిక్కర్, బీరు డిమాండ్, సప్లై ఏ విధంగా ఉందని డిపో మేనేజర్ ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సి.సి కెమెరాలను పనిచేస్తున్నది, లేనిది, పరిశీలించి ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలన్నారు. లిక్కర్, బీర్ల ఆన్లైన్ ఇండెంట్, ఆన్లైన్ డిస్పాచ్, ట్రాన్స్పోర్ట్ వివరాలు పరిశీంచారు. అక్కడ పని చేస్తున్న హమాలీలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకుని అప్రమత్తంగా ఉంటూ సక్రమంగా విధులు నిర్వహించాలని డిపో సిబ్బందికి సూచించారు. తనిఖీ సమయంలో డిపో మేనేజరు ఎల్.రంగారెడ్డి, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రమేష్, స్టోర్ ఆఫీసర్ సి.సుబ్బారావు ఉన్నారు.



# ప్రభుత్వం అప్పుల బాధతో ఉన్నప్పటికీ పేదలకు సంక్షేమ ఫలాలు అమలు.







## పేదవారి కళను నెరవేర్చడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం. అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

**ములుగు జిల్లా బ్యూరో : మే 7( పల్లె వెలుగు )** రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ చిత్తశుద్ధితో అభివ ృద్ధి, సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని, పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర రెవిన్యూ, గ ృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లాలోని వాజేడు మండలం టేకులగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా, నాగారం నుండి పాయబట్ల వరకు 400 లక్షలు తో బి.టి రోడ్డు నిర్మాణ పనులు, 150 లక్షల అంచనా విలువ తో వాజేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయ భవన నిర్మాణం, ఎద్దుర్లపల్లి నుండి ముత్తారం వరకు 300 లక్ష తో బి.టి. రోడ్డు నిర్మాణం పనులను శంకుస్థాపనలు, 14 లక్షలతో నిర్మించిన బేబీ బర్త్ వెయిటింగ్ భవనము ను రాష్ట్ర రెవిన్యూ, గ ృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, భద్రాచలం శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరిష్ , ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా లతో కలిసి ప్రారంభించినారు. అనంతరం కొంగాల గ్రామం 57 మందికి , నాగారం గ్రామం 64 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు మంత్రి అందచేశారు. అనంతరం వెంకటాపురం మండలం కేంద్రం లో అంచనా విలువ 60 లక్షల నిధులతో ఉపకార్య నిర్వాహక ఇంజనీర్ (పి.ఆర్) కార్యాలయ భవన నిర్మాణ పనులకు రాష్ట్ర రెవిన్యూ, గ ృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా లతో కలిసి శంకుస్థాపన చేశారు. పాత్రపురం గ్రామంలోని రైతు వైదిక లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు మంత్రి అందచేశారు. ఈ సందరరేగా పలుచోట్ల ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో మంత్రి పొంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రంలో 8 లక్షల 19 వేల కోట్ల రూపాయల అప్పులు చేసి ప్రజలపై పెను భారం మోపిందని, ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గత పాలకులు చేసిన అప్పులు తీర్చుడంతో పాటు సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని వివరించారు. ప్రతి నిరుపేద ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందని, వాజేడు, వెంకటాపూరం మండలాలలో నిరుపేదలు ఇండ్లు నిర్మించుకోవడానికి, పలు అభివ ృద్ధి కార్యక్రమాలకు ఈరోజు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని తెలిపారు. గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేయడానికి కార్యక్రమాలను చేపట్టిన ఈ సంవత్సరం ఉగాది నుండి ధనికుడు తినే సన్నబియ్యాన్ని పేదలకు అందించాలని లక్ష్యంతో ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందజేస్తున్నామని అన్నారు. గతంలో పాలించిన దొర కాలంలో అరకొరగా ఉద్యోగ అవకాశాలు కల్పించగా నేటి ప్రజా ప్రభుత్వం పది నెలల కాలంలోనే 57 వేల 662 ఉద్యోగ అవకాశాలు కల్పించిందని, రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం భూ భారతి చట్టం తెచ్చి పేద రైతులకు చుట్టంగా మార్చిందని అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు భరోసా కల్పించాలని ఉద్దేశంతో రాజీవ్ వికాస్ పథకం కింద ఆర్థిక సహాయం చేయాలని లక్ష్యంతో అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, అర్హులైన వారందరికీ జూన్ 2వ తేదీన ఆరువేల కోట్ల రూపాయలను అందజేయడం జరుగుతుందని అన్నారు. నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులకు నూతన పరిజ్ఞానంతో విద్యను బోధించడానికి చర్యలు తీసుకోవడంతో పాటు నిరుపేదలు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద వైద్య సేవలు పొందడానికి పది లక్షల రూపాయలను పెంచడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం పేదల పట్ల సవతి తల్లి ప్రేమ కనపరిచినప్పటికీ నేటి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పేదల కన్నీళ్లను చూడచడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందని, రానున్న రోజులలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి మెరుగుపరిన అనంతరం నూతన పథకాలను అమలు చేయడం జరుగుతుందని మంత్రి ప్రజలకు వివరించారు.



# రైతు గుర్తింపు కార్డులను సద్వినియోగం చేసుకోవాలి

## మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ చారి

**నారాయణఖేడ్ మే/7/పల్లె వెలుగు** నాగల్ గిద్ద మండలం ముక్తాపూర్ లో రైతు గుర్తింపు కార్డుల ప్రక్రియ చేపడుతున్న దృశ్యం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు గుర్తింపు ప్రక్రియలు రైతులు పాల్గొని రైతు కార్డులను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ చారి బుధవారంఅన్నారు కాగా మండల పరిధిలోని ముక్తాపూర్ గ్రామంలో ఏఈఓ వినయ్ చౌహన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టారు ఇందులో భాగంగా ప్రతి రైతుకు సంబంధించిన భూమి వివరాలతో పాటు 11 నంబర్లతో యూనిక్. ఐడికార్డు కేటాయిస్తామన్నారు



# ఆర్మీ రైళ్ల కదలికలపై పాకిస్థాన్ గూఢచార వర్గాల నిఘా

దేశ భద్రతకు సంబంధించిన కీలకమైన సైనిక రైళ్ల రాకపోకల వివరాలపై పాకిస్థాన్ గూఢచార సంస్థలు ద ృష్టి సారించినట్లు సమాచారం అందడంతో భారతీయ రైల్వే శాఖ అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో, ఎలాంటి రహస్య సమాచారాన్ని అనధికార వ్యక్తులతో పంచుకోవద్దని రైల్వే బోర్డు తమ ఉద్యోగులను హెచ్చరించింది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. భారత సైనిక దళాలకు చెందిన ప్రత్యేక రైళ్ల కదలికలకు సంబంధించిన ముఖ్యమైన సమాచారాన్ని పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు సేకరించేందుకు ప్రయత్నించవచ్చని రైల్వే శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు మే 6వ తేదీన రైల్వే ఉద్యోగులందరికీ ఒక అధికారిక సలహా ప్రకటన (అడ్వైజరీ) జారీ చేసింది. ఇటువంటి సమాచారం బయటకు పొక్కితే అది జాతీయ భద్రతకు తీవ్ర ముప్పుగా పరిణమిస్తుందని ఆ ప్రకటనలో స్పష్టం చేసింది.

# ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం.







## భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు.

**ములుగు జిల్లా బ్యూరో: మే 7 ( పల్లె వెలుగు )** భద్రాచలం నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. బుధవారం వాజేడు, వెంకటాపురం మండలాలలో జరిగిన పలు కార్యక్రమాలలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలోని గ్రామాల నిరుపేద ప్రజలకు అదనంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. తన నియోజకవర్గం పరిధిలోని వాజేడు, వెంకటాపురం మండలాలలోని అన్ని గ్రామాలలో అన్ని వర్గాల నిరుపేద ప్రజలు ఉన్నారని వారందరికీ దశలవారీగా ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు.

పేదవారి సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన నిరుపేదల అందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. తాను ఎన్నికల ముందు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణ పనులను త్వరత గతిన పూర్తి చేయడానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నదని అన్నారు. వాజేడు మండలంలోని టేకులగూడెం గ్రామంలో 106 ఇల్లు మంజూరు కాగా 62 ఇండ్లు గ్రౌండ్ లెవెల్ లో ఉన్నాయని 15 ఇండ్లు గ్రౌండ్ ఇండ్లు నిర్మాణం పూర్తి కావడంతో లబ్ధిదారులకు మొదటి విడత డబ్బులు చెల్లించడం జరిగిందని వివరించారు. ఇండ్ల నిర్మాణం కోసం సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్మాణ పనులను పూర్తి చేయడానికి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం జిల్లాను ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిరుపేదలకు ఐటిడిఏ పరిధిలోని ఆదివాసి గిరిజనులకు ఇండ్ల నిర్మాణం కోసం అదనపు ఇండ్లను కేటాయించిందని అన్నారు. ఈ కార్యక్రమములలో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు,పాల్గొన్నారు.



# మల్లూరు హేమాచల శ్రీ లక్ష్మీనృసింహ స్వామి బ్రహ్మోత్సవాలు



**గురువారం నుంచి పది రోజులు నిత్య పూజలు**

**ఏర్పాట్లు పూర్తి చేసిన దేవదాయ ధర్మాదాయ శాఖ**

**బ్రహ్మోత్సవాలకు భద్రాచల దేవస్థానం " రుత్వికులు" హాజరు "**

**పట్టు వస్త్రాలు సమర్పించనున్న మంత్రి సీతక్క..**

**జిల్లా ప్రముఖులు. కలెక్టర్ జిల్లా ఎస్పీ హాజరుకానున్నారు**

**ములుగు జిల్లా బ్యూరో: మే 7(పల్లె వెలుగు** మంగపేట మండలంలోని నవనారసింహ ఆలయాల్లో ఒకటైన మండలంలోని మల్లూరు హేమాచల శ్రీలక్ష్మీనృసింహాస్వామి ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్ల బ్రహ్మోత్సవాలు మే 8 నుంచి 17 వరకు దేవాదాయ ధర్మదాయశాఖ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరగనున్నాయి. హేమాచల క్షేత్రములో మహిమాన్విత అష్టాభుజ ఉగ్ర నరసింహస్వామిగా కొలువై ఉన్న నవనారసింహునికి అమ్మవార్లకు ప్రతి ఏటా వైశాఖ శుద్ద ఏకాదశి (అభిజిత్ లగ్నం)లో వైభవంగా కళ్యాణం జరపించడం ఆనవాయితీగా వస్తుంది. పది రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాలను నిర్వహించేందుకు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయానికి చెందిన రుత్వికులు అమరవాది మురళీకృష?మాచార్యుల ఆధ్వర్యంలో యాజ్ఞికులు నిత్య పూజలు నిర్వహించనున్నారు. దేవాదాయ ధర్మదాయశాఖ ఆధ్వర్యంలో హేమాచల క్షేత్రం, ఆలయ తిరు మాడవీధులతో పాటు బ్రహ్మోత్సవ ఉత్సవాలకు సంబందించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రవణం సత్యనారాయణ, దేవాదాయ ధర్మదాయశాఖ పరకాల డివిజన్ పర్యవేక్షకులు నందనం కవిత, ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖరశర్మలు తెలిపారు.

**గుట్ట పై కశ్మీరును తలపించే చల్లదనం..** ఏడు కొండల పై కొలువైన దట్టమైన అడవులు సుందర సువిశాల ప్రదేశంలో చల్లని కశ్మీరు తలపించే హేమాచలక్షేత్రం పై మహిమాన్వితుడిగా మానవాకృతిలో ఉండే స్వామిని దర్శించుకున్న భక్తుల బాధలు, దోషాలు తొలగిపోతాయని విశ్వాసం. హేమాచల కొండలపైన నృసింహుని పాదాల చెంత నుండి నిత్యం ప్రవహించే 'చింతామణి' నీటిని సేవించిన సకల రోగ నివారణ జరుగుతుందని ప్రతీతి. గరాలేయంలో ఉగ్రనరసింహుడు, కుడి ఆదిలక్ష్మి, ఎడమ చెంచులక్ష్మీలతో పాటు క్షేత్రపాలకులైన హనుమంతుడు ఇక్కడ కొలువై ఉండడం ప్రత్యేకత. స్వామివారి నాభి నుండి కారే ద్రవం సేవిస్తే సంతానప్రాప్తి తో పాటు దీరకాలిక రోగాలు సైతం నయమవుతాయని భక్తుల నమ్మకం బుధ, శని, ఆదివారాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. నాభి చందనం కోసం దేవాదాయ ధర్మదాయ శాఖకు 5 వందలు చెల్లించి రశీదు పొందితే సంతానం కోసం వచ్చే భక్తులకు నాభి చందనం తీర్థంగా అందజేస్తారు. సంతానం లేని భక్తులు నాభి చందనం కోసం సుదూర ప్రాంతాల నుంచి వచ్చి నిత్యం వందల మంది దంపతులు ఆలయ ప్రాంగణంలో నేటికీ బారులు తీరుతున్నారు. బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి.. కార్యనిర్వాహణాధికారి శ్రవణం సత్యనారాయణ ఈ నెల 8 గురువారం నుంచి 17 వరకు పది రోజులు నిర్వహించనున్న హేమాచల శ్రీలక్ష్మీన ృసింహాస్వామి బ్రహ్మోత్సవాలకు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రవనం సత్యనారాయణ తెలిపారు. బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, చత్తీస్ ఘడ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రల నుంచి లక్షలాదిగా భక్తులు తరలి రానున్నందున భక్తుల రాకను ద ృష్టిలో పెట్టుకుని హేమాచలగుట్టపై నలుదిశల చలువ పందిర్లు, క్యూ లైన్లు, విద్యుత్ దీపాలంకరణ, తాగునీటి వసతి, వైద్య సౌకర్యం, నిత్య అన్నదానం, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 12న జరిగే స్వామి అమ్మవార్ల కల్యాణానికి మంత్రి సీతక్క పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్నట్లు ఈవో సత్యనారాయణ తెలిపారు. జిల్లా కలెక్టర్, ఏటూరునాగారం ఐటీడీఏ పీవో లతో పాటు మండల అధికారులను ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు ఈవో తెలిపారు.

**బ్రహ్మోత్సవ కార్యక్రమాలు..** మే 8న గురువారం ఉదయం 9 గంటలకు విశ్వక్సేనాపూజ, భగవత్ పుణ్యహావాచన, రక్షాబంధనం, ఉత్సవాంగ స్నపనం, అళ్వార్ల తిరుమంజనం, సాయంత్రం 6 గంటలకు 'అంకురార్పణ'. 9న శుక్రవారం ఉదయం 10 గంటలకు ద్వైత అమ్మవారి తిరుమంజనం, గరుడపఠలేఖనం, సాయంత్రం 6 'గరుడాధివాసం'. 10న, శనివారం ఉదయం 9 గంటల నుంచి అగ్ని ప్రతిష్టాపన, ధ్వజారోహణ, సుదర్శన హెూమం, ఉదయం 10 గంటలకు మూలవరులకు తైలాభిషేకం, సాయంత్రం 6 గంటల నుండి దేవతాహ్వానం, భేరి పూజా, బలిహరణ, తీర్థ ప్రసాద వినియోగం. 11న, ఆదివారం ఉదయం 8 గంటలకు చతుస్థానార్చన, సంక్షిప్త రామాయణహవనం, ఉదయం 10 గంటలకు పంచముఖ ఆంజనేయస్వామి వారి స్నపనం, సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు ఎదుర్కోలు, గరుడవాహన సేవ. 12న, సోమవారం న ృసింహ స్వామి అమ్మవార్ల ' తిరుకల్యాణమహెూత్సవం' సాయంత్రం హవనం, బలిహరణ, తీర్థ ప్రసాద వినియోగం. 13న, మంగళవారం ఉదయం 8 గంటలకు చతుస్థానార్చన, శిఖాంజనేయ స్వామి వారి స్నపనం, శ్రీలక్ష్మీసహస్రనామ స్తోత్ర పారాయణం, హవనం సాయంత్రం 7 గంటల నుంచి 'రథోత్సవం'. 14న, బుధవారం ఉదయం 8 గంటలకు చతుస్థానార్చన, శ్రీవేణుగోపాలస్వామికి అభిషేకం, శ్రీక ృష? సహస్ర స్తోత్రపారాయణ, హవనం సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు వేదాశీర్వచనం 'సదస్యం' ఊంజల్ సేవ. 15న, గురువారం ఉదయం 8 గంటలకు చతుస్థానార్చన, శ్రీ హయగ్రీవస్తోత్ర పారాయణం హవనం, ఎద్దు ముక్కు ఆంజనేయస్వామి వారి స్నపనం, సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు 'తెప్పోత్సవం, దీపోత్సవం, అశ్వవాహన సేవ. 16న, శుక్రవారం ఉదయం 8 గంటలకు చతుస్థానార్చన, 9 గంటలకు ఉత్సవమూర్తులకు అభిషేకం, 10 గంటలకు చింతామణి వద్ద 'చక్రస్నానం' సుదర్శన నారసింహ హవనం, సాయంత్రం 5 గంటలకు మహాపూరా?హుతి, ధ్వజ అవరోహణ నాఖబలి(నాగవెల్లి), ద్వాదశ ఆరాధనలు, పుష్పయాగం, నివేదన, మహాకుంభ ప్రోక్షణ, తీర్థగోష్టి, ప్రసాద వినియోగం 17న, ఉదయం 8 గంటల నుండి శ్రీరమాసహిత సత్యనారాయణస్వామి వారి స్నపనం, 10 గంటల నుండి 'వసంతోత్సవం' ఉదయం 11.30 గంటల నుండి సామూహిక రమాసమేత శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు అనంతరం అన్నప్రసాద వితరణ, గజవాహన సేనతో పది రోజుల బ్రహ్మోత్సవాలు పరి సమాప్తి.

## కొత్త రేషన్ కార్డు మరియు మార్పులు చేర్పుల కు దరఖాస్తుల స్వీకరణ: తాసిల్దార్ లక్ష్మీనరసింహం

**అమరాపురం పల్లె వెలుగు** కొత్త రేషన్ కార్డులు మరియు మార్పులు చేర్పులు కు దరఖాస్తులకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 6 అంశాలతో మార్పుచేర్పులకు అవకాశం గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు అందించవచ్చని తహసిల్దార్ లక్ష్మీనరసింహం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ కొత్త బియ్యం కార్డు, బియ్యం కార్డుల సభ్యుల జోడింపు, బియ్యం కార్డు సభ్యుల విభజన, బియ్యం కార్డు నుండి సభ్యుల తొలగింపు, బియ్యం కార్డు సరెండర్, బియ్యం కార్డులో చిరునామా మార్పు, బియ్యం కార్డులో తప్పు ఆధార్ సీడింగ్ యొక్క దిద్దుబాటు సేవలను అర్హత కలిగిన పౌరులందరూ బియ్యం కార్డు సంబంధితసేవలనుసకాలంలోసద్వినియోగంచేసుకోవాలనితాసిల్దార్లక్ష్మీనరసింహ తెలియజేశారు.



## మద్యం కుంభకోణం కేసు: హైకోర్టులో ధనుంజయ రెడ్డి తదితరులకు చుక్కెదురు

ఏపీ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ముగ్గురు ప్రముఖులు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లను రాష్ట్ర హైకోర్టు కొట్టివేసింది. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సీఎంఓ కార్యదర్శిగా పనిచేసిన ఐఏఎస్ అధికారి ధనుంజయ రెడ్డి, ఓఎస్డీగా వ్యవహరించిన కృష?మోహన్ రెడ్డి, భారతీ సిమెంట్స్ డైరెక్టర్‌గా ఉన్న గోవిందప్ప బాలాజీలు తమను అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోర్టును ఆశ్రయించారు. వారం రోజుల క్రితం వీరు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేయగా, కౌంటర్ దాఖలు చేసేందుకు ప్రభుత్వ న్యాయవాది సమయం కోరడంతో విచారణ వాయిదా పడింది. ఈ లోగా, అరెస్ట్ భయంతో వీరు సుప్రీంకోర్టును ఆశ్రయించగా, హైకోర్టులోనే తేల్చుకోవాలని, కేసును త్వరగా విచారించి తీర్పు వెలువరించాలని సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. దీంతో ఈ ఉదయం నుంచి హైకోర్టులో ఇరుపక్షాల వాదనలు జరిగాయి. ప్రాసిక్యూషన్ తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ్ లూథ్రా, సిద్ధార్థ్ అగర్వాల్ వాదనలు వినిపించగా, నిందితుల తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ దవే తదితరులు వాదించారు. ఇక, వాదనలు ముగిసిన అనంతరం, సాయంత్రం తీర్పు వెలువరించిన హైకోర్టు, ముగ్గురి ముందస్తు బెయిల్ పిటిషన్లను తిరస్కరిస్తున్నట్లు స్పష్టం చేసింది. అయితే, హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ వీరు సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశాలున్నాయని తెలుస్తోంది.

## అధికారిక లాంఛనాలతో సుగవాసి పాలకొండ్రాయుడు గారి అంత్యక్రియల నిర్వహణ

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి పల్లె వెలుగు ప్రతినిధి మే 7** రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు మరియు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాజంపేట మాజీ ఎంపీ మరియు రాయచోటి మాజీ ఎమ్మెల్యే పాలకొండ్రాయుడు అంత్యక్రియల నిర్వహణ అధికారిక లాంచనాలతో గురువారం ఉదయం 09:00 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి బుధవారం సాయంత్రం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాయచోటి మాజీ ఎమ్మెల్యే సుగువాసి పాలకొండ్రాయుడు మంగళవారం ఉదయం మరణించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆయన అంత్యక్రియలను అధికారిక లాంచనాలతో గురువారం ఉదయం నిర్వహించేందుకు కావలసిన ఏర్పాట్ల కోసం జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మరియు ఇతర అధికారులకు వివిధ సూచనలను చేసినట్లుగా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న రితిన్స్ అకాడమీ డైరెక్టర్ ప్రకాష్ గారు



**పల్లె వెలుగు /నారాయణఖేడ్** నారాయణాఖేడ్ నియోజికవర్గం నారాయణాఖేడ్ మండల్ చాప్టా ( కే ) గ్రామానికి చెందిన ర్యాకల్ విట్టల్ రెడ్డి కుమారుడి అశోక్ రెడ్డి గారి వివాహం వేడుకల్లో రితిన్స్ అకాడమీ కోచింగ్ సెంటర్ డైరక్టర్ మరియు మోటివేషన్ స్పీకర్ ప్రకాష్ గారు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వధించి శుభాకాంక్షలు తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిద్ధారెడ్డి , లెక్చరర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు మాత్రమే ఇంద్రమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

### బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మద్రాస్ శివ యాదవ్



**పల్లె వెలుగు మే 08( కల్వకుర్తి కాన్స్టెన్సీ)** వెల్దండ మండలం చెదురుపల్లి గ్రామంలో బీ ఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మద్రాస్ శివ యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంద్రమ్మ కమిటీ మెంబర్స్ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా వచ్చే ఇందిరమ్మ ఇండ్లు ఉన్నవాళ్లకే కేటాయిస్తున్నారు పేదవాళ్లను పట్టించుకోవడం లేదు స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఇండ్లు లేని పేదవాళ్లకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఈ సందర్భగా కోరారు లేనిచో చేస్తానికి ఎలక్షన్లో తగిన గుణపాఠం స్థానిక ఎలక్షన్లో తగిన గుణపాఠం చెప్తామని ఈ సందర్భగా కాంగ్రెస్ నాయకులకు విలేకరుల సమావేశంలో హెచ్చరించారు తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ మాత జయంతిఉత్సవాలు.



**బేతంచెర్ల మే 7 ( పల్లె వెలుగు .** బేతంచెర్ల పట్టణం లోగల అమ్మ వారి శాలలో బుధవారం వాసవి మాతా జయంతి సందర్భగా 72 మంది జంటలచే, హెూమం 108 కళాశాల తో మహిళలతో అమ్మవారికి అభిషేకము మరియు అమ్మవారి తులాభారం ఘనంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో పట్టణం మరియు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుండా గోపాల్, కందగడ్డల జనార్ధన్,బైసాని శేషఫణి,సుధీర్ శేషమోహన్, రాజేంద్ర,మరియు ఆర్యవైశ్యలు పాల్గొన్నారు. సాయంత్రం పురవీధుల గుండా అమ్మవారి గ్రామోత్సవం కన్నుల విందుగా కొనసాగింది.





# శ్రీరాఘవేంద్రులపట్ల సర్ థామస్ మన్రో మనోగతం



మంత్రాలయం మే07 పల్లె వెలుగు (ప్రతినిధి) జగద్గురువులు శ్రీరాఘవేంద్రుల పట్ల సర్ థామస్ మన్రో మనోగతం ఇలా ఉంది. బ్రిటిష్ వారి పాలన కొనసాగుతున్న సమయంలో ఈస్టిండియా కంపెనీ సర్వే సెటిల్ మెంటుపై అధికారి సర్ థామస్ మన్రో శ్రీరాఘవేంద్రస్వామి తనతో ప్రత్యక్షంగా మాటలాడినట్లు మన్రో తన స్వీయచరిత్రలో వ్రాసుకొన్నారు. సర్ థామస్ కథనం మేరకు మంచాల(నేటి మంత్రాలయం) అప్పట్లో మైసూరు రాష్ట్రంలోని బళ్ళారి జిల్లాలో ఉండేది. మంచాల గ్రామాన్ని ఆక్రమించకుండా ఉండేందుకు శ్రీమఠం అప్పటి పీఠాధిపతులు పరమపూజ్య శ్రీసుబోధేంద్రతీర్థులు మన్రోని కలిశారు. ఆయనకు శ్రీరాఘవేంద్రస్వామి మహిమలను వివరించారు. అయితే సర్ థామస్ మన్రో తనకు దేవుడు, సాధు సత్పురుషుపై నమ్మకం లేదని కావున తానే స్వయంగా మంచాలకు వచ్చి శ్రీరాఘవేంద్రస్వామి బృందావనాన్ని దర్శించిన తర్వాత మఠం భూములపై తన నిర?యం ప్రకటిస్తానని మన్రోపరమపూజ్య శ్రీ సుభోదేంద్రులకు తెలియజేశారు. మరుసటి రోజు మన్రో మంచాలగ్రామాన్ని సర్వే చేస్తూ తుంగభద్ర నదీతీరం వరకు చేరుకొన్నారు. అక్కడ ఏదో తెలియని భావం మన్రో మదిలో మెదలటంతో తుంగభద్ర నదిలో ముఖం, కాళ్ళు చేతులు కడిగి శ్రీమఠం వైపు బయలుదేరారు. శ్రీమఠం చేరుకోగానే మన్రో తన తలపై ఉన్న టోపిని తీసి పాదరక్షలను మఠం బయటే వదిలి లోపలికి చేరుకొని శ్రీరాఘవేంద్రుల బృందావనానికి సెల్యూట్ చేశాడు. ఆ సమయంలో బృందావనం నుంచి కాషాయాంభరధారి అయిన శ్రీరాఘవేంద్రస్వామి కళ్ళు మిరమిట్లు గొలిపే తేజస్సుతో బయటకు వచ్చి తనతో మాట్లాడిన తర్వాత మంత్రాక్షితలు ఇచ్చి యతోధర్మస్తతోజయం’ అను మంత్రాన్ని ఉపదేశించి అదృశ్యమైనట్లు మన్రో తన ఆత్మకథలో పొందుపరిచారు. వెంటనే మంచాల గ్రామాన్ని శ్రీమఠానికే శాశ్వతంగా చెందునట్లు రాయించి ఒక ప్రతిని శ్రీమఠం ప్రతినిధికి ఇచ్చి మన్రో బళ్ళారికి వెళ్ళడం జరిగింది. ఆ తర్వాత బ్రిటిష్ ప్రభుత్వం మన్రోకు ‘సర్%--% అన్న బిరుదును ప్రధానం చేసింది. మన్రో రాఘవేంద్రస్వామి మహిమను బళ్ళారి గజెట్ లో ఈ విషయాన్ని గమనించవచ్చు.

# ఘర్షణలకు కిరీటంగా మారడానికి చాలాకాలం ముందు, కాశ్మీర్ దైవత్వంతో రూపు దిద్దుకున్న పవిత్ర భూమి.




మంత్రాలయం మే 07 పల్లె వెలుగు (ప్రతినిధి) ఈలోయ ఒకప్పుడు సరస్సు క్రింద మునిగి ఉండేది. నీలమత పురాణం (కల్హణుడు రాజతరంగిణి రచనలో ఇచ్చిన చారిత్రక అంశాలనుసేకరించిన పుస్తకాల జాబితా వల్ల అందరి దృష్టికి వచ్చింది.) ప్రకారం, కాశ్మీర్ ఒకప్పుడు సతీసర్ అనే విశాలమైన సరస్సు, పవిత్ర జలాలతో కప్పబడిన భూమి. జలోదవే అనే రాక్షసుడు లోపల నివసించి, సమీపంలో నివసించే వారందరినీ భయ భ్రాంతులకు గురిచేసేవాడు. అనేక గోత్రాలకు మూల పురుషుడు అయిన కశ్యప మహర్షి తీవ్రమైన తపస్సు చేసి,విష?వు మరియు దేవతల సహాయంతో, అతను సరస్సులోని నీటిని లేకుండా చేసి, అందులో రాక్షసుడిని నాశనం చేసి భూమిని విముక్తి చేశాడు. ఒకప్పుడు నివాస యోగ్యం కాని ఆ లోయ ఇప్పుడు అభివృద్ధి చెందింది. కశ్యపుడు బ్రాహ్మణులను మరియు ఎళీళీషులను అక్కడ స్థిరపడమని ఆహ్వానించాడు. అందుకే కాశ్మీర్ కేవలం ఒక భూమిముక్క కాదు – అది కశ్యప-మిరా – ఎళీళీషి కశ్యపుడి సరస్సు. కాశ్మీర్ అనే పేరు “కా” (నీరు) మరియు “షిమీర” (ఎండిపోవడం) నుండి ఉదవేంచిందని నమ్ముతారు, ఇది కశ్యప రుషి దయతో నివాసయోగ్యంగా మారిన ఎండిపోయిన సరస్సును సూచిస్తుంది. ఇది పురాణం కాదు. ఇది కాలక్రమేణా ప్రతిధ్వనించే సనాతన ధర్మం యొక్క ఆత్మ. కాశ్మీరీ పండితులు తమ పూర్వీకులను ఈ గొప్ప ఎళీళీషితో అనుసంధానిస్తారు. దేవాలయాలు, గ్రంథాలు మరియు మౌఖిక సంప్రదాయాలు నేటికీ ఈ పవిత్ర సంబంధాన్ని సమర్థిస్తాయి. కశ్యప్ ఎళీళీషి వారసత్వం లోయలోని ప్రతి మూలలోనూ చెక్కబడి ఉంది. కాశ్మీర్ మనది అని వారు చెప్పినప్పుడు, అది కేవలం భౌగోళిక శాస్త్రం గురించి కాదు ధర్మం గురించి, చరిత్ర గురించి. ఇది ఒక ఎళీళీషి శాంతి దర్శనంతో ప్రారంభమైన పవిత్ర బంధం గురించి. ఆ సరస్సును సతీసార్ అని పిలిచేవారు – సతీ దేవి పేరు పెట్టారు. కానీ అది ప్రశాంతంగా లేదు. జలోదవే అనే భయంకరమైన రాక్షసుడు దాని లోతులను పాలించాడు. అతన్ని నీటిలో చంపలేకపోయాడు మరియు అతని పాలన భూమిని నివాసయోగ్యంగా మార్చింది. ఈ దైవిక చర్య నుండి, కాశ్మీర్ ఉదవేంచింది. ఇది కేవలం భూమి కాదు. ఇది చీకటి నుండి తిరిగి పొందిన ధర్మం. నీలమాత పురాణంలో నమోదు చేయబడినట్లుగా, ఇది కాశ్మీర్ యొక్క పవిత్ర మూలం. ఎవరూ మర్చిపోవద్దు:- ఇది ఎళీళీషి కశ్యపుని తపోభూమి.

# ఆలయాలన్నీ ఆగమ శాస్త్ర పద్ధతులపై నిర్మించ బడతాయి.



మంత్రాలయం మే07 పల్లె వెలుగు (ప్రతినిధి) వైష?వ ఆలయాలన్నీ పాంచరాత్ర, వైఖానస ఆగమ శాస్త్ర ప్రాతిపదికపై, శైవ ఆలయాలన్నీ శైవాగమ పద్ధతులపై, అమ్మవారి ఆలయాలు శక్తి సంప్రదాయం పై ఆధారపడి నిర్మిస్తారు. ఆలయాలు, శిల్పాలు ఎక్కువగా “కశ్యప శిల్ప శాస్త్రం” సూత్రాల పై ఆధారపడి ఉంటాయి. ఆలయాలన్నీ ఆగమవాస్తు రీతుల పై నిర్మించాలి. గృహ వాస్తుని ఆలయాలకు వర్తింప జేయకూడదు. అయితే ఇప్పటి వాస్తును ప్రఖ్యాతి పొందిన కొన్ని పురాతన ఆలయాల్లో మనం గమనించ వచ్చు. ఆలయ, శిఖర, ధ్వజ స్తంభ, గరాలేయ, అంతరాలయ, బలి పీఠాల విషయాల్లో పూర్తి ఆగమ వాస్తుని పాటిస్తూ, అనుబంధ నిర్మాణాల్లో నేటి వాస్తుని మన పూర్వీకులు ఆ రోజుల్లోనే కొన్ని ముఖ్యమైన ప్రసిద్ధ ఆలయాల్లో ఆచరించారు. “మయమతం, సమరాంగణ సూత్రధార, అపరాజిత పృఛ” మొదలైన వాస్తు గ్రంధాలు నేడు మనం ఆచరిస్తున్న వాస్తుకిఆధారాలు. ఈగ్రంధాల వాస్తు నియామాల ఆధారంగానే నేటి వాస్తు రూపుదిద్దుకుంది. అయితే కాలక్రమేణా ఈ నియమాల్లో ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ గ్రంధాల నియమాలలో కొన్నింటిని నేటి కాలంలో విస్మరించినప్పటికీ, మౌలికంగా ఈ గ్రంధాల పునాది పైనే నేటి వాస్తు కొన్నింటిని యధాతథంగా స్వీకరించి, మరికొన్నింటిని మార్పులు చేసుకొని, ఇంకొన్నింటిని విస్మరించి, కొంత రూపాంతరం చెంది కొనసాగుతుంది. ఈగ్రంధాలలో చెప్పబడ్డ వాస్తు సూత్రాలను ఆలయ అనుబంధ నిర్మాణాలలో పాటించ బడినవి అని చెప్పవచ్చు. ఆలయాల చుట్టూ నిర్మించే రహదారులు, పుష్కరిణిలు, కోశాగారాలు, రథశాలలు మొదలగు నిర్మాణాల విషయంలో పైన ఉదహరింప బడిన గ్రంథాలలో చెప్పబడ్డ వాస్తు సూత్రాలను అప్పటి కాలమాన పరిస్థితుల ప్రకారం పాటించబడినవి అని చెప్పవచ్చు. వీటిని మనం చూసినప్పుడు ఇప్పటి వాస్తు లాగే ఉందనిపిస్తుంది. ఈ అనుబంధ నిర్మాణాల్లోనే ఇప్పుడున్న వాస్తుతో సంబంధం ఉందనిపిస్తుంది. ఆలయాల్లో దిక్పతులకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఎక్కువ శాతం దేవాలయాలుఉత్తరంకు అంటే దిక్సూచికి ఇచ్చేవారు. కొన్ని ఆలయాలు కొద్దిగా ఈశాన్యానికి ఇచ్చేవారు. ఈరెండింటిని మనం ఇప్పుడు ఉన్న ప్రాచీన ఆలయాల్లో గమనించవచ్చు. నేటి వాస్తు లో కూడా ఏ మాత్రం అవకాశం ఉన్నా ఉత్తరానికే ఇవ్వడానికి ఎక్కువ మంది ప్రయత్నిస్తారు. స్థలాభావం వల్ల కుదరక పోతే కొంచెం ఈశాన్యానికి లేదా రహదారిని బేస్ గా తీసుకొని ఇస్తూ ఉంటారు. ఇక్కడే మనకు పూర్వ ఆలయాల వాస్తుకు నేటి వాస్తుకు సామీప్యం ఉంది. గృహవాస్తుతో ఆలయాలను అంచనా వేయకూడదు, పోల్చకూడదు. కానీ ఇప్పటి వాస్తు రీతులు మన ప్రాచీన భారత దేశంలో నిర్మించిన అనేక అదుతే ఆలయాల్లో గమనించవచ్చు. గరాలేయం, ధ్వజస్తంభం మొదలైన విషయాల్లో ప్రాచీన ఆగమ రీతుల పై ఆధారపడి నిర్మించినా, దేవాలయ అనుబంధ నిర్మాణాల్లో నేటి వాస్తును మనం గమనించవచ్చు. అంటే అనుబంధ నిర్మాణాల్లో ఉపయోగించిన వాస్తులోని చాలా అంశాలు నేటి వరకు అమలు చేయబడుతూ ఉన్నాయని చెప్పవచ్చు. ఏనిర్మాణానికైనా 4 వైపులా రహదారులు ఉండడం శ్రేష్టమని వాస్తు శాస్త్రం చెప్తుంది. 4 వైపులా రోడ్స్ ఉన్న గృహస్తులకు అధికారం వస్తుందని, సంఘంలో బరువు బాధ్యతలతో పాటు పేరు ప్రతిష్ట లు ఉంటాయని, నైసర్గిక వాస్తు దోషాలు గృహానికి తగలవని వాస్తు చెప్తుంది. ఇదే సూత్రాన్ని మన ఆలయాలకు మన ఎళీళీషులు ఆ కాలంలోనే వర్తింపజేశారు. చాలా ఆలయాలకు 4 ప్రక్కల రహదారులు తీసి నిర్మించారు. తరువాతి కాలంలో క్రమంగా రాజ ప్రసాదాలకు వర్తింపజేసి అనేక రాజసౌధాలు నిర్మించారు. ఇప్పుడు కూడా సంపన్నుల గృహాలకు ఈవిధంగా 4 ప్రక్కల రహదారులు ఇవ్వడం మనం గమనించవచ్చు. ఈ విధంగా 4 ప్రక్కల రోడ్లు తీసే పద్ధతి ఆలయనిర్మాణాలతో ప్రారంభం అయినదని చెప్పవచ్చు. ఇప్పటికి ఇదే పద్ధతిని చాలామంది పాటిస్తూ ఉన్నారు. ఈ విషయంలో ప్రాచీన ఆలయవాస్తుకి నేటి వాస్తుకి దగ్గర సంబంధం ఉందని చెప్పవచ్చు. తిరుమల శ్రీవారి ఆలయానికి 4 ప్రక్కలా వీధులు ఉన్నాయి. వీటినే మనం మాడవీధులు అని వ్యవహరిస్తున్నాం. శ్రీవారి ఆలయం జగద్విఖ్యాతి పొందడానికి ఈ మాడ వీధుల నిర్మాణం ఒక కారణం. దేవాలయ వాస్తులో ద్వారాలన్నీ ఆలయానికి మధ్యలో అమర్చుతారు. ఇదే పద్ధతిని ఈ మధ్య వరకు పాటించారు. గృహానికి సింహ ద్వారం మధ్యలోపెట్టేవారు. ఇప్పుడు కొద్దిమంది ఈపద్ధతి పాటిస్తున్నారు. నవీన వాస్తులో వచ్చిన ఆధునిక పరిశోధన పై ఆధారపడి ఉచ్చస్థానాలలో ద్వారాలు అమర్చుతున్నారు. ఆలయ వాస్తు నేటి వాస్తులో ఈద్వార అమరిక దగ్గర తన సంబంధాన్ని కొంత వరకు కోల్పోయింది. ఈశాన్యం దేవతా స్థానమని నవగ్రహాలను గరాలేయం బయట ఈశాన్యంలో ప్రతిష్టించేవారు. నేటి వాస్తు కూడా ఈశాన్యం దేవతా స్థానమని భావిస్తూ పూజ మందిరాలను, పూజ గదులను నిర్మిస్తున్నారు. ఈశాన్యం పల్లం ఉంటే మంచిదని, అది జలస్థానమని భావించి చాలా ఆలయాల్లో ఈశాన్యంలో పుష్కరిణి నిర్మించేవారు. మనం గమనిస్తే తిరుమల శ్రీవారి ఆలయానికి ఈశాన్యంలో సుమారు 1.5 ఎకరా లో స్వామి పుష్కరిణి ఉంది. ఇది స్వామి వారి ఆలయ వైభవాన్ని మరింత పెంచిందని విజ్ఞుల అభిప్రాయం. అదుతేమైన, ప్రసిద్ధిపొందిన కొన్ని పూర్వ ఆలయాలకు పడమర, పడమర వాయవ్యంలలో పుష్కరిణి స్థానాలున్నాయి. 50, 60 సంవత్సరాల క్రింద నిర్మించిన గృహాల్లో పడమర వాయవ్యంలో బావులు ఉండేవి. ఇప్పుడు అందరూ ఈశాన్యం లోనే బావులు, బోరులు వేయిస్తున్నారు.



ప్రాచీన ఆలయ వాస్తుకి నేటి వాస్తుకి ఈవిషయంలో కొంత సంబంధం ఉందనిచెప్పవచ్చు. ఈశాన్యం, ఉత్తర స్థానాలు ధనస్థానాలని, కుబేర స్థానమని హుండీలు, కానుకలు సమర్పించే స్థలాలు ఈశాన్యం, ఉత్తరాల్లో అమర్చేవారు. మనం గమనిస్తే తిరుమల శ్రీవారి ఆలయం హుండీ స్వామికి ఈశాన్యంలో ఉంది. శ్రీశైలంలో కూడా ఇదే విధంగా ఈశాన్యంలో ఉంది. సింహాచలంలో ఉత్తరాన ఉంది. నేటి వాస్తు కూడా ఈశాన్యం, ఉత్తరం ధన స్థానము అని భావించి ఎటువంటి వాస్తు దోషం లేకుండా జాగ్రత్త వహిస్తున్నాము. ఉత్తరం వైపు నేడు మనం బీరువాలు పెడుతున్నాం. ఈవిధంగా ఎన్నో ప్రాచీన అదుతే ఆలయాలు ఆగమరీతులను గరాలేయ, అంత్రాలయ, ధ్వజ స్తంభ, బలిపీఠ విషయాలలో పాటిస్తూ, మయమతం, సమరాంగణ సూత్రధార వంటి గ్రంధాలలో చెప్ప బడ్డ వాస్తుని ఆలయ అనుబంధ నిర్మాణాల్లో పాటించారు. ఈ విధంగా నిర్మించబడ్డ ఆలయాలే ఎంతో పురోగతిని అభివృద్ధిని పొందాయి. నేటి నవీన వాస్తు కూడా మయమతం వంటి గ్రంధాలలో చెప్పబడ్డ వాస్తుని ఆధారంగా తీసుకొని అనేక పరిశోధనల ఫలితాలను జోడించి, పాతవాటిని కొన్నింటిని మార్చి, కొన్నింటిని వదిలివేసి అమలు చేయడం జరుగుతోంది. ఇక్కడే నేటివాస్తుకి ప్రసిద్ధిపొందిన కొన్ని పూర్వ ఆలయాలలో ఉన్న వాస్తుకి సంబంధం ఉన్నట్లుగా ఉంది. ఇప్పుడు కూడా ఆలయాలను ఆగమ శాస్త్రం ప్రాతిపదిపై నిర్మిస్తున్నారు. ఆలయముఖ్య నిర్మాణాలలో ఆగమశాస్త్ర పద్దతులను పాటిస్తూ, కొన్ని అనుబంధ నిర్మాణాలలో ఇప్పుడున్న వాస్తును పాటిస్తున్నారు.



## శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ అవ్వ శ్రీ శ్రీ శ్రీ మారెమ్మ అవ్వ దేవర ఉత్సాహాల్లో, ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి,



నందవరం పల్లె వెలుగు మే 7 ఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరం మండలం కనకవీడు గ్రామంలో శ్రీశ్రీశ్రీ పెద్దమ్మవ్వ మరియు మారెమ్మ అవ్వ దేవర ఉత్సవాల్లో, అలాగే నందవరం మండలం నాగలదిన్నె గ్రామంలో 49 ఏళ్ల తర్వాత నిర్వహించిన ఊరి దేవరలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందరరేగా అమ్మవార్లకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి ఆశీస్సులు తీసుకున్నారు. అంతకుముందు జాతరకు ఉత్సవాలకు విచ్చేసిన ఎమ్మెల్యే కి స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి యూనిట్ ఇన్చార్జి డబ్బా ఈరన్న, హనుమంతు, ఈరన్న, మోజేష్, డీలర్ దుబ్బన్న , మాన్దొడ్డి ఈరన్న ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఉరి వేసుకుని వ్యక్తి మృతి

అమరాపురం పల్లె వెలుగు మే 07: మండల పరిధిలోనికి కెంకెర గ్రామంలో హనుమంతరాయప్ప (45) అను వ్యక్తి ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మడకశిర నియోజకవర్గ పరిధిలోని రోళ్ళ మండలం సోమగట్ట గ్రామానికి చెందిన వాసి అతను అమరాపురం మండలం కెంకెర గ్రామములో పెళ్లి చేసుకుని భార్య పిల్లలతో పాటు అక్కడే ఉంటూ గత రెండు సంవత్సరాల నుండి టీబీ వ్యాధితో బాధపడుతూ దానికి తోడుగా తాగుడుకు బానిసై దానివల్ల అనారోగ్యం పాలై జీవితం మీద విరక్తి చెంది చనిపోవాలని ఉద్దేశంతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఇషాఖ్ బాషా తెలిపారు.

## వ్యవసాయ పరికరాల పంపిణీ

అమరాపురం పల్లె వెలుగు మే 07: మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ కార్యాలయం నందు వ్యవసాయ అధికారి మంజునాథ్ గతంలో వ్యవసాయ పరికరాలకు డబ్బులు కట్టిన రైతులకు ప్రేయర్లను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ మండలంలోని డబ్బు కట్టిన రైతులకు 26 హెచ్టిపి స్ప్రేయర్లు రావడం జరిగిందని లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి అమర్నాథ్, రైతు సేవ కేంద్రాల అధికారులు రంగనాథ్ పవిత్ర మహాలక్ష్మి మరియు రైతులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల దరి చేరని కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు రుణాల ఎంపికలో దివ్యాంగుల 5% వాట ఏది రాష్ట డిఈఎఫ్ అధ్యక్షుల బి సి నాగరాజు




ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 7 కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో రాష్ట్ర “దివ్యాంగుల సాధికారత ఫోరం”(డిఈఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు బి సి నాగరాజు పత్రికా ముఖంగా మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో వచ్చిన వివిధ బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మొదలైన కార్పొరేషన్ రుణాలు ఎంపికలో దివ్యాంగులను విస్మరించారని, జిల్లా “ప్రభుత్వ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ” ఎడి రుయిస్ ఫాతీమ మేడం దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లడం జరిగిందని, దీనిపై వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని అమె హామీ ఇచ్చారని తెలిపారు, ముఖ్యంగా గతంలో కలెక్టర్ మరియు ఉన్నతాధికారులు 2016 – వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం ప్రతి సంక్షేమాభివృద్ధి, సబ్సిడీ, రాయితీ పథకాలలో దివ్యాంగులకున్న 5% రిజర్వేషన్ ను పటిష్టంగా అమలు చేయాలని తగిన సర్క్యులర్ జారీ చేసినప్పటికీ ఈ వివిధ కార్పొరేషన్ ల సబ్సిడీ రుణాల ఎంపికలో స్థానిక మున్సిపల్ ఎంపిడిఓ కార్యాలయ అలాగే బ్యాంకింగ్ అధికారులు దివ్యాంగుల రిజర్వేషన్లను అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, ఇక్కడ రాజకీయ పార్టీల కనుసన్నల్లో ఈ అధికారులు మెలుగుతూ దివ్యాంగుల సంక్షేమ సాధికారతను కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, కావున ఇకనైనా ఈ అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున అందోళన వ్యక్తం చేస్తామని, కోర్టు ను కూడా ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డిఈఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆదోని కమతం వెంకటేశ్, నందికోట్కూర్ కన్వీనర్ చంద్ర, కార్యకర్తలు చెన్నయ్య, కేషన్న పాల్గొన్నారు.



# కర్రెగుట్ట అడవుల్లో భద్రతా బలగాలు చేతుల్లో అధునాతన తుపాకీ



## దేశ బార్డర్లో ఉండాల్సిన తుపాకీ హెచ్ఎంజి కర్రెగుట్టలో ప్రత్యక్ష దేశ రక్షణ కోసం వాడవలసిన తుపాకి హెచ్ఎంజిని నక్సలైట్ల ఎరివేతకు వాడాల్సిన పరిస్థితి వచ్చింది.

ములుగు జిల్లా బ్యూరో : మే 7 (పల్లె వెలుగు తెలంగాణా–ఛత్తీస్ గఢ్ సరిహద్దుల్లోని 'ఆపరేషన్ కర్రెగుట్ట'ల్లో భద్రతా బలగాలు బుధవారం భారీ విజయాన్ని సాధించాయి. దాదాపు డెబ్బయి కిలోమీటర్ల విస్తీర?ంలో గల కర్రెగుట్ట అడవులను గడచిన పదహారు రోజులుగా సుమారు 20 వేల మంది భద్రతా బలగాలు మావోయిస్టులే టార్గెట్ గా జల్లెడ పడుతున్న సంగతి తెలిసిందే. కర్రెగుట్టల్లోని రెండు గుట్టలను ఇప్పటికే తమ స్వాధీనంలోకి తెచ్చుకున్న భద్రతా బలగాలు బుధవారం భారీ ఆపరేషన్ ను నిర్వహించాయి. ఈ ఉదయం కర్రెగుట్టల్లో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు జరిగిన ఎదురు కాల్పుల్లో 25 మంది నక్సలైట్లు మరణించినట్లు తెలుస్తోంది. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశాలున్నట్లు కూడా సమాచారం అందుతోంది. వచ్చే మార్చి నెలాఖరుకల్లా నక్సల్స్ రహిత దేశంగా మారుస్తామని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా సందరాసేసారం పునరుదాటిస్తున్నారు. ఈ పరిణామాల్లోనే నక్సల్స్ తో శాంతి చర్చలు జరపాలనే డిమాండ్లను కేంద్ర ప్రభుత్వంలోని ముఖ్యులతోపాటు ఛత్తీస్ గఢ్ ప్రభుత్వ పెద్దలు కూడా తోసిపుచ్చుతున్నారు. కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ఛత్తీస్ గఢ్ సీఎం విష?దేవ్ సాయి, అక్కడి హెూం మంత్రి విజయ్ శర్మలు శాంతి చర్చల ప్రసక్తే లేదని తేల్చి చెప్పిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కర్రెగుట్టల్లో బుధవారం జరిగిన ఎన్కౌంటర్ లో 25 మందికి పైగా నక్సలైట్లు మరణించినట్లు వార్తలందుతున్నాయి. ఛత్తీస్ గఢ్ లో నక్సల్స్ వేట సాగిస్తున్న భద్రతా బలగాల్లో అనేక విభాగాల పోలీసులు ఉన్నారు. రాష్ట్ర బలగాలతోపాటు కేంద్ర బలగాలు కూడా నక్సల్స్ వేటలో పాల్గొంటున్నాయి. ముఖ్యంగా డి ఆర్ జి , సిఆర్పిఎఫ్ , కోబ్రా, ఎస్ టి ఎఫ్ తదితర విభాగాలకు చెందిన పోలీసులు అత్యంత శ్రమకోర్చి కర్రెగుట్టలను జల్లెడ పడుతున్నాయి. అయితే కర్రెగుట్టల్లో నక్సల్స్ ఆపరేషన్ నిర్వహిస్తున్న భద్రతా బలగాల చేతుల్లో కనిపించి ఓ అధునాతన ఆయుధం ఇప్పుడు చర్చనీయాంశంగా మారడం గమనార్హం. కర్రెగుట్టల ద ృశ్యాలుగా ప్రాచుర్యంలోకి వచ్చిన ఓ వీడియోలోని అధునాతన ఆయుధం ఆసక్తికర చర్చకు దారి తీయడం విశేషం.

**కర్రెగుట్ట అడవుల్లో భద్రతా బలగాలు** నక్సల్స్ కోసం కూంబింగ్ జరిపే బలగాలు సాధారణంగా ఎస్ఎల్ఆర్ (సెల్ఫ్ లోడింగ్ రైఫిల్), ఏకే–47 వంటి బహుళ ప్రాచుర్యం పొందిన ఆయుధాలను ఎక్కువగా వినియోగిస్తుంటారు. అవసరాన్ని బట్టి గ్రెనేడ్లు, మోర్టార్ లాంఛర్ల వంటి ఆయుధ సంపత్తిని కూడా వినియోగిస్తుంటారు. అత్యంత అరుదుగా ఎల్ ఎం జి (లైట్ మెషీన్ గన్)లను వాడుతుంటారు. కానీ తాజాగా కర్రెగుట్టల విజువల్ గా వివిధ న్యూస్ ఛానళ్లలో కనిపించిన ఓ వీడియోలో అడవుల్లో తూటాల వర్షం కురిపిస్తున్న హెచ్ఎంజి (హెవీ మెషీన్ గన్) కనిపించడం గమనార్హం. ఎస్ ఎల్ ఆర్ లో 20, ఏకే –47లో 30 వరకు మాత్రమే తుపాకీ తూటాలు ఉంటాయి. మ్యాగ్జిన్ల ద్వారా మాత్రమే ఆయా ఆయుధాల్లో తూటాలను నింపి వినియోగిస్తుంటారు. కర్రెగుట్టల విజువల్ లోని కనిపించిన అధునాతన తుపాకీ అరుదుగా వాడే ఎల్ ఎం జి ఆయుధ వినియోగానికి ట్రైపాడ్ తరహాలో స్టాండును



వినియోగిస్తుంటారు. అత్యంత బరువైన ( హెచ్ ఎం జి ) ఆయుధ వినియోగానికి భారీ స్టాండ్ నే వాడుతుంటారు. హెచ్ఎంజి ఆయుధాన్ని తూటాలతో కూడిన 'బెల్ట్'ను సెట్ చేసి వాడుతుంటారు. ఈ తరహా తూటాల బెల్టులో 235 తుపాకీ గుళ్లు అమర్చి ఉంటాయి. హెచ్ఎంజి కి బెల్టును బిగించి ట్రిగ్గర్ నొక్కితే వరుసగా 235 తూటాలు అయిపోయే వరకు ఎదుటివారిపై తుపాకీ గుళ్లవర్షం కురిపించవచ్చు. ఇటువంటి అధునాతన ఆయుధాలను సాధారణంగా దేశ సరిహద్దుల్లోని భద్రతా బలగాలు మాత్రమే వినియోగిస్తారని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. ఛత్తీస్ గఢ్ అడవుల్లో మావోయిస్టుల వేట కోసం హెచ్ఎంజి వంటి అధునాతన ఆయుధాలను సిఆర్పిఎఫ్ బలగాలు మాత్రమే వాడే అవకాశం ఉందని, స్థానిక బలగాల వద్ద హెచ్ఎంజి వంటి ఆయుధాలు ఉండవని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. కర్రెగుట్ట అడవుల్లో తిష్టవేసిన మావోయిస్టుల జాడను కనిపెట్టేందుకు పైన డ్రోన్లు సంచరిస్తుండగా, భద్రతా బలగాల చేతుల్లోని హెచ్ఎంజి వంటి అధునాతన ఆయుధాలు తుపాకీ తూటాల వర్షాన్ని కురిపిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక రాత్రి వేళల్లోనూ స్పష్టంగా కనిపించే లేటెస్ట్ టెక్నాలజీ బైనాక్యులర్స్ గురించి కొత్తగా చెప్పాల్సిందేమీ లేదు. ఈ పరిణామాల్లో కర్రెగుట్టల్లో ఉన్నట్లు భావిస్తున్న మావోయిస్టుల వేటలో భద్రతా బలగాలదే పైచేయిగా విప్లవ కార్యకలాపాల పరిశీలకులు సైతం అంగీకరిస్తున్నారు.

# తెలంగాణ అలర్ట్!ప్రతి పౌరుడు భారత సైనికులకు అండగా సంఘీభావంగా, ఐక్యంగా నిలబడాలి: సీఎం రేవంత్ రెడ్డి





హైదరాబాద్ సచివాలయం టుడే: మే 7 పల్లె వెలుగు దేశ భద్రతా బలగాలు ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన నేపథ్యంలో తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్మీ, పోలీసు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇతర అత్యవసర విభాగాలతో తాజా పరిణామాలను సమీక్షించిన ముఖ్యమంత్రి ఇలాంటి సందర్భాల్లో తీసుకోవలసిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. భారత సైనిక బలగాలకు సంఘీభావంగా, అండగా ఉన్నామని సందేశం ఇవ్వడానికి తెలంగాణ ప్రజల తరపున గురువారం సాయంత్రం 6 గంటలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి నెక్లెస్ రోడ్డు వరకు ర్యాలీ చేపట్టాలని నిర?యించారు. "తీవ్రవాద వ్యతిరేక పోరాటాలకు సంఘీభావ ప్రకటన" గా ఈ ర్యాలీ కొనసాగుతుందని తెలిపారు. ఇలాంటి సమయాల్లో రాజకీయాలకు, పార్టీలకు సంబంధించిన వివాదాలకు తావులేదని చెప్పారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనడానికి సర్వసన్నద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆయా విభాగాలకు స్పష్టంగా పలు ఆదేశాలిచ్చారు. మంత్రులు, అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండాలన్నారు. అత్యవసర సర్వీసులు అందించే విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సెలవులు రద్దు చేయాలని, ఉద్యోగులంతా అందుబాటులో ఉండాలని, విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలన్నారు. వైద్యం, పౌరసరఫరాలు, విద్యుత్ వంటి అత్యవసర సేవల విభాగాలన్నీ 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని, పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచారం కోసం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. పరిస్థితిని ఆసరాగా చేసుకుని సోషల్ మీడియాలో రెచ్చగొట్టే ప్రకటనలు చేసే వారి పట్ల పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలని, సైబర్ సెక్యూరిటీ విభాగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ముఖ్యంగా తప్పుడు సమాచారం వ్యాప్తి జరక్కుండా ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వారిపైన కఠినంగా వ్యవహరించాలని, ఫేక్ న్యూస్‌ను, పుకార్ల వ్యాప్తిని అరికట్టడానికి ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని చెప్పారు. రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకి అనుసంధానం చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు సున్నిత ప్రాంతాల్లో 24 గంటలు అప్రమత్తంగా ఉండటంతో పాటు భద్రతను పెంచాలన్నారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన సందర్భంగా పీస్ కమిటీలతో సమావేశం కావాలని చెప్పారు. పాత నేరస్తులు, ఇతర నేర చరిత్ర కలిగిన వారిపట్ల పోలీసులు అప్రమత్తంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అంతకు ముందు తెలంగాణ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు. నగరంలో నిరంతరం నిఘా కొనసాగించడంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి సాగుతున్న పర్యవేక్షణ తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేయడంతో పాటు నిరంతర పర్యవేక్షణ ఉండాలని చెప్పారు. అదేవిధంగా భారత సాయుధ బలగాలు నిర్వహించిన ఆపరేషన్ సిందూర్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి సంపూర? మద్దతు ప్రకటించారు. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)లోని ఉగ్రవాద కేంద్రాలపై భారత సైన్యం నిర్వహించిన నిర్దేశిత దాడులు దేశ ప్రజలందరినీ గర్వపడేలా చేశాయని పేర్కొన్నారు. ఈ సమయంలో ప్రతి పౌరుడు భారత సైనికులకు అండగా సంఘీభావంగా, ఐక్యంగా నిలబడాలని కోరారు. "ఒక భారతీయ పౌరుడిగా, నేను ముందుగా మన సాయుధ దళాలకు బలంగా అండగా నిలుస్తున్నాను. ఉగ్రవాద నిర్మూలన కోసం భారత సైన్యం చేపట్టిన ఈ ధైర్యవంతమైన చర్య దేశ భద్రతకు నిదర్శనం. ఈ దాడులు మన సైన్యం సామర్థ్యం, ధైర్యాన్ని ప్రపంచానికి స్పష్టంగా చాటాయి. మనమంతా ఒకే గొంతుకై, ఒకే స్వరం వినిపిద్దాం జై హింద్!" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం దాడితో బిజెపి పార్టీ ఆనంద ఉత్సవాలు

**ఆపరేషన్ సింధూర్ పేరు తో జరిగిన దాడితో ప్రారంభమై**

**పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం దాడి....**

**పాకిస్తాన్ లోని 9 ఉగ్రవాద స్థావరాలపై భారత్ ఆర్మీ దాడి**

**దాడిలో 100కు పైగా పాకిస్తాన్ ఉగ్రవాదులు మరణం.**

**పాకిస్తాన్ ఉగ్రముకులారా ఖబర్దార్ ఖబర్దార్**

**అంటూ టపాసులు కలిశారు**

**బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం....**

ములుగు జిల్లా బ్యూరో : మే 7 (పల్లె వెలుగు ) ఈరోజు భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీలమంతుల రవీంద్ర చారి గారి ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో భారత ఆర్మీ పాకిస్తాన్ టెర్రరిస్టుల స్థావరాలపై దాడి ఏదైతే కాశ్మీర్ పెహెల్గాం లో భారత మహిళల నుదుట సింధూరాన్ని తూడ్చేసిన ఉగ్రవాదులకు ధీటుగా సమాధానం ఇచ్చేందుకు జరిగిన సంఘటనకు ప్రతీక గా ఆపరేషన్ సింధూర్ అనే పేరు తో ఉగ్రవాదులపై దాడి చేసిన సందర్భంగా సంబరాలు ములుగు జిల్లా కేంద్రంలో భారతదేశ మూడు రంగుల జెండా పట్టుకుని పార్టీలకు అతీతంగా ర్యాలీ నిర్వహించి టపాకాసులు ఆనందంతో పేల్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం గారు మాట్లాడుతూ గత 14 రోజుల క్రితం కాశ్మీర్ పెహెల్గాం దాడిలో హిందువులను కిరాతకంగా భారత మహిళలల సింధూరం చెరిపి వేసి అమాయకుల 26 మంది కాల్చిన పాకిస్థాన్ ఉగ్రవాదులపై ఈరోజు భారత త్రివిధ దళాలు సమన్వయంతో ఆపరేషన్ సింధూరంతో పేరున పాకిస్తాన్ 9 ఉగ్రవాద స్థావరాలను విజయవంతంగా , ఉగ్రవాదులపై భారత ఆర్మీ దాడి చేసిందని అన్నారు. ఈ దాడిలో పాక్ అక్రమిత కాశ్మీర్లోని ఐదు స్థావరాలపై పాకిస్థాన్ నాలుగు ఉగ్రవాద స్థావరాలపై దాడి చేయడం భారత్ ఆర్మీ ఘనత అని అన్నారు. ఈరోజు భారత ప్రధాని నరేంద్ర మోడీ గారు త్రివిధ దళాధిపతులకు స్వేఛ్ఛ హక్కులను ఇవ్వడం ద్వారానే ఈరోజు ఈ ఘనత సాధించిందని అన్నారు. పాకిస్తాన్ ప్రభుత్వం ఉగ్రవాదులను పెంచి పోషించే ప్రభుత్వం కాదని పాకిస్తాన్ ప్రభుత్వం అన్నందుకు నేడు పాకిస్థాన్ లో ఉన్న ఉగ్రవాద స్థావరాలపై దాడిని పాకిస్థాన్ ప్రభుత్వం ఏమని సమాధానం చెబుతుంది అని అన్నారు. ఉగ్రవాద స్థావరాలకు పునాది పాకిస్తాన్ కాదా? అని అన్నారు. ఈ చర్య ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ దేశాలు ఖండిస్తున్నాం పాకిస్థాన్ కు ఇది ప్రారంభం మాత్రమే ఉగ్రవాదులను హెచ్చరిస్తూ .

సింధూర్ ప్రారంభ దశలోనే 100కు పైగా ఉగ్రవాదులను మట్టిలో పెట్టిన ఘనత భారత దేశ ఆర్మీదని అన్నారు. రాబోయే రోజుల్లో భారతదేశం పాకిస్థాన్ కు తగిన బుద్ధి చెప్పే వరకు భారత ఆర్మీ నిద్రపోదు అని అన్నారు. లష్కరితోహిబా జైషే మహమ్మద్ లాంటి ఉగ్ర కార్యకలాపాలు భారతదేశంలో స్వాధీనం చేసుకోవడం లక్ష్యంగా ఈ యొక్క ఉగ్ర కార్యకలాపాలు పనిచేస్తుందని అన్నారు . స్థావరాలు పాకిస్తాన్ దేశం ఇస్తుందని అన్నారు. ఉగ్రవాదులతో పాటు మద్దతుదారులను అంతం చేసే వరకు భారత ప్రధాని నిద్రపోడు అని అన్నారు పహల్గాం దాడికి ప్రతిదాడి ఇంకా ఉంది అని హెచ్చరించారు. హిందూ– హిందూ భాయి భాయి



అని అన్నారు. అక్రమంగా ఉంటున్న పాకిస్తాన్ లందరూ కూడా భారతదేశాన్ని వదిలిపెట్టి వెళ్ళాలని అన్నారు. భారతీయులందరు హిందు బంధువులు ప్రతిఒక్కరు ఏకమై భారత రక్షణ దళానికి మద్దతుగా దేశం కోసం మనం కూడా ఒక సైనికుడి వలె అప్రమత్తంగా ఉండాలని ములుగు జిల్లా ప్రజలను కోరుతూ ..

**ఈ కార్యక్రమంలో** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, జిల్లా ఉపాధ్యక్షులు జినుకల క ృషా? కర్ రావు, జిల్లా కౌన్సిల్ నెంబర్ ఇమ్మడి రాకేష్ యాదవ్ ,జిల్లా నాయకులు నగరపు రమేష్,దొంతి రెడ్డి వాసుదేవ రెడ్డి, ములుగు మండల అధ్యక్షులు రాయంచు నాగరాజు,గాదం కుమార్,గట్ల శ్రీనివాస్ మండల నాయకులు హేమాద్రి,పాపిరెడ్డి, ఎల్కతుర్తి శ్రీహరి గౌడ్, లకావత్ రాజ్కుమార్, కొత్తపెల్లి విజేందర్, ఇందు, తంగళ్ళపల్లి విక్రమ్, యాటసాగర్, వైనాల సంపత్ , అగ్గిమెట్ల శ్రీనివాస్, బీజేవైఎం నాయకులు కత్తి హరీష్, రాకేష్,ప్రశాంత్, పులి ప్రవీణ్, రమేష్, వ్యాపారస్తులు కొమురవెల్లి సతీష్, నూక రాజేందర్,దేవా విద్యనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పంచమహాపాతకాలను పోగొట్టే పారిజాత పుష్పం



మంత్రాలయం మే07 (పల్లె వెలుగు ప్రతినిధి) ఈపారిజాత పూలను దేవుళ్ళకు అర్పిస్తే మానవుల పంచమహాపాతకాలు త ృటిలో నశించిపోతాయని పురాణ, ఇతిహాసాలు.పేర్కొంటూ ఉన్నాయి. పారిజాత పుష్పాలు 9 రకాలు. అవి 1)ఎర్ర(ముద్ద)పారిజాతం, 2)రేకుపారిజాతం, 3)తెల్లగా ఎర్రకాడతో ఉండే పారిజాతం. 4)పసుపుపారిజాతం, 5)నీలం పారిజాతం. 6) గన్నేరురంగు పారిజాతం. 7)గులాబీరంగు పారిజాతం, 8)తెల్లని పాలరంగు పారిజాతం. 9)ఎర్రరంగు పారిజాతం. ఇందులోని ఎర్రరంగు పారిజాతం పూవులతో శ్రీమహావిఘ?వును ఆరాధించరాదు. ఎరుపు తమోగుణం అయితే విఘ?వు సత్వగుణం. పూజలకు పారిజాతం పువ్వులను మొక్కనుంచి కోసి ఉపయోగించకూడదు. పారిజాత మొక్క భగవంతుని తపస్సుచేత మెప్పించి తనపూలను తాను ఇస్తేనే తప్ప తననుండి ఎవ్వరూ లాగుకోకూడదని వరం పొందిందట. పారిజాతం పూవులు వివిధ రంగుల్లో ఉంటాయి. పారిజాత మొక్కనుండి జారిపడిన పువ్వులన్నీ పూజకు పనికిరావు. కేవలం తెల్లని రంగులో ఉంటూ ఎర్రని కాడ ఉన్న పువ్వులు మాత్రమే పూజకు వాడాలని అప్పుడే ఆపూజకు ఫలితం ఉంటుందని శాస్త్రాలు పేర్కొంటున్నాయి. ఇక రంగు వైశాల్యం, గుణం, దేవతా స్వరూపాన్నిబట్టి దేవతలను ఆయా రంగు పారిజాత పువ్వులను పూజలకు వినియోగించినపుడే ఆపూజలకు సార్థకత ఉంటుందని పురాణాలు చేబుతున్నాయి. భూస్పర్శ, మ ృత్తికాస్పర్శ, జలస్పర్శ, హస్తస్పర్శ, ఆ తర్వాత స్వామి స్పర్శ, ఈ 5 స్పర్శలతో ఉన్న పూలతో పూజలు పంచమహా పాతకాలను పోగొడతాయని వేదవేత్తలు విశదీకరిస్తున్నారు.

# ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లో భారీ ఎన్‌కౌంటర్.. కీలక మావోయిస్టులు హతం..



ఆంధ్రా, ఒడిశా సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. నక్సల్స్ ఏరివేతే లక్ష్యంగా భద్రతా దళాలు ముందుకు సాగుతున్నాయి. ఆంధ్రా గ్రే హౌండ్స్, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో కీలక మావోయిస్టు నాయకులు మ ృతి చెందారు. నక్సల్స్ నుంచి భద్రతా దళాలు రెండు ఏకే 47 ఆయుధాలు స్వాధీనం చేసుకున్నాయి. ఇప్పటివరకూ నలుగురు మావోయిస్టులు కాల్పుల్లో మ ృతి చెందినట్లు సమాచారం. భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఇంకా కాల్పులు కొనసాగుతూనే ఉన్నాయి.

**ఇద్దరు కీలక నేతలు హతం..** ఆంధ్ర– ఒడిశా సరిహద్దు ఎన్ కౌంటర్ లో హతమైన నలుగురిలో ఇద్దరు కీలక మావోయిస్టు నేతలున్నారు. వీరిలో ఒకరు మావోయిస్ట్ పార్టీలో డిస్ట్రిక్ట్ కమిటీ సభ్యులుగా పనిచేస్తున్న వాగ పోడియామిగా గుర్తించారు. ఇతడిపై ప్రభుత్వం 8 లక్షల రివార్డ్ ప్రకటించింది. ఎన్ కౌంటర్ లో చనిపోయిన మరో కీలక నేత సౌత్ జోనల్ కమిటీ సభ్యుడు కాకూరి పామ్మడన్న ప్రభుత్వం గుర్తించింది. కాకూరి తలపై 20 లక్షలు రివార్డ్ ప్రకటన ఉంది. ఎన్ కౌంటర్ లో మరణించిన ఇరువురు నేతల నుంచి గ్రే హౌండ్స్ పోలీసులు అధునాతన ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. కాగా, ఇవాళ ఉదయం తెలంగాణ–ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లోనూ భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. 20 మావోయిస్టులు మ ృతి చెందినట్లు బస్తర్ ఐజీ సుందర్ రాజ్ ధ ృవీకరించారు. భద్రతా దళాలు మావోయిస్టుల నుంచి భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఆయా ప్రాంతాల్లో తలదాచుకుంటున్న మావోయిస్టులను మట్టుబెట్టడమే ధ్యేయంగా భద్రతా దళాలు ఈ కీలక ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి.

# వ్యక్తిపై వేట కొడవళ్లతో దాడి



పామిడి మే 6 పల్లె వెలుగు ప్రతి నిధి పామిడి సంత మార్కెట్లో బాలరాజు అనే వ్యక్తిపై బుధవారం గుర్తుతెలియని వ్యక్తులు వేట కొడవళ్లతో దాడి చేశారు. దాడిలో ఆయన తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనతో స్థానికులు భయంతో పరుగులు తీశారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# మద్యం కుంభకోణం కేసు: హైకోర్టులో ధనుంజయ రెడ్డి తదితరులకు చుక్కెదురు

ఏపీ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ముగ్గురు ప్రముఖులు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లను రాష్ట్ర హైకోర్టు కొట్టివేసింది. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సీఎంఓ కార్యదర్శిగా పనిచేసిన ఐఏఎస్ అధికారి ధనుంజయ రెడ్డి, ఓఎస్డీగా వ్యవహరించిన క ృష?మోహన్ రెడ్డి, భారతీ సిమెంట్స్ డైరెక్టర్‌గా ఉన్న గోవిందప్ప బాలాజీలు తమను అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోర్టును ఆశ్రయించారు. వారం రోజుల క్రితం వీరు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేయగా, కౌంటర్ దాఖలు చేసేందుకు ప్రభుత్వ న్యాయవాది సమయం కోరడంతో విచారణ వాయిదా పడింది. ఈ లోగా, అరెస్ట్ భయంతో వీరు సుప్రీంకోర్టును ఆశ్రయించగా, హైకోర్టులోనే తేల్చుకోవాలని, కేసును త్వరగా విచారించి తీర్పు వెలువరించాలని సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. దీంతో ఈ ఉదయం నుంచి హైకోర్టులో ఇరుపక్షాల వాదనలు జరిగాయి.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com